# పిఏసిఎస్ సమావేశంలో పలు తీర్మానాలకు ఆమోదం

**వెల్దండ సెప్టెంబర్ 18 (వు దయం)**



మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో శుక్రవారం సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కరరావు అధ్యక్షత నిర్వహించిన సభ్యుల సమావేశంలో పలు తీర్మానాలను ఆమోదించారు ప్రధానంగా చెరుకూరు శివారులోని 532 సర్వే నెంబర్లు 10 గుంటల భూమికి కాంపౌండ్ వాల్ నిర్మించాలని మరియు పెద్దాపూర్ లో 1 30 ఎకరాల్ల భూమిని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, కేంద్ర ప్రభుత్వం ద్వారా ఫార్మర్ ప్రొడ్యూసింగ్ ఆర్గనైజేషన్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలని అందుగ్గాను ఉమ్మడి మండలంలోని సహకార సంఘం సభ్యులు ఒక్కో సభ్యుడు 2000 రూపాయలు చెల్లించి సభ్యత్వం పొందాలని 750 మంది సభ్యులతో 15 లక్షలు నిధులు ఏర్పాటు చేస్తే మరో 15 లక్షలు కేంద్ర ప్రభుత్వం అందజేస్తుందని దీంతో రైతులు పండించే కందులు మద్దతులకు కొనుగోలు చేసి వారి ద్వారా కందిపప్పు తయారుచేసి మార్కెట్లో అమ్మడానికి సొసైటీ అభివృద్ధికి ఎంతో దోహదపడుతుంది వద్దు గాని రైతులు అక్టోబర్ 18 వరకు ఆధార్ కార్డు , పాస్ బుక్కు, పాస్పోర్ట్ సైజ్ ఫోటోల తో దరఖాస్తు చేసుకోవాలని చైర్మన్ జూపల్లి భాస్కరరావు తెలిపారు

# బాబా అంతరంగం సముద్రమంత లోతు!....

**శ్రీ గురుపిఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్....**

**వుదయం న్యూస్ శివ్వంపేట సెప్టెంబర్ 18....**



మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని గూడూరు గ్రామ వాస్తవ్యులు ప్రముఖ సంఘ సేవకులు శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఫౌండర్ వ్యవస్థాపకులు హైకోర్టు సీనియర్ న్యాయవాది పెద్దగౌని జిన్నారం శివకుమార్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా అభిమానులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గోశాలకు వెళ్లి గోపూజ నిర్వహించి గోవులకు ఆయన చేతుల మీదుగా పండ్లు గడ్డి అందజేశారు అనంతరం షిరిడి సాయిబాబా గురించి ఇలా వివరించారు.సప్త సముద్రాల లోతును కొలవవచ్చు. ఆకాశాన్ని గుడ్డతో మూయవచ్చు. కానీ, వేదాలకే అంతుబట్టని యోగీశ్వరుల చరిత్రను రాయడం సాధ్యమా?, సాయి సచ్చరిత్రను గ్రంథస్తం చేసి ముందు హేమాడ్ పంతుకి ఇదే సందేహం కలిగింది. అయితే శ్రీ సాయిని స్వయంగా కలిసి సచ్చరిత్ర రాయడానికి అనుమతి ఇవ్వమని అడిగే ధైర్యం లేకపోయింది. బాలా ముఖ్య భక్తుడైన శ్యామా ద్వారా విషయాన్ని బాబాకు చెప్పించాడు."అన్నా సాహెబ్ రాబోక్కర్ (హేమాడ్పింతు అసలు పేరు) మీ జీవిత చరిత్రను రాయాలను కుంటున్నాడు. భిక్షమెత్తుకుని బతికే ఫకీరును. నా జీవిత చరిత్ర రాయనవసరం లేదనవద్దు. దయతో ఆశీర్వదించి, అతనికి అనుమతినివ్వండి" అని శ్యామా బాలాను వేడుకొన్నాడు. అప్పుడు బాలా స్వయంగా ఇలా చెప్తారు ."సరే! నా జీవిత సత్యాలు, అనుభవాల్ని పోగుచేసుకోమను. అక్కడక్కడా ముఖ్య విషయా అను టూకీగా రాయమను అతని ద్వారా నా సచ్చరిత్రమ నాభక్తుల కోసం నేనే రాసుకొందును. అది నా భక్తుల కోర్కెలను నెరవేరుస్తుంది. ముందు అతని (హేమాడ్పింతు) అహంకారాన్ని విడిచి నా పాదాల దగ్గర పెట్టనదు, మిగతా భక్తులు కూడా ఇలాగే అహంకారాన్ని విడిస్తే నేను వారిని కంటికి రెప్పలా కాపాడతాను హేమార్పంతు అహంకారాన్ని పూర్తిగా పోగొట్టు కున్నాక. అది మచ్చుకైనా లేనప్పుడు అతని మనసులో ప్రవేశించి నా చరిత్రను నేనే రాసుకొంటాను నా జీవిత సత్యాలు, బోధలు విన్న. చదివిన భక్తులకు భక్తి, విశ్వాసాలు కుదురుతాయి. ఆత్మసాక్షాత్కారాన్ని బ్రహ్మానందాన్ని పొందుతారు తనకు తోచినదే సరైనదనే నిర్ధారణలు చేయ వద్దను. ఇతరుల అభిప్రాయాలను కొట్టివేయ వద్దని చెప్పు ఏ విషయముపైనైనా కిడించు విధానం కూడదు"ఈ విధంగా చాలా తన సచ్చరిత్రను గ్రంథస్తం చేయడానికి అనుమతిచ్చారు. శ్రీ సాయి సచ్చరిత్ర సముద్రం వలె విశాలమైనది. అందరూ ఇందులో మునకలేసి భక్తి, ముక్తి స్థానాలనే మణులను వెలికి తీసుకోవచ్చు. వాటిని ఇతరులకు కూడా పంచిపెట్టవచ్చు అని వివరించారు.

# మండల కేంద్రంలో కోతుల బెడద తప్పిస్తున్న మాజీ జెడ్పిటిసి





**వుదయం న్యూస్ , శివ్వంపేట సెప్టెంబర్ 17**

మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలో నేటి నుండి కోతులను పట్టివేత. శివ్వంపేట మండల కేంద్రంలో రోజురోజుకు పెరిగిపోతున్న కోతుల బెడద వల్ల ప్రజలు ఎంతగానో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇట్టి విషయమై డైనమిక్ యంగ్ లీడర్ ప్రముఖ సంఘ సేవకులు మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా చొరవతో తన సొంత కష్టార్జితంతో గ్రామంలోని కోతులని పట్టివేసి వాటిని 600 కిలోమీటర్ల దూరంలో అడవి ప్రాంతంలో వదిలివేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామస్తులు మాట్లాడుతూ పబ్బ మహేష్ గుప్తా ఏ మాట అయితే ఇస్తారో మాట ప్రకారం తూచా తప్పకుండా పని అయి తీరుతుందని. నిత్యం ఆయన ప్రజలతో ఉంటూ ప్రజల కష్టాలలో భాగస్వామిగా అవుతూ సేవలందియడం ఆయనకి ఆయనే సాటి గత సర్పంచ్ ఎలక్షన్లో మన గ్రామంలో కోతుల బెడద లేకుండా చేస్తా అని చెప్పడం జరిగింది. అదే మాట ప్రకారం కోతులను పట్టియడం జరుగుతుందని మేము ఎల్లవేళలా ఆయనకు రుణపడి ఉంటామని వారు తెలిపారు. కోతుల వలన ప్రజలు ఇబ్బంది పడడం ఇంత అంత కాదని పొలాలలో పంట వేస్తే పంటను పాడు చేయడం. దుకాణానికి వెళ్లి సరుకులు తెస్తే చేతిలో నుండి లాక్కెళ్ళడం. పిల్లలను కలవడం ఇలా అనేక ఇబ్బందులు ఉండడం జరుగుతుందని ఇది గమనించి కోతులను మహేష్ గుప్తా ముందుకు వచ్చి పట్టియడం జరుగుతుందని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజపేట వెంకటేష్. ఉప సర్పంచ్ ఈసు గారి మల్లేష్. మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్. గ్రామ కమిటీ అధ్యక్షులు ముద్ద గల లక్ష్మీ నరసయ్య. గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్య. బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎం పి జి యువసేన సభ్యులు తదితరులు పాల్గొని కోతులను దగ్గరుండి పట్టియడం జరిగింది.

# బీరం లక్ష్మారెడ్డికి డాక్టర్ నాగం శశిధర్ రెడ్డి నివాళి



**కొల్లాపూర్, సెప్టెంబరు 18 (వుదయం ప్రతినిధి):**

కొల్లాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి తండ్రి బీరం లక్ష్మారెడ్డి మృతి చెందిన విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకుడు డాక్టర్ నాగం శశిధర్ రెడ్డి శుక్రవారం కొల్లాపూర్ లోని వారి నివాసానికి వెళ్లారు.లక్ష్మారెడ్డి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అర్థం రవి, కౌన్సిలర్ అర్జునయ్య, బోనాసి లక్ష్మయ్య, దామోదర్ రెడ్డి, భీమయ్య, రాజవర్ధన్ రెడ్డి, శ్రీశైలం, శంకర్, భీముడు, హైమద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి టీపీటీఎఫ్

*** అక్బర్ పేట-భూంపల్లి మండలంలో సభ్యత్వ, సమస్యల సేకరణ**

*** ప్రభుత్వ నిర్లక్ష్యంపై జిల్లా అధ్యక్షుడు విజయేందర్ రెడ్డి ఫైర్**

*** 2023 నుండి పెండింగ్ లో పీఆర్సీ, 6 డీఏలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్**

**అక్బర్ పేట-భూంపల్లి, సెప్టెంబర్ 18, వుదయం:**




తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) అక్బర్ పేటభూంపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని మోతె, చిట్టాపూర్, ఏనుగుర్తి, బొప్పాపూర్, రామేశ్వరం పల్లి, పోతిరెడ్డిపేట, భూంపల్లి, ఖాజీపూర్, జంగపల్లి, వీరారెడ్డిపల్లి, మాదన్నపేట, రుద్రారం తదితర గ్రామాలలో శుక్రవారం సభ్యత్వ స్వీకరణ, సమస్యల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. మండల అధ్యక్షులు పెరుమాండ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పర్యటనలో టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు విజయేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పట్ల నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. 2023 జూలై నుండి ఉపాధ్యాయ ఉద్యోగులకు రావాల్సిన పీఆర్సీని నేటి వరకు అమలు చేయకపోవడం దారుణమన్నారు. వెంటనే పీఆర్సీ కమిటీ నివేదిక తెప్పించుకుని అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న ఆరు డీఏలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 1, 2004 కంటే ముందు నోటిఫికేషన్ విడుదలై సాంకేతిక కారణాల వల్ల 2004 సెప్టెంబర్ తర్వాత నియామకం పొందిన ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వ మెమో 57/4, తెలంగాణ హైకోర్టు తీర్పును అనుసరించి పాత పెన్షన్ విధానం వర్తింపజేయాలన్నారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని, సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, జీవో 25ను సవరించి ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ముక్కపల్లి యాదయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ర్యాకం మల్లేశం, జిల్లా కార్యదర్శి గూడూరి శివాజీ, పండిత్, సత్యనారాయణ రెడ్డి, అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద బాధితులకు ఎస్పీ తక్షణ సహాయం



**ప్రమాదస్థలికి చేరుకుని క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించిన ఎస్పీ పరితోష్ పంకజ్**

**సంగారెడ్డి, సెప్టెంబర్ 18:వుదయం.**

గణేష్ నిమజ్జన ఏర్పాట్ల పరిశీలనకు సదాశివపేటకు వెళ్లిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్.. రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి సకాలంలో సహాయం అందించారు. శుక్రవారం మధ్యాహ్నం సుమారు 1.15 గంటల సమయంలో సదాశివపేట మండలం నందికంది గ్రామ సమీపంలోని జాతీయ రహదారి-65పై రోడ్డు ప్రమాదం జరిగిన విషయం ఎస్పీకి తెలిసింది. వెంటనే ఆయన ప్రమాద స్థలికి చేరుకున్నారు.ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు ఎస్పీ తక్షణ సహాయం అందించారు. పోలీసు సిబ్బంది, స్థానికుల సహకారంతో గాయపడిన వారిని పోలీసు వాహనం, అంబులెన్స్ ద్వారా సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించేలా చర్యలు చేపట్టారు. ప్రమాద సమయంలో బాధితులకు వైద్య సహాయం అందేలా ఎస్పీ స్వయంగా పర్యవేక్షించారు.

**క్షతగాత్రుల వివరాలు:**

* శివలీల, భర్త మల్లేశం, కంది గ్రామం, మండలం.

* బి. సంతోష్, ఆటో డ్రైవర్, ఉత్తర్పల్లి గ్రామం, కొండాపూర్ మండలం.

* ఎన్. అమర్, బీదర్ జిల్లా వాసి, బైక్ రైడర్.

ఈ సందర్భంగా ఎస్పీ వెంట అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, డీఎస్పీ సత్యయ్య గౌడ్, ఇన్స్పెక్టర్ వెంకటేశ్ తదితర పోలీసు అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# అస్వస్థతకు గురైన విద్యార్థులను పరామర్శించినతెలంగాణ స్టూడెంట్స్ వాయిస్ అధ్యక్షులు బంగారు కృష్ణ

**సంగారెడ్డి వుదయం**

కలుషిత ఆహారం తిని అస్వస్థత కు గురైన విద్యార్థులను తెలంగాణ స్టూడెంట్స్ వాయిస్ అధ్యక్షుడు బంగారు కృష్ణ పరామర్శించాడు..శుక్రవారం సదాశివపేట శివారులోనీ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విద్యార్థులను బంగారు కృష్ణ పరామర్శించి హాస్పిటల్ సూపర్ డెంట్ ను కలిసి విద్యార్థులు ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బంగారు కృష్ణ మాట్లాడుతూ అభం శుభం తెలియని చిన్నారులకు కలుషిత ఆహారం పెట్టి 42 మంది విద్యార్థుల అస్వస్థత కు కారణమైన ఉపాధ్యాయుడి పై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని.. అదే విధంగా ఆహారం నాణ్యమైనది కాదా అని పరిశీలించకుండా అనుమతి ఇచ్చిన ప్రిన్సిపాల్ పై కూడ కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వన్నీ డిమాండ్ చేశారు.ప్రభుత్వ పాఠశాలలో ఆహారం సరఫరా పై ప్రభుత్వం కఠిన నియమ నిబంధనలు రూపొందించాలి విద్యార్థుల ప్రాణాలకు రక్షణ కల్పించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎల్ వేణు గోపాల్, తెలంగాణ స్టూడెంట్స్ వాయిస్ కార్యదర్శి చింతల సాయి కుమార్, మహిపాల్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు

## ప్రకృతి సేద్యంతో ఆరోగ్యం..
# ఆర్థికాభివృద్ధిప్రకృతి సేద్యంతో ఆరోగ్యం.. ఆర్థికాభివృద్ధి

**రసాయనిక ఎరువులు, పురుగుమందులతో నేల, నీటి వనరులకు ముప్పు**

**ప్రతి రైతు కనీసం ఎకరం ప్రకృతి సేద్యం చేయాలి: ఏడీఏ కాంపాటి మల్లయ్య**



దౌల్తాబాద్: రసాయనిక ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి ప్రకృతి సేద్య పద్ధతులను అవలంబించడం ద్వారా ఆరోగ్యంతో పాటు ఆర్థికాభివృద్ధి సాధించవచ్చని దుబ్బాక డివిజన్ ఏడీఏ కాంపాటి మల్లయ్య అన్నారు. మండల పరిధిలోని తిరుమలాపూర్ రైతు వేదికలో ఆత్మ ఆధ్వర్యంలో రైతులకు ప్రకృతి సేద్యంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏడీఏ కాంపాటి మల్లయ్య మాట్లాడుతూ.. రసాయనిక ఎరువులు, పురుగుమందులను అధికంగా వినియోగించడం వల్ల పంటలపై అవశేషాలు మిగిలే అవకాశం ఉండటంతో పాటు నేల సారం క్రమంగా తగ్గే ప్రమాదం ఉందన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో పొలాల్లో వేసిన రసాయనిక ఎరువులు వర్షపు నీటితో కొట్టుకుపోయి కాలువలు, చెరువులు, ఇతర నీటి వనరుల్లోకి చేరితే నీటి నాణ్యతపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. దీంతో నేల ఆరోగ్యం, నీటి వనరుల పరిరక్షణకు ఇబ్బందులు ఏర్పడతాయని వివరించారు.

రసాయనిక ఎరువులపై ఆధారపడటాన్ని క్రమంగా తగ్గిస్తూ ప్రకృతి సేద్య పద్ధతుల వైపు రైతులు మళ్లాలని సూచించారు. ప్రతి రైతు తనకున్న భూమిలో కనీసం ఒక ఎకరం వరకు ప్రకృతి సేద్యం చేపట్టి దాని ఫలితాలను పరిశీలించాలని కోరారు. తక్కువ పెట్టుబడితో నాణ్యమైన దిగుబడులు సాధించడంతో పాటు భూమి సారాన్ని కాపాడుకోవచ్చన్నారు.

దేశీ వనరులతో చీడపీడల నియంత్రణ

తోర్నాల వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్త డాక్టర్ రమాదేవి మాట్లాడుతూ.. ప్రకృతి సేద్యంలో ఉపయోగించే బీజామృతం, దశపర్ణి, పంచగవ్య, ఘనజీవామృతం వంటి వాటిని రైతులు సొంతంగా తయారు చేసుకోవచ్చన్నారు. ఆవుపేడ, ఆవుమూత్రం తదితర సహజ వనరులతో వీటిని తయారు చేసి పంటల్లో వినియోగించడం ద్వారా చీడపీడలను నియంత్రించడంతో పాటు పంటలకు అవసరమైన పోషకాలను అందించవచ్చని వివరించారు. సహజ పద్ధతులను పాటించడం ద్వారా నేల జీవసంపదను కాపాడుకుంటూ నాణ్యమైన దిగుబడులు సాధించే అవకాశం ఉందన్నారు.

ఎల్నినో ప్రభావంతో ఆరుతడి పంటలపై దృష్టి

అగ్రానమీ శాస్త్రవేత్త శ్వేత మాట్లాడుతూ.. ఎల్నినో ప్రభావంతో వర్షపాతం, నేలలో తేమ పరిస్థితుల్లో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉన్నందున రైతులు పరిస్థితులకు అనుగుణంగా పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని తెలిపారు. తక్కువ నీటితో సాగయ్యే పంటలను ఎంపిక చేసుకోవడం ద్వారా వర్షాధార వ్యవసాయంలో నష్టాలను తగ్గించుకోవచ్చన్నారు.

కార్యక్రమంలో గ్రామ సర్పంచి బండారి లాలు, ఏ ఓ సాయికిరణ్, శాస్త్రవేత్త సరిత, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లేశం, ఉప సర్పంచి నాగరాజు, ఏఈఓలు గౌతమి, అభిలాష్, నరేష్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# 110 రకాల ప్రసాదాలతో గణనాథునికి మహా నైవేద్యం



**సంగారెడ్డి వుదయం :**

వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని విద్యానగర్ పోతిరెడ్డిపల్లి లోని గాయత్రి శ్రీనివాసన్ అపార్ట్‌మెంట్‌లో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణనాథునికి 110 రకాల ప్రసాదాలతో మహా నైవేద్యం సమర్పించారు. అపార్ట్‌మెంట్ వాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహా నైవేద్య ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేశారు. కార్యక్రమం భక్తి వాతావరణంలో కొనసాగింది.

# ఊబ చెరువు వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై ఎస్పీ ప్రత్యేక దృష్టి

**భక్తులకు ఇబ్బందులు కలగకుండా పటిష్ట బందోబస్తు: ఎస్పీ పారితోష్ పంకజ్**

**శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు**

**ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల రాకపోకలపై ప్రత్యేక నిఘా**

**ఘటనా స్థలానికి వెళ్లి ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ**

**సదాశివపేట సెప్టెంబర్ 18 (వు దయం):**



గణేష్ నిమజ్జనోత్సవాన్ని ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా సజావుగా నిర్వహించేందుకు పోలీస్ యంత్రాంగం పకడ్బందీగా అప్రమత్తమైంది. ఇందులో భాగంగా సదాశివపేట పట్టణంలోని ఊబ చెరువు వద్ద నిమజ్జనానికి చేపట్టిన ఏర్పాట్లను జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్ శుక్రవారం క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా నిమజ్జనానికి భారీగా తరలివచ్చే భక్తులు, గణేష్ విగ్రహాల ప్రవాహాన్ని దృష్టిలో ఉంచుకొని తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై ఉన్నతాధికారులతో చర్చించారు. నిమజ్జన ఘాట్ వద్ద ముందస్తు రక్షణ చర్యలు, పోలీసు బందోబస్తు, వాహనాల రాకపోకలు సజావుగా సాగేలా చూడాలని ఆదేశించారు.

**అధికారులకు ఎస్పీ ఆదేశాలు:**

సమన్వయంతో విధులు: విధుల్లో ఉండే పోలీస్ సిబ్బంది అంతా పరస్పర సమన్వయంతో పనిచేస్తూ, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సేవలందించాలి. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ: ప్రధాన రహదారులు, చెరువు పరిసర ప్రాంతాల్లో సాధారణ ప్రజలకు ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్‌ను పకడ్బందీగా నియంత్రించాలి. కఠిన నిఘా: ఉత్సవాల సందర్భంగా శాంతిభద్రతలకు ఎలాంటి భంగం వాటిల్లకుండా పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వెంట పలువురు పోలీసు అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఉత్సవ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం



**వెల్దండ సెప్టెంబర్ 18 (వు దయం)**

మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన గణనాథునికి ఐదు రోజులపాటు ప్రతినిత్యం ప్రత్యేక పూజలు నిర్వహించి శుక్రవారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆది దేవుడైన విగ్నేశ్వరునికి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేయడం పట్ల ప్రజల్లో భక్తి భావం పెంపొందించేందుకు దోహదపడతాయని ఎంపీ ఎమ్మెల్యేలు అభినందించినట్లు తెలిపారు రాష్ట్రంలోనే మండల కేంద్రంలో కార్యాలయంలో వినాయకుని విగ్రహాన్ని నెలకొల్పడం పట్ల పలువురు వివాహకులను అభినందించారు కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు హరి కిషన్ నాయక్, డిసిసి ఉపాధ్యక్షులు భూపతి రెడ్డి, జిల్లా కార్యదర్శి మోతిలాల్ నాయక్, మట్ట వెంకటయ్య గౌడ్, పర్వత్ రెడ్డి, శంకర్ నాయక్, ఫూల్ సింగ్, నారాయణ, శ్రీనివాస్, అంజయ్య, తో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా సేవాదళ్ ఉపాధ్యక్షులు కొయ్యల పుల్లయ్యను అభినందించారు

# మెడిసిన్ సీటు సాధించిన హరీష్ కు ఘన సన్మానం



**నారాయణపేట సెప్టెంబర్ 18(వుదయం ప్రతినిధి)**

నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలంబాపన్ పల్లి గ్రామానికి చెందిన హరీష్ మెడికల్ సీటు సాధించడంతో ఘనంగా సన్మానించారు. గ్రామ సర్పంచ్ తెలంగా ణ రక్షణ సేన నారాయణ పేట జిల్లా అధ్యక్షులు గవినోళ్ల శ్రీనివాస్ మేనల్లుడు గుడి మీది హరీష్ కుమార్ కు మెడిసిన్ లో సీటు వచ్చినందున మహావీర్ మెడికల్ కాలేజీ వికారాబా ద్ లో జాయిన్ అయినా సందర్భంగా అభినందన లు తెలిపారు. శ్రీనివాస్ మాట్లాడుతూ భవిష్యత్ లో మంచి డాక్టర్ అయ్యి ప్రజల కు సేవ చెయ్యాలి అని సూచించారు.

# సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ కార్యదర్శిగా కట్ట ఎల్లయ్య

**సెప్టెంబర్ 18 నంగునూరు వుదయం**

సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ సిద్దిపేట జిల్లా నూతన కార్యదర్శిగా నంగునూరు మండలం నర్మేట గ్రామానికి చెందిన కట్ట ఎల్లయ్య గురువారం నియమితులయ్యారు. కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగెండ్ల వెంకటేష్, జిల్లా అధ్యక్షులు చుంచు రమేష్ సూచనతో జాతీయ ఉపాధ్యక్షులు ఏటి ఆంజనేయులు ఈ నియామక ఉత్తర్వులు జారీ చేశారు .ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శిగా నియామక ఉత్తర్వులు అందుకున్న కట్ట ఎల్లయ్య మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, జాతీయ ఉపాధ్యక్షులు ఏటి ఆంజనేయులుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సమాచార హక్కు చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, కమిటీ బలోపేతానికి తన శాయశక్తుల కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.






# ప్రధాని మోడీ కోసం ఆశీస్సుల జ్యోతి వెలిగించిన లక్ష్మీ శ్యాంసుందర్ గౌడ్

**నారాయణపేట సెప్టెంబర్ 18(వుదయం ప్రతినిధి)**



దేశ ప్రధాని నరేంద్ర మోడీకి దీర్ఘ ఆయుస్సు కల్పించాలని ఆయన జన్మదినం సందర్భంగా గురువారం రాత్రి బిజెపి నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీ శ్యామ్ సుందర్ గౌడ్ ఆశీస్సుల జ్యోతిని వెలిగించారు.ఈ సందర్భంగా ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో భరత్ విస్వగురు కావాలని ఆకాంక్షించారు.



## బాపనయ్య తండా పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్‌లు పంపిణీ

**సర్పంచ్ తార్య నాయక్**

**రామాయంపేట,సెప్టెంబర్ 18(వుదయం ప్రతినిధి రాజాగౌడ్):**

రామాయంపేట మండలం పర్వతాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని బాపనయ్య తండా (ఎంపీపీఎస్) ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సర్పంచ్ తార్య నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు యూనిఫామ్ దుస్తులను పంపిణీ చేశారు. విద్యార్థుల అవసరాలను గుర్తించి యూనిఫామ్‌లు అందించడం పట్ల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.అనంతరం సర్పంచ్ తార్య నాయక్‌ను గ్రామస్తులు, పాఠశాల సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు ముందుంటామని ఈ సందర్భంగా సర్పంచ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కట్ట ఈశ్వర్, పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, ఉపాధ్యాయురాలు ఎన్.రజిత, రెడ్డిశెట్టి శేఖర్, కాముని సంతోష్, దప్పు భూదయ్య, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ కుటుంబ ప్రయోజన పథకం చెక్కు అందజేత

**సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

**వెల్దండ సెప్టెంబర్ 18 (వు దయం)**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి, పోతేపల్లి గ్రామ సర్పంచ్ తగుళ్ల కొండలు యాదవ్ అన్నారు.ఇటీవల నూనె కృష్ణయ్య మృతి చెందడంతో వారి కుటుంబాలకు ప్రభుత్వం నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్ (NFBS)కింద మంజూరు చేసిన రూ.20 వేల ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ కొండలు యాదవ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అవసరమైన వారికి ప్రభుత్వ పథకాల ద్వారా ఆర్థిక భరోసా అందేలా తనవంతు సహకారం అందిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు & యువ నాయకులు శారద బాలయ్యగౌడ్, గోరటి అశోక్ కుమార్, బాలు యాదవ్,ఎగిరిశెట్టి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నాగుపాము కాటుతో మహిళ మృతి

**బాత్ రూంలోకి వెళ్లగా పాము కాటు.**

**చికిత్సకు తరలించేలోపే మృతి**

**నంగునూరు, సెప్టెంబర్ 18: వుదయం**



నాగుపాము కాటుకు గురై ఓ మహిళ మృతి చెందిన విషాద ఘటన నంగునూరు మండలం బద్దిపడగలో చోటు చేసుకుంది.గ్రామానికి చెందిన పసుపుల సుశీల (52) శుక్రవారం ఉదయం సుమారు ఏడు గంటల సమయంలో కాలకృత్యాలు తీర్చుకునేందుకు బాత్‌రూంలోకి వెళ్లింది. అప్పటికే అక్కడ ఉన్న నాగుపాము సుశీలను కాటు వేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పాము కాటుకు గురైన సుశీల తీవ్ర అస్వస్థతకు గురయ్యింది. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించేందుకు ప్రయత్నించినప్పటికీ పరిస్థితి విషమించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. ఈ ఘటనతో బద్దిపడగ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతి చెందిన పసుపుల సుశీలకు భర్త యాదయ్య, ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న సుశీల మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబానికి సుశీల మృతి తీరని లోటుగా మారింది. పాము కాటుకు గురికాకుండా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు ఇళ్ల పరిసరాలు, మరుగుదొడ్లు, బాత్‌రూంలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చీకటి ప్రదేశాల్లోకి వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని గ్రామ సర్పంచి మంద లక్ష్మి రాజు సూచించారు.

## సెప్టెంబర్ 28న కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయండి



**- ఎన్పిఆర్డి జిల్లా గౌరవాధ్యక్షులు జి.భాస్కర్**

**కొమురవెల్లి,సెప్టెంబర్ 18: (వుదయం)**

సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం గౌరాయపల్లి గ్రామంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్పిఆర్డి ) సంఘం నాయకులు శుక్రవారం వికలాంగుల సమావేశం లో మాట్లాడుతూ ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎన్పిఆర్డి జిల్లా గౌరవాధ్యక్షులు జి.భాస్కర్ హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 2027 జనాభా లెక్కల్లో 9 రకాల వైకల్యాల వివరాలనే నమోదు చేయాలని నిర్ణయం చేసిందని ఆయన అన్నారు కేంద్ర ప్రభుత్వ నిర్ణయం వలన వికలాంగులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని విమర్శించారు దివ్యాంగుల హక్కుల చట్టం 2016 కింద గుర్తించబడిన 21 రకాల నిర్దిష్ట వైకల్యాలన్నింటినీ జనాభా లెక్కల్లో నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే అన్ని రక్త సంబంధిత రుగ్మతలను కలిపి ఒకే వర్గంగా చేర్చారని పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల రూపకల్పనపై ప్రభావం చూపుతుందనీ నిర్దిష్ట వైకల్యాలున్న వ్యక్తులను సరిగ్గా గుర్తించకపోతే దాని పర్యవసానాలు కేవలం గణాంకాలకే పరిమితం కావని అవి విద్య ఉపాధి,ఆరోగ్య సంరక్షణ పునరావాసం సామాజిక భద్రత అందుబాటు మరియు ఇతర ప్రజా సేవల ప్రణాళికపై ప్రభావం చూపుతాయనీ RPWD చట్టం కింద గుర్తించబడిన 21 వైకల్యాలన్నింటినీ జనాభా గణనలో ఒక్కొక్కటిగా నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్పిఆర్డి జిల్లా కార్యదర్శి దండ్ల రమేష్ మాట్లాడుతూ జిల్లాలో వికలాంగుల సమస్యలు పరిష్కారం చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో 5 శాతం రిజర్వేషన్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్ 6000 రూపాయలకు వెంటనే పెంచాలని డిమాండ్ చేశారు.ఈ సమస్యల పరిష్కారం కొరకు సెప్టెంబర్ 28 నాడు సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాలో వికలాంగులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో చేర్యాల డివిజన్ గౌరవాధ్యక్షులు బండకింది అరుణ్ డివిజన్ అధ్యక్షులు తుమ్మలపల్లి అనిల్ డివిజన్ కార్యదర్శి బయ్యారపు ఆంజనేయులు సనాది యాదయ్య శనిగరం రాజు చెంచేల సదానందం తాడూరూ కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## మిశ్రమ వ్యవసాయమే రైతులకు శ్రీరామరక్ష

**సమైక్య వ్యవసాయం వైపు రైతులు అడుగులు వేయాలి**

**తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందేలా సాగు విధానాలు**

**రామాయంపేట, సెప్టెంబర్ 18 (వుదయం ప్రతినిధి రాజాగౌడ్):**

రామాయంపేట మండలం రాయలాపూర్ గ్రామంలో ఆత్మ (ATMA) పథకం ఆధ్వర్యంలో సమైక్య వ్యవసాయం (ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ సిస్టమ్)పై రైతులకు రెండు రోజుల అవగాహన సదస్సు, క్షేత్రస్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, లాభసాటి సాగు విధానాలపై అధికారులు అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ఆత్మ డీపీడీ రుద్రమూర్తి, వ్యవసాయ శాఖ ఏడీఏ టెక్ అధికారి విన్సెంట్ వినయ్, ఏడీఏ సోమ లింగారెడ్డి, గ్రామ సర్పంచ్ గట్టు సుశీల, ఉపసర్పంచ్ రంజిత్ హాజరయ్యారు.మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కేవలం ఒకే పంటపై ఆధారపడకుండా వ్యవసాయంతో పాటు ఉద్యానవనం, పాడి పరిశ్రమ, కోళ్ల పెంపకం, కుందేళ్ల పెంపకం, వర్మీకంపోస్ట్ వంటి అనుబంధ రంగాలను అనుసంధానం చేసుకోవాలని సూచించారు. దీనివల్ల ఏడాది పొడవునా వివిధ మార్గాల్లో ఆదాయం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. ఆత్మ డీపీడీ రుద్రమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఆత్మ పథకం సేవలు, శిక్షణ కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి భూసారాన్ని కాపాడుతూ పర్యావరణహిత సాగు విధానాలను పాటించాలని సూచించారు.ఏడీఏ విన్సెంట్ వినయ్ మాట్లాడుతూ భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వినియోగించాలని, నీటి యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా సాగు పెట్టుబడులను తగ్గించుకోవచ్చని వివరించారు. ఏడీఏ సోమ లింగారెడ్డి మాట్లాడుతూ రాయలాపూర్ సమైక్య వ్యవసాయ ఆచరణలో ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం భూమగారి వెంకట్ గౌడ్ వ్యవసాయ క్షేత్రాన్ని రైతులు సందర్శించి అక్కడ అమలు చేస్తున్న మిశ్రమ వ్యవసాయ పద్ధతులు, వివిధ ప్రదర్శనలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, స్థానిక రైతులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.





## కాట్రియాల్ గ్రామంలో పలు గణేష్ మండపాల వద్ద ప్రత్యేక పూజలు



**భక్తులకు అన్నదాన కార్యక్రమాలు.**

**రామాయంపేట,సెప్టెంబర్ 18(వుదయం ప్రతినిధి రాజాగౌడ్):**

రామాయంపేట మండలం కాట్రియాల్ గ్రామంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. గ్రామంలోని పలు గణేష్ మండపాల వద్ద ఉత్సవ నిర్వాహకులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి స్వామివారికి నైవేద్యాలు సమర్పించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా పలు మండపాల నిర్వాహకుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు భోజనం వడ్డించారు. గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు.గ్రామంలో గణేష్ మండపాల వద్ద భక్తి గీతాలు,పూజా కార్యక్రమాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఉత్సవాల్లో యువత,మహిళలు, గ్రామస్థులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. నిర్వాహకులు మాట్లాడుతూ..గణనాథుడి ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## బహుజన రాజ్యాధికార సమరభేరి సభ ప్రజలను పెద్ద ఎత్తున తరలించాలి



**బీఎస్పీ**

**నాగర్ కర్నూల్, సెప్టెంబరు 18 (వుదయం ప్రతినిధి):**

అక్టోబర్ 9న బడంగ్ పేట్ మున్సిపల్ గ్రౌండ్ లో నిర్వహించనున్న బహుజన రాజ్యాధికార సమరభేరి బహిరంగ సభను విజయవంతం చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) నాయకులు పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ భవన్ లో జిల్లా అధ్యక్షులు బోనాసి రాంచందర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పృథ్వీరాజ్, 4వ జోన్ ఇంచార్జ్ బీసమోళ్ల యోసేపు పాల్గొన్నారు.బీఎస్పీ వ్యవస్థాపకులు మాన్యవర్ కాన్షీరామ్ 20వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ అధ్యక్షులు ఇబ్రాం శేఖర్ ఆధ్వర్యంలో ఈ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సభకు ముఖ్య అతిథిగా మాజీ రాజ్య సభ సభ్యులు రాజారామ్, 9 రాష్ట్రాల ఇంచార్జ్ హాజరవుతారని పేర్కొన్నారు. రానున్న 20 రోజుల పాటు గ్రామగ్రామాన పర్యటించి ప్రజలను చైతన్యపరిచి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.జనవరి 15న బీఎస్పీ అధినేత్రి మాయావతి జన్మదినాన్ని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా విరాళాల సేకరణ చేపట్టాలని కోరారు. బీఎస్పీ ఎలక్టోరల్ బాండ్స్ సేకరించదని, పేదల విరాళాలతో పేదల కోసమే పనిచేసే పార్టీ బీఎస్పీ అని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా శ్రీ హర్ష ముదిరాజ్ ను జిల్లా ఈసీ మెంబర్ గా నియమించారు. కార్యక్రమంలో ఆంజనేయులు, పరుశరామ్, నీరటి రమేష్, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్–బీఆర్ఎస్ ఒక్కటే.. బొమ్మాబొరుసుల్లాంటివే!

**భూకబ్జాలపై సీఎం, మాజీ సీఎం పరస్పర ఆరోపణలు..**

**రఘునందన్‌రావు సంచలన వ్యాఖ్యలు**

**సంగారెడ్డి:వుదయం**



కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య భూవివాదాలపై రాజకీయ రగడ మరింత ముదురుతోంది. ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ ప్రజల దృష్టిని ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు విమర్శించారు. సంగారెడ్డిలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు బొమ్మాబొరుసు లాంటి పార్టీలని ఆరోపించారు.

మాజీ సీఎం కేసీఆర్ కుటుంబానికి సంబంధించిన ఎర్రవల్లి భూముల వ్యవహారంపై సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న ఆరోపణలు, వాటికి బీఆర్ఎస్ నేతలు ఇస్తున్న సమాధానాలపై ఎంపీ తీవ్రంగా స్పందించారు. ఎర్రవల్లి భూముల వ్యవహారం కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య ఉన్న విభేదాల కారణంగానే బయటకు వచ్చిందని ఆయన ఆరోపించారు.

ఈ వ్యవహారంపై ప్రభుత్వం ఇప్పటికే విచారణకు ఆదేశించగా, రెవెన్యూ అధికారులు ఎర్రవల్లిలో భూముల సర్వేను కొనసాగిస్తున్నారు.

**అరెస్టుల హామీ ఏమైంది?**

గతంలో కేసీఆర్ కుటుంబాన్ని అరెస్టు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను గుర్తుచేసిన ఎంపీ.. ఇప్పటివరకు ఆ దిశగా ఎలాంటి చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. ఉదయం ఒకరినొకరు తీవ్రంగా విమర్శించుకుంటూ.. రాత్రికి మాట్లాడుకుంటారని సీఎం రేవంత్‌రెడ్డి, కేటీఆర్‌పై రఘునందన్‌రావు ఆరోపణలు చేశారు.

మరోవైపు ఎర్రవల్లి భూములపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా సీఎం రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరారు. ఇరు కుటుంబాల ఆస్తులపై సుప్రీంకోర్టు లేదా హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.భూముల వ్యవహారం ఇప్పుడు కాంగ్రెస్-బీఆర్ఎస్ మధ్య రాజకీయ పోరుకు కేంద్రబిందువుగా మారడంతో.. రాబోయే రోజుల్లో ఈ వివాదం ఎలాంటి మలుపులు తిరుగుతుందోనన్న ఆసక్తి రాజకీయ వర్గాల్లో నెలకొంది.

## పీఆర్సీ నివేదికను వెంటనే తెప్పించి ప్రకటించాలి



**జూలై 2023 నుంచి 41 శాతం ఫిట్‌మెంట్‌తో పీఆర్సీ అమలు చేయాలి**

**ఉపాధ్యాయ ఉద్యోగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి**

**- జి.తిరుపతిరెడ్డి, టీపీటీఎఫ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు.**

**నంగునూరు, సెప్టెంబర్ 18: వుదయం**

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తోందని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జి. తిరుపతిరెడ్డి ఆరోపించారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించి పెండింగ్‌లో ఉన్న వేతన సవరణ సంఘం (పీఆర్సీ) నివేదికను వెంటనే తెప్పించుకుని ప్రకటించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీపీటీఎఫ్ నంగునూరు మండల శాఖ అధ్యక్షులు పొనమల్ల హరికృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని ముండ్రాయి, పాలమాకుల, రాజగోపాల్‌పేట, బద్దిపడగ, సిద్దన్నపేట, మగ్దుంపూర్, నంగునూరు, అంక్షాపూర్, నర్మెట తదితర పాఠశాలల్లో సమస్యల సేకరణ, సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జి. తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల డిమాండ్లపై ప్రభుత్వం సత్వర నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ముందుగా నిర్ణయించిన జేఏసీ సమావేశాన్ని ఈ నెల 21వ తేదీకి వాయిదా వేయడం వల్ల ఉద్యోగ, ఉపాధ్యాయుల్లో అసంతృప్తి నెలకొందని పేర్కొన్నారు.ఈ నెల 9వ తేదీన పీఆర్సీ నివేదికను సమర్పించాలని కమిషన్‌ను ఆదేశించినప్పటికీ, ఇప్పటివరకు ప్రభుత్వం నివేదికను తెప్పించుకోకపోవడం బాధాకరమన్నారు.పీఆర్సీ నివేదికను వెంటనే తెప్పించుకుని, జూలై 2023 నుంచి 41 శాతం ఫిట్‌మెంట్‌తో పీఆర్సీని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. టీపీటీఎఫ్ అధికారిక మాస పత్రిక ఉపాధ్యాయ పత్రిక సంపాదకుడు ఎస్.కనకయ్య మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలో పాఠశాలల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ఏడు నెలలుగా వేతనాలు అందకపోవడం ఆందోళనకరమన్నారు.దసరా పండుగలోగా పారిశుద్ధ్య కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతన బకాయిలను విడుదల చేసి వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పాఠశాలల్లో విద్యా బోధనకు అనుకూలమైన మౌలిక వసతులను కల్పించాలని కోరారు. ప్రాథమిక పాఠశాలలో ప్రతి పూర్వ ప్రాథమిక తరగతులకు అవసరమైన తరగతి గదులను ఏర్పాటు చేయాలని టీపీటీఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. పూర్వ ప్రాథమిక విద్యను బలోపేతం చేయాలని కోరారు. చిన్నారులకు పాఠశాల స్థాయి నుంచే నాణ్యమైన విద్య అందేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలపైనా ప్రభుత్వ దృష్టి పెట్టాలని కోరారు. కేజీబీవీ ఉపాధ్యాయులకు బదిలీల అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. వారికి క్రమబద్ధమైన వేతన శ్రేణులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి కేజీబీవీలో వార్డెన్‌లను నియమించాలని కోరారు. రాత్రి విధులు నిర్వహించే ఉపాధ్యాయులు నిరంతరం అదనపు భారం మోపకుండా విధి నిర్వహణలో తగిన విశ్రాంతి సమయం కల్పించాలని కోరారు. రాత్రి విధులు పూర్తయిన తర్వాత 24 గంటలు దాటకుండా తిరిగి విధులకు హాజరు కావాల్సిన పరిస్థితిని నివారించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. మండలంలోని వివిధ పాఠశాలల్లో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఉపాధ్యాయుల నుంచి స్పందన లభించింది. పాఠశాలల వారీగా ఉపాధ్యాయుల సమస్యలను సేకరించి, వాటిని సంఘం దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎ.సత్యనారాయణ, మండల శాఖ ప్రధాన కార్యదర్శి పి. నాగయ్య, జిల్లా ఉపాధ్యక్షురాలు పి. సుశీల, రవీందర్‌రెడ్డి, తిరుపతి, రాజు, నగేశ్, కన్యాలాల్, రాజిరెడ్డి, రాంగోపాల్ రెడ్డి, జిల్లా కౌన్సిలర్ పి.రాజు, అనిత, అంబిక, శశికళ, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పెనుదుమారం లేపుతున్న సర్వే నెంబర్ 271వ భూ వివాదం

**ఎంపీ, ఎమ్మెల్సీలు పరిశీలీన లావని పట్టా భూములు ఎలా కొంటారు ?**

**వుదయం న్యూస్ కొండపాక ప్రతినిధి సెప్టెంబర్ 18**



అధికారంలో ఉన్నపుడు బీఆర్ఎస్ నాయకులు అక్రమంగా లెక్కలేనన్ని భూములు కాజేసారని, లెక్క పత్రం లేకుండా, అధికారాన్ని అడ్డం పెట్టుకొని విచ్చలవిడితనంతో వందల ఎకరాలు తమ ఖాతాలో వేసుకున్నారని అసెంబ్లీ సమావేశాల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్వేనెంబర్ లతోపాటు, ఒక్కో సర్వే నెంబర్లో ఎంతెంత భూమి ఉంది అనే విషయాలను కులంకుశంగా వివరించే ప్రయత్నం చేస్తూ, ఇలా అన్యాయంగా ఆక్రమించిన భూములను వెంటనే సర్వే చేసి పూర్తి వివరాలను అందించాలని అధికారులను ఆదేశించిన విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి ఆదేశాలతో కేసీఆర్ ఫాం హౌస్ పరిసర ప్రాంతాల్లో ఉన్న గ్రామాల్లో భూ సర్వే పనులను అధికారులు మొదలుపెట్టినట్టు వినికిడి. ఇందులో భాగంగా శుక్రవారం రోజు గజ్వేల్ నియోజకవర్గం, కొండపాక మండలంలోని వెలికట్ట గ్రామంలో గల సర్వే నెంబర్ 271 లో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు మామ మాధవరపు హన్మంతరావు అన్యాయంగా ఆక్రమించుకున్నాడని , అట్టి భూమిని శుక్రవారం రోజు ఎంపీలు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులకు, సైన్యంలో సేవలందించి రిటైర్డ్ అయిన అధికారులకు కేటాయించిన లావుని పట్టా భూమిని ఎమ్మెల్యే హరీష్ రావు మామ ఎలా కొంటాడని ప్రశ్నించారు. ఎన్వోసి ఉందంటూ ఫేక్ పత్రాలను చూపిస్తున్న హరీష్ రావు కు కలెక్టర్ కు తప్పా కిందిస్థాయి అధికారులకు ఎన్ఓసి ఇచ్చే అధికారం లేదనే కనీస విషయం తెలువదా అంటూ కలెక్టర్ ను కాదని ఆర్డీఓ ఇచ్చిన ఎన్వోసీ చూపించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. పొంతన లేని మాటలు చెబుతూ ప్రజలను, ప్రభుత్వాన్ని మభ్యపెట్టి తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాడని హరీష్ రావు పై ఫైర్ అయ్యారు. వెంటనే ఈ సర్వే నెంబర్ 271లో రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించి మాధవరపు హనుమంతరావు పేరు మీద గల 4:32 గుంటలభూమిని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని,ఇట్టి భూమిని ఇందిరమ్మ ఇండ్లకు గాని ప్రభుత్వ అవసరాలకు కానీ వాడుకునేందుకు వీలుగా తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు, ఎమ్మెల్సీలు సురేష్ శెట్కార్ , మల్లు రవి, సామల్ల కిరణ్ కుమార్ రెడ్డి, అనిల్ కుమార్, కడియం కావ్య, వేం నరేందర్ రెడ్డి, అద్దంకి దయాకర్, బల్మూర్ వెంకట్, సిద్దిపేట కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ఆంక్షా రెడ్డి,స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## జీవో 97ను రద్దు చేయాలి





**వంటావార్పుతో పాలిటెక్నిక్ ఉద్యోగుల వినూత్న నిరసన**

**రాజగోపాలపేటలో నల్లబ్యాడ్జీలతో 31వ రోజు భోజన విరామ నిరసన**

**నంగునూరు, సెప్టెంబర్ 18 వుదయం**

ప్రభుత్వ పాలిటెక్నిక్ లను నైపుణ్య విశ్వ విద్యాలయంలో విలీనం చేసే ఉద్దేశంతో జారీ చేసిన జీవో నంబరు 97ను వెంటనే రద్దు చేయాలని పాలిటెక్నిక్ ఉద్యోగులు డిమాండ్ చేశారు. జీవోను రద్దు చేసే వరకు ఆందోళనలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. రాజగోపాలపేట ప్రభుత్వ పాలిటెక్నిక్ ఉద్యోగులు శుక్రవారం కళాశాల ఆవరణలో వంటావార్పు నిర్వహించారు. ఈ సందర్భంగా వినూత్న రీతిలో నిరసన తెలిపారు.ఉద్యోగ సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ పాలిటెక్నిక్ లను ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో నడుస్తున్న నైపుణ్య విశ్వ విద్యాలయంలో విలీనం చేసే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు. జీవో నంబరు 97 వల్ల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల ఉనికికి ముప్పు ఏర్పడుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుపైనా ప్రభావం పడే అవకాశం ఉందని పేర్కొన్నారు.ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను నైపుణ్య విశ్వ విద్యాలయంలో విలీనం చేసే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని కోరారు. జీవో నంబరు 97ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటికే ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసిందని వారు తెలిపారు. అయితే కమిటీ పేరుతో కాలయాపన చేస్తున్నారే తప్ప జీవోను రద్దు చేస్తామని ప్రభుత్వం స్పష్టంగా ప్రకటించడం లేదని ఉద్యోగ సంఘాల నాయకులు పేర్కొన్నారు. విద్యా వ్యవస్థను, ఉద్యోగుల ప్రయోజనాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు ఆందోళనలు కొనసాగిస్తామని తెలిపారు.రాబోయే రోజుల్లో దశలవారీగా నిరసన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

**సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ వైఖరి సరికాదు**

రాష్ట్రస్థాయి పాలిటెక్నిక్ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి పిలుపు మేరకు స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించారు. శుక్రవారం 31వ రోజు భోజన విరామ నిరసన నిర్వహించారు. సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ దేవసేనను కలిసేందుకు వెళ్లిన ఐక్య కార్యాచరణ సమితి ప్రతినిధులతో అనుచితంగా ప్రవర్తించారని ఉద్యోగులు ఆరోపించారు. ఈ వ్యవహారంపై కమిషనర్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నియమించిన ఉన్నతస్థాయి సంఘానికి కమిషనర్ కన్వీనర్‌గా ఉన్నారని వారు తెలిపారు.ఈ నేపథ్యంలో తమ సమస్యలను వివరించేందు కు ఆమెను కలిసేందుకు వెళ్లామని పేర్కొన్నారు. తమ అభ్యంతరాలు, వివరణలను పూర్తిగా తెలుసుకోకుండానే తమతో అనుచితంగా మాట్లాడారని ఉద్యోగ సంఘాల నాయకులు ఆరోపించారు. ఈ సందర్భంగా కమిషనర్ తమను ఉద్దేశించి చేసినట్లు చెబుతున్న వ్యాఖ్యలను వారు తీవ్రంగా ఖండించారు. కమిషనర్ తన వైఖరిని మార్చుకోవాలని కోరారు. ఐక్య కార్యాచరణ సమితి ప్రతినిధులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

**నిరసనలు కొనసాగిస్తాం**

జీవో నంబరు 97 రద్దుపై ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం ప్రకటించే వరకు తమ ఆందోళన కొనసాగుతుందని ఉద్యోగులు తెలిపారు.పాలిటెక్నిక్ కళాశాలలను నైపుణ్య విశ్వవిద్యాలయంలో విలీనం చేసే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని కోరారు. జీవో నంబరు 97ను రద్దు చేసే వరకు దశలవారీగా నిరసన కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు.

# నీటి బోర్లు మరమ్మలలో మున్సిపల్ అధికారుల పూర్తి నిర్లక్ష్యం



**సదాశివపేట పట్టణంలో దాదాపు 40 బోర్లు వృధాగా ఉన్నాయి.**
**దొడ్ల వెంకట్,తెలంగాణ ప్రజాశక్తి పార్టీ అధ్యక్షులు**

**సదాశివపేట సెప్టెంబర్ 18 (వుదయం):**

తెలంగాణ ప్రజాశక్తి పార్టీ అధ్యక్షులు దొడ్ల వెంకట్ మాట్లాడుతూ.. సదాశివపేట పట్టణంలోని 16 వార్డులో నీటి బోర్ పడిపోవడంతో వార్డు ప్రజలకు నీటి సమస్య తీవ్రతరమైంది. అందుకు సంబంధించి పట్టణ ఇంజనీర్ కు ఎన్నిసార్లు సంప్రదించిన ప్రయోజనం లేకుండా పోయింది. అంతేకాకుండా సదాశివపేట పట్టణంలో దాదాపు 35,40 బోర్లు పడిపోవడంతో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంతో అలాగే పడి ఉన్నాయి ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి మరమ్మత్తులు చేయించి ప్రజల యొక్క నీటి దారిద్ర్యని తీర్చాలని, మున్సిపల్ అధికారులు ఏదైనా సమస్య ఉంటే సరైన సమయంలో స్పందించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. వీలైనంత తొందరగా బోర్ల రిపేర్ చేయించకపోతే జిల్లా కలెక్టర్ కలిసి వివరించడం జరుగుతుందని అన్నారు. మున్సిపల్ అధికారులు తమవల్ల కాదని తెలియజేస్తే మేమే సొంత డబ్బుతో మనమతులు చేయిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజాశక్తి పార్టీ పట్టణ అధ్యక్షులు పరిగి శ్రీనివాస్. వార్డు ప్రజలు పార్నంది ఎల్లన్న, పెద్ద గొల్ల సురేష్, సాయి,కొత్త మహేష్ పాల్గొన్నారు.

# వినాయక మండపాలను సందర్శించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**సంగారెడ్డి వుదయం**



వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని వివిధ వినాయక మండపాలను సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సందర్శించి, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా సంగారెడ్డి పట్టణంలోని 7వ వార్డు కల్వకుంట రోడ్డులో ఛత్రపతి యూత్ ఆధ్వర్యంలో నరేష్ రావు నిర్వహించిన వినాయక మండపాన్ని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సందర్శించారు. ఈ సందర్భంగా వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండప నిర్వాహకులు ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు.అనంతరం 9వ వార్డు గొల్ల గూడెంలోని ఛత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో లాడే బాలు నిర్వహిస్తున్న వినాయక మండపాన్ని ఎమ్మెల్యే సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు.తదుపరి నందే మార్కెట్లో రుద్ర యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సందర్శించారు. వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఉత్సవాల నిర్వహణపై నిర్వాహకులను అభినందించారు. అనంతరం రుద్ర యూత్ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ,**

వినాయక చవితి పూజ కార్యక్రమాలను ప్రజలంతా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. యువత ఆధ్వర్యంలో వినాయక ఉత్సవాలను ఐక్యత,సోదరభావంతో నిర్వహించడం అభినందనీయమన్నారు.ఎమ్మెల్యే వెంట మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి , మాజీ ఎంపీటీసీ లాడే మల్లేశం, మాజీ కౌన్సిలర్ కసిని శ్రీకాంత్, సదాశివపేట పట్టణ అధ్యక్షుడు చీల మల్లన్న, మండల అధ్యక్షుడు చక్రపాణి, యువత నాయకులు శ్రవణ్ రెడ్డి, మల్లేశం, వెంకటేష్ తదితరులు, కాలనీ సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా గణనాథుడి పూజలు



**బిజినపల్లి, సెప్టెంబరు 18 (వుదయం ప్రతినిధి):**

మండల పరిధిలోని పాలెం గ్రామంలో ఫ్రెండ్స్ తేజ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణనాథుడు భక్తులకు దర్శనమిస్తున్నాడు.గత 10 సంవత్సరాలుగా యూత్ సభ్యులు వినాయక ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం కాలనీ వాసులు, యూత్ సభ్యులు కలిసి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు.6 రోజుల పాటు అత్యంత వైభవంగా జరిగే ఉత్సవాలతో కాలనీలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొందని కాలనీ పెద్దలు తెలిపారు.10 సంవత్సరాలుగా కాలనీ వాసుల సహకారంతో ఉత్సవాలను నిర్వహించడం సంతోషంగా ఉందని రామకృష్ణ, వెంకటేష్ తెలిపారు. ఎలాంటి ఆడంబరాలకు పోకుండా గణేష్ వేడుకలను కొనసాగించడం ఆనందంగా ఉందని సీనియర్ సభ్యులు అన్నారు.ఈ సందర్భంగా రామకృష్ణ దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం, బొడ్డెమ్మ, కోలాటాలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీవీడీ వెంకటేష్, మల్లేష్, అంజి, విశాల్, నవదీప్, బీరయ్య, అఖిల్, విష్ణు, రఘు, విరాట్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనం



**మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర కుమార్**

**నాగర్ కర్నూల్ రూరల్, సెప్టెంబరు 18 (వుదయం ప్రతినిధి):**

వినాయక నిమజ్జన వేడుకలను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు పట్టణంలో చేపడుతున్న ఏర్పాట్లను మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర కుమార్ శుక్రవారం పరిశీలించారు.శ్రీపురం రోడ్డులోని నాగనూల్ చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను అధికారులతో కలిసి పరిశీలించారు.నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. పారిశుధ్యం, విద్యుత్ లైటింగ్, నిమజ్జన ప్రాంతంలో భద్రత ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ముందస్తు చర్యలు చేపట్టి, నిమజ్జన కార్యక్రమం సజావుగా జరిగేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు.
వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రజలు, వినాయక మండపాల నిర్వాహకులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# పాలిటెక్నిక్ పరీక్షలు వాయిదా

**విద్యార్థుల నిరసనల నేపథ్యంలో నిర్ణయం**

**నంగునూరు, సెప్టెంబర్ 18: వుదయం**

ప్రభుత్వ పాలిటెక్నిక్ లో నిర్వహించాల్సిన పరీక్షలు వాయిదా పడ్డాయి. ఈ విషయాన్ని స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రధానాచార్యుడు బూరం అభినవ్ శుక్రవారం తెలిపారు. రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణ సంస్థ కార్యదర్శి పుల్లయ్య ఆదేశాల మేరకు పరీక్షలను వాయిదా వేసినట్లు తెలిపారు. మొదటి సంవత్సరం విద్యార్థులకు నిర్వహించాల్సిన మొదటి మధ్యంతర పరీక్షలు వాయిదా పడ్డాయి. రెండో, మూడో సంవత్సరం విద్యార్థులకు నిర్వహించాల్సిన రెండో మధ్యంతర పరీక్షలనూ వాయిదా వేశారు. పాలిటెక్నిక్ లను నైపుణ్య విశ్వవిద్యాలయంలో విలీనం చేయవద్దని విద్యార్థులు కోరుతున్నారు. జీవో నంబరు 97ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ డిమాండ్లతో విద్యార్థులు తరగతులను బహిష్కరించారు. పలు చోట్ల నిరసనలు చేపట్టారు. ధర్నాలు నిర్వహించారు. విద్యార్థుల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్నట్లు రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణ సంస్థ కార్యదర్శి తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు పేర్కొన్నారు. వాయిదా పడిన పరీక్షల కొత్త తేదీలను తరువాత ప్రకటించనున్నట్లు ప్రధానాచార్యుడు అభినవ్ తెలిపారు. విద్యార్థులు తదుపరి పరీక్షల తేదీల కోసం కళాశాల నుంచి వెలువడే అధికారిక ప్రకటనలను గమనించాలని సూచించారు.

# ఇందిరమ్మ లబ్ధిదారులతో చేతివాటం ప్రదర్శిస్తే క్రిమినల్ కేసులు

**నాగర్ కర్నూల్, సెప్టెంబరు 18 (వుదయం ప్రతినిధి):**



ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో అధికారులు లేదా ఇతరులు ఎవరైనా చేతివాటం ప్రదర్శిస్తే ఉపేక్షించేది లేదని, క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర విజిలెన్స్ అధికారి బాలరాం హెచ్చరించారు. జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సంబంధించి మీడియాలో వచ్చిన కథనాలపై శుక్రవారం విజిలెన్స్ అధికారి బాలరాం, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆధ్వర్యంలో బిజినపల్లి మండలం, అచ్చంపేట పట్టణంలో పర్యటించి విచారణ నిర్వహించారు.
ఈ సందర్భంగా ఎంపీడీఓ, మున్సిపల్ కమిషనర్ తదితర అధికారులతో సమావేశమై మీడియా కథనాల్లోని అంశాలపై వివరాలు, వివరణలు తీసుకున్నారు. లబ్ధిదారులకు ప్రభుత్వ సహాయం పూర్తిస్థాయిలో అందేలా అధికారులు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు. బిజినపల్లి, అచ్చంపేటలో లబ్ధిదారుల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేయడం లేదా ఇతర అక్రమాలకు పాల్పడినట్లు తేలితే బాధ్యులపై కేసులు నమోదు చేసి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మీడియాలో వచ్చిన అంశాలపై పూర్తిస్థాయిలో పరిశీలించి తదుపరి చర్యలు చేపడతామని అధికారులు తెలిపారు.

# లేబర్ కోర్టు ఏర్పాటు చేయాలి



**సంగారెడ్డి వుదయం**

జిల్లాలో వేగంగా విస్తరిస్తున్న పారిశ్రామిక రంగానికి అనుగుణంగా కార్మికుల న్యాయ అవసరాల కోసం సంగారెడ్డిలో ప్రత్యేక లేబర్ కోర్టును ఏర్పాటు చేయాలని భారతీయ మజ్దూర్ సంఘ్ నాయకులు కోరారు. ఈ మేరకు శుక్రవారం సంగారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షులు సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శి అశోక్ కు బీఎంఎస్ లీగల్ సెల్ ఇన్చార్జ్ బి.రవీందర్ రాజు, నర్సింహ రెడ్డి, మోహన్ రెడ్డి, విజయ్ కుమార్ వినతిపత్రం అందజేశారు.

# క్లాసులు బైకాట్ చేసి క్రీడలు ఆడుతూ విద్యార్థుల నిరసన



**వుదయం న్యూస్ శివ్వంపేట, సెప్టెంబర్ 18 ...**

ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం చూపుతున్న జీవో 97ను రద్దు చేసే వరకు తాము ఆందోళనలు ఆపేది లేదని విద్యార్థులు ఉన్నారు. శుక్రవారం గోమారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు తరగతులు బైకాట్ చేసి క్రీడలు ఆడుతూ వినూత్నంగా నిరసన తెలిపారు. తమ డిమాండ్లు పరిష్కరించే వరకు నిరసనలు కొనసాగిస్తామని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం వెంటనే స్పందించి జీవో 97ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

# దురు వనరులతో ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి

**నాగర్ కర్నూల్, సెప్టెంబరు 18 (వుదయం ప్రతినిధి):**



వెదురు ప్రకృతి ప్రసాదించిన విలువైన వనరు అని, దానితో ఉపాధి, ఆదాయ అవకాశాలను పెంపొందించుకోవాలని అదనపు కలెక్టర్ బి. చెన్నయ్య సూచించారు.అంతర్జాతీయ వెదురు దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో వెదురు ఉత్పత్తుల ప్రదర్శన నిర్వహించారు.ఈ ప్రదర్శనకు ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ వెదురుతో తయారు చేసిన గృహోపకరణాలు, అలంకరణ, వినియోగ వస్తువులను పరిశీలించి తయారీ విధానం, మార్కెటింగ్ తదితర అంశాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, సంప్రదాయ వెదురు కళాకారుల నైపుణ్యాలను ప్రోత్సహిస్తూ డిజైన్లు, నూతన ఉత్పత్తుల తయారీపై దృష్టిసారించాలన్నారు. నాణ్యత, ఆకర్షణీయ డిజైన్లు, మెరుగైన మార్కెటింగ్ ద్వారా మార్కెట్లో డిమాండ్ పెంచాలని సూచించారు. వెదురు ఉత్పత్తులను ప్రోత్సహించడం వల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు కళాకారులకు మెరుగైన జీవనోపాధి లభిస్తుందన్నారు.నైపుణ్యం కలిగిన కళాకారులను గుర్తించి శిక్షణ, ప్రభుత్వ పథకాల ద్వారా సహాయం అందించాలని అధికారులకు సూచించారు.కార్యక్రమంలో బీసీ అభివృద్ధి అధికారి ఇందిర, గిరిజన సంక్షేమ అధికారి కోటయ్య, ఎస్సీ అభివృద్ధి అధికారి ఉమపతి, సహాయ అధికారి శ్రీరాములు, వెదురు కళాకారులు, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ డిప్యూటీ స్పీకర్, స్వర్గీయ కొప్పుల హరీశ్వర్ రెడ్డి 3వ,వర్ధంతి



**పరిగి సెప్టెంబర్ 19, (వుదయం ప్రతినిధి )**

వికారాబాద్ జిల్లా పరిగి పట్టణ ములో మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి నివాసంలో వారి నాన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డ్యూప్యూటి స్పీకర్ క్రీ.శే.కొప్పుల హరీశ్వర్ రెడ్డి తనయులు పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి బిఆర్ఎస్ రాష్ట్రనాయకులు కొప్పుల అనిల్ రెడ్డి శుక్రవారం వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పూడూర్ మండల మాజీ ఎం పి పి పుడు గుర్తి మల్లేశం, బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పట్లోళ్ల బుచ్చిరెడ్డి పాల్గొని మాజీ డిప్యూటీ స్పీకర్ స్వర్గీయ కొప్పుల హరీశ్వర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు, ప్రజా సేవకు అంకితమైన ఆయన సేవలను స్మరించుకుంటూ వారి ఆశయాల సాధనకు కృషి చేస్తామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ మండల మాజీ ఎంపీపీలు మాజీ జడ్పిటిసిలు మాజీ సర్పంచులు బిఆర్ఎస్ కార్యకర్తలు అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పేట బస్టాండ్ ఆవరణలో ఖాళీ జాగా కనిపిస్తే కబ్జా



**నిమ్మకు నిరత్తినట్లు వ్యవహరిస్తున్న గ్రామపంచాయతీ, ఆర్టీసీ అధికారులు.................**
**ప్రజా అవసరాలకు ఉపయోగపడాల్సిన భూమిపై కన్నువేసిన అక్రమణా దారులు...............**
**బస్సుల రాకపోగాలకు తీవ్ర ఇబ్బందులు, ప్రయాణికులకు తప్పని తిప్పలు..............**

**పెద్ద శంకరంపేట్. సెప్టెంబర్ 18 (వుదయం)**

ప్రతినిధి పెద్ద మెదక్ జిల్లా శంకరంపేట మండల కేంద్రంలోని ప్రధాన బస్టాండ్ ఆవరణలో భూ అక్రమణాల పర్వం అడ్డు అదుపు లేకుండా కొనసాగుతుంది. ఖాళీ స్థలం కనిపిస్తే చాలు హద్దు రాళ్లు పాతడం, రాత్రికి రాత్రి రేకుల షెడ్లు వేసేయడం అక్కడ పరిపాటిగా మారింది. ప్రనికుల వసతులు, బస్సుల పార్కింగ్ కోసం కేటాయించిన విలువైన ప్రభుత్వ భూమిని కొంతమంది భూ బకాసురులు యదేచ్ఛగా అక్రమిస్తున్న సంబంధిత అధికారులు మాత్రం కంటి తుడుపు చర్యలకే పండితమవుతున్నారని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం.. కబ్జాదారులకు వరం. బస్టాండ్ పరిసరాలు ఎంతో విలువైన స్థలం ఉండడంతో, వ్యాపార ప్రయోజనాల కోసం కొంతమంది కబ్జాదారులు కన్ను వేశారు. మొదట చిన్నపాకలు, రేకుల షెడ్లతో మొదలుపెట్టి, ఆపై శాశ్వత నిర్మాణాలు చేపట్టేందుకు సిద్ధమవుతున్నారు. దీనిపై గ్రామపంచాయతీ అధికారులకు, ఆర్టీసీ యాజమాన్యానికి ఫిర్యాదు చేసిన ఇలాంటి స్పందన లేకపోవడంతో కబ్జాదారులకు మరింత ప్రోత్సాహాన్ని ఇచ్చినట్ల అయింది. ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు బస్టాండ్ ఆవరణ ఆక్రమణకు గురికావడంతో బస్సులు లోపలికి వచ్చి వెళ్లడానికి డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రద్దీగా ఉండే వేళలో బస్సులు సరిగా తిరగలేక, రోడ్డుపైనే ప్రయాణికులను ఎక్కించుకోవలసి వస్తుంది. దీనివల్ల నిత్యం ప్రమాదాలు జరిగే అవకాశాలు పెరిగాయి. దీనిపై గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**చర్యలు తీసుకోకపోతే పోరాటం తప్పదు!**

బస్టాండ్ ఆవరణలోని ఖాళీ స్థలంలో కబ్జాలను వెంటనే తొలగించి, హద్దులు ఏర్పాటు చేయాలని గ్రామానికి చెందిన యువత, ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత కాదు ఉన్నతాధికారులు స్పందించి వెంటనే పెద్ద శంకరంపేట బస్టాండ్ భూములకు రక్షణ కల్పించాలని కోరుతున్నారు.

# మిల్లర్ల సమస్యలు పరిష్కరించాలి తహసిల్దార్ కు రైస్ మిల్లర్ల వినతి



**దుబ్బాక ప్రతినిధి, సెప్టెంబర్ 18, వుదయం:**

సిద్దిపేట జిల్లా దుబ్బాక, అక్బర్ పేటభూంపల్లి తహసిల్దార్ కార్యాలయాలలో శుక్రవారం రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మిల్లర్లు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు చింత రాజు మాట్లాడుతూ, క్వింటాల్ ధాన్యానికి 67 కిలోల బియ్యం రావడం లేదని, శాస్త్రీయంగా టెస్ట్ మిల్లింగ్ నిర్వహించి ఖరీఫ్, రబీకి వేర్వేరు అవుట్ టర్న్ నిర్ధారించాలని డిమాండ్ చేశారు. ఎఫ్ సీఐ కఠిన నిబంధనలు సడలించాలని, విజిలెన్స్ దాడులు నిలిపివేసి చర్చలు జరపాలన్నారు.రైస్ మిల్లులను వ్యవసాయ అనుబంధ సంస్థలుగా గుర్తించి 200 హెచ్ పి వరకు ఎల్టీ కేటగిరీ కింద విద్యుత్ ఇవ్వాలని, 2019 నుండి పెండింగ్ లో ఉన్న మిల్లింగ్, ట్రాన్స్ పోర్ట్ చార్జీలు చెల్లించాలని, మిల్లింగ్ చార్జీ రూ.150కి పెంచాలని, 25% పెనాల్టీ, 12% వడ్డీ మాఫీ చేయాలని కోరారు. కార్యక్రమంలో కోశాధికారి కాపర్తి కృష్ణమూర్తి, పూల రాజు, బొమ్మర నరేందర్, మోహన్ రెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సింగపూర్ విద్యా పర్యటనకు ఎంపికైన ఉపాధ్యాయుడు ప్రసన్న కుమార్ కు సన్మానం

**పెద్ద శంకరంపేట సెప్టెంబర్18 (వూదయం ) ప్రతినిధిపెద్ద శంకరం-పేట, మెదక్ జిల్లా:**



తెలంగాణ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న *అంతర్జాతీయ విద్యా పరిశీలన పర్యటనలో భాగంగా సింగపూర్ పర్యటనకు ఎంపికైన పెద్ద శంకరంపేట మండల ఉపాధ్యాయుడు శ్రీ బి. ప్రసన్న కుమార్, సెకండరీ గ్రేడ్ టీచర్ (SGT)*ను మండల అధికారులు ఘనంగా సన్మానించి అభినందించారు .ఈ సందర్భంగా MRO నారాయణ, MEO వేణుశేఖర్ ప్రసన్న కుమార్‌ను శాలువాతో సత్కరించి, సింగపూర్ అంతర్జాతీయ విద్యా పర్యటనకు ఎంపికకావడం పట్ల ప్రత్యేక అభినందనలు తెలిపారు. మండలానికి చెందిన ఉపాధ్యాయుడు అంతర్జాతీయ స్థాయిలో విద్యా విధానాలను అధ్యయనం చేసే అవకాశం పొందడం సంతోషకరమని పేర్కొన్నారు. సింగపూర్ పర్యటనలో అక్కడి పాఠశాల విద్యా విధానం, వినూత్న బోధనా-అభ్యసన పద్ధతులు, ప్రాథమిక అక్షరాస్యత మరియు సంఖ్యాజ్ఞానం (FLN), సాంకేతికత ఆధారిత విద్య, విద్యార్థి కేంద్రిత బోధన, ఉపాధ్యాయుల వృత్తిపరమైన అభివృద్ధి, పాఠశాల నాయకత్వం, డిజిటల్ లెర్నింగ్ తదితర అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించే అవకాశం ప్రసన్న కుమార్‌కు లభించనుంది.ఈ సందర్భంగా MRO నారాయణ, MEO వేణుశేఖర్ మాట్లాడుతూ, సింగపూర్‌లోని ఉత్తమ విద్యా విధానాలు, ఆధునిక బోధనా పద్ధతులను అధ్యయనం చేసి, అక్కడ పొందిన అనుభవాలను మండలంలోని ఇతర ఉపాధ్యాయులతో పంచుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాజప్ప, శోభారాణి, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు రామచంద్ర చారి, మారుతి, వెంకటేశం, విజయ్ కుమార్, సంగమేశ్వర్, గోపి, సంతోష్, రాములు, సుజిత్, కిషోర్ సాయిబాబా, సత్య కుమార్, ప్రవీణ్, విఠల్, బేతయ్య, సుధీర్, షమీ తదితరులు పాల్గొని ప్రసన్న కుమార్‌ను అభినందించారు.

# బీరం లక్ష్మారెడ్డి అంత్యక్రియలకు మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యే హాజరు



**నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 18, వుదయం బ్యూరో:**

కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి తండ్రి బీరం లక్ష్మారెడ్డి పరమపదించిన సందర్భంగా సింగోటం గ్రామంలో నిర్వహించిన అంత్యక్రియలకు మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు బీరం లక్ష్మారెడ్డి పార్థివదేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. బీరం హర్షవర్ధన్ రెడ్డికి, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బీరం లక్ష్మారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# గణపతి సన్నిధిలో పూజలు, అన్నదానం

**సదాశివపేట సెప్టెంబర్ 18 (వుదయం):**

సదాశివపేట 22వ వార్డు రాఘవేంద్ర నగర్ కాలనీలోని నవశక్తి గణపతి ఉత్సవాల్లో భాగంగా 5వ రోజు ప్రత్యేక పూజలు, హోమం, అన్నదానం ఘనంగా నిర్వహించారు. వీరశైవ లింగాయత్ సమాజం జిల్లా అధ్యక్షుడు ఇప్పపల్లి నర్సింలులత, శివానంద్ గౌడ్, నాగులపల్లి సర్పంచ్ విజయలక్ష్మి, శ్రీధర్‌సరిత, కల్బుర్గే విజయ్ కుమార్‌రాజేశ్వరి దంపతుల ఆధ్వర్యంలో ఈ పూజలు జరిగాయి. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మునిపల్లి అంజమ్మ, వైస్ చైర్మన్ చిరు, కౌన్సిలర్ గారెల్ల గౌరీదేవి తుల్జారాంతో పాటు యూత్ కమిటీ సభ్యులు దినేష్, అభినవ్, శివసాయి, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో బొజ్జ గణపయ్యకు వీడ్కోలు



**తాండూరులో ఘనంగా వినాయక నిమజ్జన శోభాయాత్ర**
**పాల్గొన్న ఎమ్మెల్సీ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కళ్యాణి మనోహర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి**

**తాండూరు, సెప్టెంబర్ 18 వుదయం ప్రతినిధి:**

హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో తాండూరు పట్టణంలో నిర్వహించిన వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల ముగింపు వేడుకలు, నిమజ్జన శోభాయాత్ర శుక్రవారం ఘనంగా జరిగాయి. భద్రేశ్వర చౌక్‌లో ఏర్పాటు చేసిన వేదిక వద్ద నిర్వహించిన కార్యక్రమంలో శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పాల్గొన్నారు.

**కోలాహలంగా నిమజ్జన శోభాయాత్ర**

వినాయక నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా పట్టణంలోని భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో బొజ్జ గణపయ్యకు వీడ్కోలు పలికారు. భద్రేశ్వర చౌక్‌లో ఏర్పాటు చేసిన వేదిక నుంచి ప్రారంభమైన శోభాయాత్రలో గణేష్ భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తుల జైజై నినాదాలు, ఆధ్యాత్మిక వాతావరణం, కోలాహలంతో పట్టణం సందడిగా మారింది.

**పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు**

ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ నాయకులు, టీఆర్ఎస్ నాయకులు, గణేష్ భక్తులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాల ముగింపు వేడుకలు విజయవంతంగా నిర్వహించడంతో నిర్వాహకులు, భక్తులు ఆనందం వ్యక్తం చేశారు

**పేపర్ మెయిన్ పేజీకి మరో హెడ్డింగ్:**

తాండూరులో ఘనంగా వినాయక నిమజ్జన శోభాయాత్రభక్తిశ్రద్ధలతో గణపయ్యకు వీడ్కోలు.. పాల్గొన్న చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కళ్యాణి మనోహర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి

# ఘనంగా గణపతి హోమం, అన్నదానం



**సదాశివపేట సెప్టెంబర్ 18 (వుదయం):**

సదాశివపేట 22వ వార్డు రాఘవేంద్ర నగర్ కాలనీ నవశక్తి గణపతి నవరాత్రోత్సవాల్లో భాగంగా ఐదవ రోజు విశేష గణపతి హోమం మరియు అన్నదాన కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ హోమ మహోత్సవం ఇప్పపల్లి నర్సింలులత, శివానంద్ గౌడ్, సర్పంచ్ విజయలక్ష్మి, శ్రీధర్‌సరిత, విజయ్ కుమార్‌రాజేశ్వరి దంపతుల ఆధ్వర్యంలో జరిగింది. ఈ పూజా కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మునిపల్లి అంజమ్మ, వైస్ చైర్మన్ చిరు, కౌన్సిలర్ గారెల్ గౌరీ దేవితుల్జారాం, యూత్ కమిటీ సభ్యులు దినేష్, అభినవ్, శివ సాయి, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ పనుల తీరుపై బీఆర్ఎస్ కౌన్సిలర్ల అసంతృప్తి

**నర్సంపేట సెప్టెంబర్ 18 (వుదయం ప్రతినిధి):** నర్సంపేట మున్సిపాలిటీ బస్టాండ్ ఆవరణలోని ప్రధాన రహదారిపై కొనసాగుతున్న డ్రైనేజీ పనుల తీరుపై బీఆర్ఎస్ కౌన్సిలర్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. డ్రైనేజీ కాలువల్లో పేరుకుపోయిన మురుగును తొలగించే పేరుతో పనులు చేపట్టినా, పూర్తిస్థాయిలో నిర్వహించకుండా రోడ్లపై మురుగు, మట్టి పేరుకుపోయేలా చేస్తున్నారని వారు ఆరోపించారు. దీంతో ప్రజలు, వ్యాపారులు,

వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కౌన్సిలర్లు పేర్కొన్నారు. సుమారు రూ.10 లక్షల టెండర్ పనులను ప్రణాళికాబద్ధంగా, నాణ్యతతో పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. నాలుగు అడుగుల లోతు ఉన్న



డ్రైనేజీ కాలువలను పూర్తిస్థాయిలో శుభ్రపరచకుండా పైపైగా పనులు చేపట్టడం వల్ల సమస్య పరిష్కారం కాకుండా మరింత తీవ్రమవుతోందని ఆరోపించారు. ప్రస్తుతం వినాయక నవరాత్రుల ఉత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాల్సిన సమయంలో ప్రధాన రహదారిపై మురుగు, మట్టి పేరుకుపోవడం ప్రజలకు ఇబ్బందికరంగా మారిందన్నారు. పనులను వెంటనే పూర్తి చేసి రహదారిని శుభ్రపరచాలని మున్సిపల్ అధికారులను పలుమార్లు కోరినా పట్టించుకోవడం లేదని కౌన్సిలర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ కౌన్సిలర్లు బస్టాండ్ పరిసర ప్రాంతాలను సందర్శించి డ్రైనేజీ పనులను పరిశీలించి, పనుల తీరుపై అధికారులను ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కౌన్సిలర్లు బానోత్ నవీన్ నాయక్, శివరాత్రి స్వామి, మండల శ్రీదేవి శ్రీనివాస్, కీర్తి దుష్యంత్ రెడ్డి, దోమటి రమ్య సంతోష్, బుస శిరీష రాజు, నాయిని వేణు, పైసా ప్రవీణ్, పల్నాటి సందీప్, బాగి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు సర్వీసులను పునరుద్ధరించాలి



**జనసేన నియోజకవర్గ నాయకుడు శివకోటి యాదవ్.**

**నర్సంపేట సెప్టెంబర్ 18 (వుదయం ప్రతినిధి):** నర్సంపేట ఆర్టీసీ డిపో నుంచి వివిధ మార్గాల్లో తగ్గించిన బస్సు సర్వీసులను పునరుద్ధరించి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని జనసేన నియోజకవర్గ నాయకుడు మేరుగు శివకోటి యాదవ్ కోరారు. ఈ మేరకు శుక్రవారం డిపో మేనేజర్ సరస్వతిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శివకోటి యాదవ్ మాట్లాడుతూ నర్సంపేట నుంచి నిజామాబాద్‌కు వెళ్లే పలు బస్సు సర్వీసులతో పాటు శ్రీశైలం, భద్రాచలం, ఆదిలాబాద్ తదితర మార్గాల్లో కూడా బస్సు సర్వీసులు తగ్గించడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పదవీ విరమణలు, బదిలీల కారణంగా డిపోలో సిబ్బంది కొరత ఏర్పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై డిపో మేనేజర్ సరస్వతి స్పందిస్తూ కొన్ని మార్గాల్లో గతంలో బస్సు సర్వీసులను తగ్గించినప్పటికీ ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా నర్సంపేట నుంచి వరంగల్ మీదుగా అదనపు సర్వీసులను పెంచినట్లు వివరించారు. డిపోలో సిబ్బంది కొరత లేకుండా కొత్త సిబ్బందిని నియమిస్తున్నట్లు తెలిపారు. ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆర్టీసీ సేవలను మెరుగుపరచాలని శివకోటి యాదవ్ కోరారు. కార్యక్రమంలో జనసేన నాయకులు ఎలబోయిన డేవిడ్, రోడ్డ శ్రీకాంత్, టేకుల రవి, బోడ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా 'ఎన్ఎస్ఎస్ ఓరియంటేషన్.




**నర్సంపేట సెప్టెంబర్ 18 (వుదయం ప్రతినిధి):** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) నర్సంపేటలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు 'ఎన్ఎస్ఎస్ ఓరియంటేషన్' కార్యక్రమాన్ని శుక్రవారం ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కేవలం పుస్తక పరిజ్ఞానానికి పరిమితం కాకుండా సమాజ సేవలో భాగస్వాములు కావాలని సూచించారు. నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత, వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవడానికి ఎన్ఎస్ఎస్ ఒక అద్భుతమైన వేదిక అని పేర్కొన్నారు. ఎన్ఎస్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ డా. ఎం. రాంబాబు మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ద్వారా విద్యార్థులు సేవా భావాన్ని అలవర్చుకోవాలని, సమాజంలో సానుకూల మార్పులకు యువత ప్రాతినిధ్యం వహించాలని అన్నారు. శ్రమదానం, రక్తదాన శిబిరాలు, పర్యావరణ పరిరక్షణ, అక్షరాస్యత ప్రచారం తదితర సామాజిక కార్యక్రమాల్లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చురుగ్గా పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. డి. సంధ్య, ఎస్. పకుల ఎం.ఎం.కె. రహీముద్దీన్, ఎస్. కమలాకర్, డా. ఎం. సోమయ్య, డా. ఆర్. రుద్రాణి, ఎన్. రజిత, రమేష్, డా. భద్రు, డా. రాజీరు, అధ్యాపకేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యూపీఐ చార్జీల నుంచి డీలర్లకు మినహాయింపు ఇవ్వాలి



**వ్యవసాయ ఇన్‌పుట్స్ విక్రయాలపై అదనపు ఆర్థిక భారం తగ్గించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి.**

**పరకాల, సెప్టెంబర్ 18 (ఉదయం ప్రతినిధి):** ఎరువులు, పురుగుమందులు, విత్తనాల విక్రయాలు నిర్వహిస్తున్న డీలర్లకు యూపీఐ లావాదేవీలపై విధించే చార్జీల నుంచి మినహాయింపు కల్పించాలని పరకాల మండల ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు గండె వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. డిజిటల్ చెల్లింపుల వినియోగం రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్లకు కూడా రైతులు యూపీఐ చెల్లింపులను విస్తృతంగా వినియోగిస్తున్నారని ఆయన తెలిపారు. దీంతో ఎరువులు, పురుగుమందులు, విత్తనాల విక్రయాలలో డిజిటల్ లావాదేవీలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. వ్యవసాయ ఇన్‌పుట్స్‌ను రైతులకు సకాలంలో అందించడంలో డీలర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని వెంకటేశ్వర్లు అన్నారు. డిజిటల్ లావాదేవీల కారణంగా డీలర్లపై అదనపు ఆర్థిక భారం పడకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. వ్యవసాయ రంగానికి సంబంధించిన వ్యాపార లావాదేవీలను ప్రోత్సహించేలా ఎరువులు, పురుగుమందులు, విత్తనాల విక్రయాలకు సంబంధించిన యూపీఐ చెల్లింపులపై డీలర్లకు ప్రత్యేక మినహాయింపు లేదా రాయితీ విధానం అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. డీలర్ల సమస్యలను ప్రభుత్వం పరిశీలించి, బ్యాంకులు, డిజిటల్ చెల్లింపు సంస్థలతో సమన్వయం చేసుకుని తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు. రైతులకు నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులు అందించడంతో పాటు డీలర్లపై అనవసరమైన అదనపు ఆర్థిక భారం పడకుండా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# రోళ్లకల్‌లో అధికారుల ఆకస్మిక తనిఖీ

**చేయూత పింఛన్లు..**
**ఇందిరమ్మ ఇళ్లు..**
**అవెన్యూ ప్లాంటేషన్‌పై క్షేత్రస్థాయి పరిశీలన పనుల్లో వేగం..**
**నాణ్యతకు పెద్దపీట వేయాలని అధికారుల ఆదేశం**

**పర్వతగిరి సెప్టెంబర్ 18 (వుదయం ప్రతినిధి):** పర్వతగిరి మండలం రోళ్లకల్ గ్రామంలో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై అధికారులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పరిశీలన చేపట్టారు. ఎంపీడీవో మాలోత్ శంకర్ నాయక్, సూపరింటెండెంట్ విష్ణుమూర్తి గ్రామంలో పర్యటించి వివిధ అభివృద్ధి పనుల పురోగతిని స్వయంగా పరిశీలించారు.

**చేయూత దరఖాస్తుల పరిశీలన**

కొత్తగా చేయూత పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను అధికారులు పరిశీలించారు. దరఖాస్తుల అర్హత, ప్రక్రియ తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి పింఛన్ ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.



ఇందిరమ్మ ఇళ్లపై ఆరా గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను అధికారులు పరిశీలించారు. నిర్మాణాల పురోగతిని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా ఇళ్ల నిర్మాణం చేపట్టాలని, పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు.

**ప్లాంటేషన్ పనుల పరిశీలన**

అనంతరం గ్రామంలో చేపడుతున్న అవెన్యూ ప్లాంటేషన్ ఫినిషింగ్ వర్క్‌ను పరిశీలించారు. మొక్కల సంరక్షణ, వాటి చుట్టూ చేపడుతున్న పనులు, ప్లాంటేషన్ అభివృద్ధి తదితర అంశాలను పరిశీలించారు.

పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిర్దేశిత పనులను పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.

**ప్రజలకు పథకాల ఫలాలు అందేలా..**

ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు పూర్తిస్థాయిలో చేరేలా నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని అధికారులు తెలిపారు. క్షేత్రస్థాయి సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మాలోత్ శంకర్ నాయక్, సూపరింటెండెంట్ విష్ణుమూర్తి, గ్రామపంచాయతీ కార్యదర్శి సుమన్ నాయక్, ఫీల్డ్ అసిస్టెంట్ నాలం రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఐదవ రోజు గణనాధులకు ప్రత్యేక పూజాలు
# మహా అన్నదానం. ది యంగ్ టైగర్ గణేష్ ఉత్సవ కమిటీ

**నర్సింహులపేట సెప్టెంబర్ 18 (వుదయం ప్రతినిధి)**

ఘనంగా 5వ రోజు గణనాధునికి ప్రత్యేక పూజలు మహా అన్నదానం ది యంగ్ టైగర్ గణేష్ ఉత్సవ కమిటీ. శుక్రవారం మండలంలోని బొజ్జన్నపేట గ్రామంలో ది యంగ్ టైగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణనాధునికి ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం ఏడు గంటలకు మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ది యంగ్ టైగర్ ఉత్సవ కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలకు ఎర్రబెల్లి పరామర్శ



**మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి..**
**అనారోగ్యంతో చికిత్స పొందుతున్న వారికి పరామర్శ...**

**పర్వతగిరి, సెప్టెంబర్ 18 ( వుదయం ప్రతినిధి ):** పర్వతగిరి మండలానికి చెందిన పలు కుటుంబాలను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు శుక్రవారం పరామర్శించారు. హన్మకొండలో పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన హెచ్‌ఎం వర్ధినేని వసంతరావు మృతిచెందిన విషయం తెలుసుకున్న ఆయన.. భౌతిక కాయానికి పూలమాల వేసిని వాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం నారాయణపురం గ్రామానికి చెందిన ఎర్రబెల్లి వెంకటరావు ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకుని ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.

కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. అదే విధంగా బూర్గుమాళ్ల గ్రామ సర్పంచ్ ఎలికట్టే కృష్ణవేణి-వేణు తల్లి, పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన బాసాని ఉప్పలయ్య కుమార్తె అనారోగ్యంతో రోహిణి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం

తెలుసుకుని ఎర్రబెల్లి దయాకర్‌రావు వారిని పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందేలా చూడాలని వైద్యులకు సూచించారు. నాయకులు, కార్యకర్తల హాజరు ఈ పరామర్శ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ ఎం.మనోజ్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, ఏఎంసీ మాజీ వైస్‌చైర్మన్ ఏడుదొడ్ల జితేందర్‌రెడ్డి, ఏఎంసీ మాజీ డైరెక్టర్లు బోయినపల్లి యుగేందర్‌రావు, పట్టాపురం ఏకాంతంగౌడ్ పాటు జిల్లా, వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతోనే ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యం

**మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్.**
**పోషణ ప్రతిజ్ఞను చేయించిన అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్ల భారతి.**

**నర్సంపేట సెప్టెంబర్ 18 (వుదయం ప్రతినిధి):** జాతీయ పోషణ మాసోత్సవాల్లో భాగంగా నర్సంపేట ప్రాజెక్టు పరిధిలోని నర్సంపేట పట్టణ రైతు వేదికలో శుక్రవారం పోషణ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ప్రాజెక్టు సీడీపీఓ మధురిమ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ జ్యోతి ప్రజ్వలన చేసి, చిరుధాన్యాలతో తయారు చేసిన వివిధ వంటకాలు, పౌష్టికాహార ప్రదర్శనలను తిలకించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషకాహార ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. తల్లులు స్వయంగా పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు పిల్లలకు కూడా పోషక విలువలతో కూడిన ఆహారం అందేలా చూడాలని సూచించారు.



ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో అంగన్వాడీ సిబ్బంది ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులుగా సేవలందిస్తున్నారని, అంగన్వాడీ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సీడీపీఓ మధురిమ మాట్లాడుతూ "మన అంగన్వాడీ-మన బాధ్యత" అనే నినాదంతో పోషణ మాసోత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. నర్సంపేట ప్రాజెక్టు పరిధిలోని ఆరు మండలాల నుంచి ఒక్కో మండలం ఒక్కో బాధ్యత తీసుకుని కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పూర్వకాలపు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను తిరిగి అలవర్చుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని పేర్కొన్నారు. గర్భిణిగా నమోదు అయినప్పటి నుంచి ఐదేళ్లలోపు పిల్లల వరకు పౌష్టికాహారం అందించడంతో పాటు పోషకాహారంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి తల్లి అంగన్వాడీ కేంద్రాన్ని అమ్మఒడిలా భావించి సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కూరగాయలతో రూపొందించిన వినాయకుడు, చిరుధాన్యాలతో తయారు చేసిన పూర్ణకుంభం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కూరగాయలు, ఆకుకూరలు, చిరుధాన్యాలతో వివిధ రకాల వంటకాలను ప్రదర్శించారు. పోషణ, పూర్వ ప్రాథమిక విద్యపై బొమ్మలు, డ్రాయింగ్‌లను ప్రదర్శించారు. గర్భిణులకు శ్రీమంతం, ఆరు నెలలు నిండిన చిన్నారులకు అన్నప్రాశన కార్యక్రమాలను నిర్వహించారు. అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్ల భారతి పోషణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ జ్యోతి, డాక్టర్ భావన, కౌన్సిలర్ రజిత, సూపర్‌వైజర్లు రాధ, అరుణ, వాసంతి, హేమలత, భాగ్య, నజ్మా, జయరాణి, అంగన్వాడీ టీచర్లు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ చేసిన భూ అక్రమాల పై బహిరంగ విచారణ జరిపించాలి

**హసన్ పర్తి సెప్టెంబర్18 (వుదయం ప్రతినిధి):** కెసిఆర్ నీళ్ళు, నిధులు, నియామకాలు అని నినాదంతో తెలంగాణ రాష్ట్రం తెచ్చుకుంటే, వారు చేసింది భూములు కబ్జాలు, దోపిడీలు అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేణుకుంట్ల అశోక్ కుమార్ అన్నారు. కేవలం హైదరాబాద్ చుట్టే 440 ఎకరాల భూమి ఉంటే, మిగతా రాష్ట్రమంతా విచారణ జరిపితే ఎన్ని ఎకరాల భూములు కబ్జాలు చేసారో తెలుస్తుందని అన్నారు. శుక్రవారం హసన్ పర్తి మండలం పరిధిలోని 1, 65, 66 డివిజన్ ల ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల అధ్యక్షుడు అశోక్ కుమార్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ గత 10 సంవత్సరాల పాలనలో కెసిఆర్ కుటుంబ సభ్యులు రాష్ట్ర వ్యాప్తంగా చేసిన భూ దోపిడీని ప్రజల ముందు ఉంచడం కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని అన్నారు.

కేసీఆర్, శోభ దంపతుల పేరు మీద 67.5 ఎకరాలు, కేటీఆర్ కుటుంబ సభ్యుల పేరు మీద (కేటీఆర్, శైలిమ, హిమాన్షు, అలేఖ్య) 123.19 ఎకరాల భూమి, హరీష్ రావు, శ్రీనిత పేరు మీద 30.5 ఎకరాల భూమి, ఎమ్మెల్సీ కవిత, అనిల్ కుమార్ ల పేరు మీద 37.26 ఎకరాల భూమి, జోగిన పల్లి సంతోష్ రావు పేరు మీద 79.20 ఎకరాల భూమి, ఎమ్మెల్సీ నవీన్ రావు, కొండల్ రావు పేర్ల మీద 100.54 ఎకరాల ఫామ్ హౌస్




లు, ఇలా వందల ఎకరాల అక్రమ భూమి, ఎర్రవల్లి, మర్కుక్ చుట్టుపక్కల అసైన్డ్ భూములు, చెరువు శిఖం భూములు, ప్రభుత్వ భూములను బెదిరించి, తక్కువ ధరకు కొని హరీష్ రావు, కేటీఆర్, కల్వకుంట్ల కుటుంబ సభ్యులు ఫామ్ హౌస్ లుగా మార్చుకున్నారనీ, ఈ ఆక్రమణ ల వెనుక ఉన్నది కెసిఆర్ కుటుంబ బినామీలే అని అన్నారు. ధరణి పోర్టల్ అడ్డు పెట్టుకుని దోపిడీ చేశారని, ధరణి పోర్టల్ ని తమ చేతిలో ఆయుధంగా మార్చుకున్నారనీ అన్నారు. రైతుల భూములను పెండింగ్ లో పెట్టి, తమకు కావాల్సిన భూములను 24 గంటల్లో తమ బినామీల పేరు మీదకు మార్చుకున్నారనీ,

హైదరాబాద్ చుట్టూ ఉన్న విలువైన ప్రభుత్వ భూములు కబ్జా చేసి, కోకాపేట్, కొల్లూర్, శంషాబాద్ లో వేల కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూములను తమ కుటుంబ సంస్థలకు, తమ అనుచరులకు కట్టబెట్టారనీ అన్నారు. అంతేకాకుండా కెసిఆర్ కుటుంబం పేరు మీద, వారి బినామీల పేరు మీద ఉన్న మొత్తం భూముల పై సిట్టింగ్ జడ్జి తో విచారణ జరిపించాలి. ధరణిలో జరిగిన అక్రమ మార్పులన్నింటినీ రద్దు చేసి, రైతులకు న్యాయం చేయాలి. అక్రమంగా సంపాదించిన ప్రతి ఎకరా భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు గొర్రె కిరణ్ కుమార్, నేదునూరి సునీల్, తిరుపతి, సురేందర్ రెడ్డి, గరిగె రాజు, నరసింహ రాములు, మహిళా నాయకులు జోరిక పూల, స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

# సరైన పోషణతో ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం

**సర్పంచ్ ప్రభాకర్**

**మహాదేవపూర్: సెప్టెంబర్ 18 (వుదయం ప్రతినిధి):** సరైన పోషణతో ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించేందుకే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడి సెంటర్ల ద్వారా పౌష్టికాహారం అందిస్తుందని అన్నారం సర్పంచ్ నీర్ల ప్రభాకర్ అన్నారు. శుక్రవారం మహాదేవపూర్ మండలంలోని అన్నారం గ్రామంలోని అంగన్వాడీ, 1,2,3, సెంటర్ లలో సీడీపీఓ రాధికా రెడ్డి ఆదేశాల మేరకు అంగన్వాడీ టీచర్ ల ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముఖ్యఅతిథిగా పాల్గొని గర్భిణీలకు బాలింతలకు బాలామృతంతో పాటు పౌష్టికాహారాలను అందజేశారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడి సెంటర్లలో సెప్టెంబర్ నెలలో పోషణ మాసం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని దానిలో భాగంగానే పౌష్టికాహారంపై అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. పోషణ మాసప్రధాన ఉద్దేశ్యాలు గర్భిణులు బాలింతల సంరక్షణ గర్భిణులు, పాలిచ్చే తల్లులు తీసుకోవాల్సిన పౌష్టికాహారంపై అవగాహన కల్పించడం. పిల్లల ఎదుగుదల చిన్న పిల్లల్లో పోషకాహార లోపాన్ని నివారించడం ఆరోగ్య రక్షణ చర్యలు తీసుకోవడం. అంగన్వాడీ



కేంద్రాల బలోపేతానికి సమాజాన్ని భాగస్వామ్యం చేయడం లక్ష్యం అన్నారు స్థానికంగా లభించే పోషక విలువలు గల ఆహార పదార్థాలు, తృణధాన్యాలు వాడకంపై అవగాహన సదస్సులు నిర్వహించడం ముఖ్య ఉద్దేశమనితెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు శ్రీలత, స్వరూప, సుశీల, ఆయాలు గౌరమ్మ, దేవక్క, పలువురు నాయకులు గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు.

# కల్లెడ మత్స్య సంఘం ఎన్నికల నగారా

**పాలకవర్గ స్థానాలకు నోటిఫికేషన్ జారీ..**
**అక్టోబర్ 1న పోలింగ్ సెప్టెంబర్ 22 నుంచినామినేషన్లు..**
**అదే రోజు ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన**
**సీనియర్ ఎన్నికల అధికారి సోమశేఖర్**

**పర్వతగిరి, సెప్టెంబర్ 18 (వుదయం ప్రతినిధి):** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడ గ్రామ పరిధిలోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం లిమిటెడ్ (రిజిస్ట్రేషన్ నెం. M312) పాలకవర్గ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైంది. రాష్ట్ర సహకార ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసినట్లు సీనియర్ ఎన్నికల అధికారి సోమశేఖర్ తెలిపారు. మొత్తం 9 జనరల్ స్థానాలకు రహస్య బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహించనున్నారు. నామినేషన్లకు మూడు రోజుల అవకాశం సెప్టెంబర్ 22, 23, 24 తేదీల్లో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు కల్లెడ గ్రామంలోని సంఘ కార్యాలయ భవనంలో నామినేషన్లను స్వీకరిస్తారు. అభ్యర్థులు నిర్ణీత రుసుముతో పాటు ప్రభుత్వ గుర్తింపు పొందిన ఫొటో గుర్తింపు కార్డు, ఓటరు గుర్తింపు కార్డు లేదా ఆధార్ కార్డు నకళ్లను సమర్పించాల్సి ఉంటుంది. 25న నామినేషన్ల పరిశీలన సెప్టెంబర్ 25న ఉదయం 11 గంటల నుంచి నామినేషన్ల పరిశీలన చేపడతారు. అర్హత పొందిన అభ్యర్థుల జాబితాను అదే రోజు ప్రకటిస్తారు. సెప్టెంబర్ 26న ఉదయం 11 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉంటుంది. అనంతరం తుది అభ్యర్థుల జాబితాను ప్రకటించారు.

# మోదీ ఆయురారోగ్యాల కోసం 'ఆశీర్వాద దీపం

**డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు.**

**నర్సంపేట సెప్టెంబర్ 18 (వుదయం ప్రతినిధి):** భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకల్లో భాగంగా నర్సంపేట మెడికల్ కాలేజ్ ప్రాంగణంలో బీజేపీ నాయకులు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. సంకల్ప అభియాన్‌లో భాగంగా బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి బీజేపీ నాయకులతో కలిసి 'ఆశీర్వాద దీపం' వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆయురారోగ్యాలతో, సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని, దేశ సేవలో మరింత కాలం కొనసాగాలని ఆకాంక్షిస్తూ ప్రార్థనలు చేశారు. దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం భారతదేశం మరింత ప్రగతి సాధించాలని ఆకాంక్షించారు.

మెడికల్ కాలేజ్, హాస్పిటల్ నిర్మాణానికి నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా రూ.66.33 కోట్లు,




ఎన్‌హెచ్365 మల్లంపల్లి-నకిరేకల్ జాతీయ రహదారి కోసం రూ.192.67 కోట్లు విడుదల కావడం అభివృద్ధికి నాంది పలికిందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నర్సంపేట మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జూలూరు రోజారాణి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వడ్డేపల్లి నరసింహ రాములు, పార్లమెంట్ కోకన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్, రూరల్ అధ్యక్షుడు తనుగుల అంబేద్కర్, నియోజకవర్గ నాయకులు జూలూరు మనీష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ జుర్రు రాజు, సీనియర్ నాయకులు బాల్నే జగన్, శీలం సత్యనారాయణ, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో గణనాథుడికి ప్రత్యేక పూజలు

**ఖానాపురం వుదయం ప్రతినిధి సెప్టెంబర్ 18.**

అశోక్‌నగర్ గ్రామంలోని పోచమ్మగుడి ప్రాంతంలో శ్రీ విజ్ఞానపతి యువజన కమిటీ ఆధ్వర్యంలో గత ఎనిమిది సంవత్సరాలుగా కొలువుదీరిన గణనాథుడికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమిటీ అధ్యక్షులు జెట్టి యాకన్న ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజా కార్యక్రమంలో

కాలనీవాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గణపతికి ప్రత్యేక అభిషేకాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులు మొక్కులు



చెల్లించుకున్నారు. గణనాథుడి కృపతో కాలనీవాసులందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, గ్రామంలో శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరియాలని కమిటీ సభ్యులు ప్రార్థించారు. కార్యక్రమంలో శ్రీ విజ్ఞానపతి యువజన కమిటీ సభ్యులు, కాలనీవాసులు, భక్తులు పాల్గొన్నారు.

# ప్రైస్ అండ్ గ్లోరీ పాఠశాలలో మొక్కలు నాటిన కార్యక్రమం

**ధర్మసాగర్ సెప్టెంబర్ 18 (వుదయం ప్రతినిధి):** ఈరోజు ధర్మసాగర్ మండలం ధర్మసాగర్ గ్రామంలోని ప్రైస్ అండ్ గ్లోరీ పాఠశాలలో ప్రధానోపాధ్యాడు బాల ప్రకాష్ ఆధ్వర్యంలో 50 మొక్కలను పర్యావరణ పరిరక్షణ కోసం నాటారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, బాల బాలికలు పాల్గొన్నారు.



# ఉద్యమకారులంతా తరలిరావాలి

**చిట్యాల :సెప్టెంబర్ 18 (వుదయం ప్రతినిధి)**

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చిట్యాల మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో హలో కళాకారుడా చలో యాదగిరిగుట్ట కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఫోరం చిట్యాల మండల అధ్యక్షుడు జన్నె యుగేందర్ మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈనెల 27న యాదగిరిగుట్టలో 9వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారుల సంక్షేమం, హక్కుల కోసం ఫోరం గత తొమ్మిదేళ్లుగా నిరంతరం పోరాడుతోందన్నారు. ఫోరం ఫౌండర్, రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీను ఆధ్వర్యంలో ఉద్యమకారుల సమస్యల పరిష్కారం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు యుగేందర్ తెలిపారు. ఎన్నికలకు ముందు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమానికి సంబంధించిన అంశాలను వివరించి,



ఎన్నికల మేనిఫెస్టోలో వాటిని పొందుపరిచేలా కృషి చేసినట్లు పేర్కొన్నారు. ఈనెల 27న యాదగిరిగుట్టలో జరిగే 9వ వార్షికోత్సవ వేడుకలకు రాష్ట్రంలోని ఉద్యమకారులందరూ పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కాట్రేవుల కుమార్, గౌరవ అధ్యక్షులు సాధ మల్లయ్య, ప్రధాన కార్యదర్శి కన్నబోయిన అశోక్, కోశాధికారి కంచర్ల కుమారస్వామి, ఉపాధ్యక్షులు సంఘ రాజేందర్, జాలిగపు కృష్ణయ్య, కార్యదర్శులు బయగాని గణపతి, వేముల శీను, గౌరవ సలహాదారులు చెక్క నర్సయ్య, ఉద్యమకారుల నాయకులు బొట్ల రవి, గొర్రె సతీష్, శ్రీరామ్ సదయ్య, భోగం నర్సయ్య, బానోతు రాజు నాయక్, రాయిని శ్రీకాంత్, దేవరకొండ సత్యనారాయణ, ధారావత్ రాజు నాయక్, ఉప్పుల కిరణ్, బండారి శ్రీను, పరమేశ్వర్, బండి శీను తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ వర్తక సంఘం ఆధ్వర్యంలో
# కుంకుమ పూజ అన్నప్రసాద వితరణ

**చిట్యాల: సెప్టెంబర్ 18 (వుదయం ప్రతినిధి)**

చిట్యాల గణేష్ వర్తక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం కుంకుమ పూజ, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. మండల కేంద్రంలోని ఆడపడుచులు భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజలో పాల్గొని వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమ వ్యాపార కార్యకలాపాలు చక్కగా జరగాలని, కుటుంబ సభ్యులు చల్లగా ఉండాలని స్వామివారిని

వేడుకున్నారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. సుమారు 1000 మందికి అన్నప్రసాదం అందించినట్లు సంఘం అధ్యక్షుడు గుర్రపు తిరుపతి తెలిపారు.



ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి చిలగాని నాగరాజు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సామల రమేష్, ప్రధాన కార్యదర్శి బుర్ర సురేష్, కోశాధికారి మైదం శ్రీకాంత్, కమిటీ సభ్యులు క్యాతం రమేష్, చింతకింది దశరథం, చింతల రాజేందర్, కేంసారపు ప్రభాకర్, క్యాతరాజు మల్లేష్, వీణవంక శ్రీదేవి, చిలుముల రాజేందర్, మాడిశెట్టి తిరుపతి, వల్లాల ప్రవీణ్, ఉయ్యాల రమేష్, సరిగొమ్ముల రాజేందర్, తాటిపల్లి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు గొప్ప వరం.
# రామన్నగూడెంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**నర్సింహులపేట సెప్టెంబర్ 18 (వుదయం ప్రతినిధి):** మండలంలోని రామన్నగూడెం గ్రామంలో డోర్నకల్ శాసన సభ్యులు ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ కృషి మేరకు మంజూరైన

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను గ్రామ పార్టీ అధ్యక్షులు బేతమల్ల వెంకన్న ఆధ్వర్యంలో ఎండీ. చాంద్ బేబీ 32000 వేల రూపాయలు, దారిల్లి భద్రమ్మ 30000 వేల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల మైనార్టీ అధ్యక్షులు ఎండీ. మహబూబ్ ఖాన్, మండల బీసీ అధ్యక్షులు గుండగాని వెంకన్న, తోకల వెంకట్ రెడ్డి, కొండ్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చెల్లమల్ల అంజయ్య, కొత్త జన్నయ్య, కుజాలా సర్వేష్, గులగట్టు ఎల్లయ్యా, దుండి జంపయ్యా తదితరులు పాల్గొన్నారు.

# బుల్లెట్ ట్రైన్ పాత అలైన్ మెంట్ నే కొనసాగించాలి

**ఫ్యూచర్ లేని ఫ్యూచర్ సిటీ కోసమా బుల్లెట్ ట్రైన్? - మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ఫైర్**

**సూర్యాపేట, సెప్టెంబర్ 18:**

సూర్యాపేటలో బుల్లెట్ ట్రైన్, రైల్వే కారిడార్ ఏర్పాటు సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ ర్యాలీ, స్వచ్ఛంద బంద్ విజయవంతమైంది. ఈ ర్యాలీలో పాల్గొని మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఆయనతో పాటు అఖిలపక్ష నేతలు, పట్టణ వ్యాపారస్తులు, అన్ని రంగాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. "బుల్లెట్ ట్రైన్ పాత అలైన్ మెంట్ నే కొనసాగించాలి. ప్రస్తుత అలైన్ మెంట్ తెలంగాణకు ఏమాత్రం ఉపయోగం లేదు" అని జగదీష్ రెడ్డి స్పష్టం చేశారు. ఫ్యూచర్ లేని ఫ్యూచర్ సిటీ నుండి బుల్లెట్ ట్రైన్ మార్గం ప్రతిపాదించడం ఎవరి కోసమని ప్రశ్నించారు. చౌటుప్పల్, సూర్యాపేట, కోదాడ మీదుగా రైలు మార్గం ఉంటే నల్గొండ, వరంగల్, ఖమ్మం జిల్లాలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. "జనంలేని మార్గంలో సీఎం కొనుక్కున్న 3 వేల ఎకరాల కోసం రైల్వే లైన్ తీసుకెళ్లడం ఆంధ్రాకు లాభం చేయడమే" అని తీవ్ర విమర్శలు చేశారు. సకల జనుల ఆకాంక్ష మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాత అలైన్ మెంట్ ను యథాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. "ఎన్ హెచ్–65 హైదరాబాద్ – విజయవాడ రహదారికి సమాంతరంగా బుల్లెట్ ట్రైన్ కేటాయించే వరకు ఉద్యమాలు ఉధృతం చేస్తాం" అని హెచ్చరించారు. చిన్నా, పెద్దా తేడా లేకుండా అన్ని రంగాల ప్రజలు స్వచ్ఛందంగా బంద్ ప్రకటించి ర్యాలీలో పాల్గొనడం అభినందనీయమని కొనియాడారు. సూర్యాపేట ప్రజలందరి ఆకాంక్ష మేరకు స్థానిక శాసనసభ్యునిగా జేఏసీ చేపట్టే ప్రతి కార్యక్రమంలో తన వంతు పూర్తి మద్దతు ఉంటుందని జగదీష్ రెడ్డి ప్రకటించారు.



# వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరులకు విప్లవ జోహార్లు

**సీపీఎం మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు**

**మునగాల, సెప్టెంబర్ 18 (వుదయం):-**



వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి ప్రత్యేకమైన చరిత్ర ఉందని, వెట్టి చాకిరీ, భూస్వాముల దోపిడీ, జాగీర్దార్ల అన్యాయాలకు వ్యతిరేకంగా సాగిన ఈ పోరాటంలో వేలాది మంది ప్రజలు ప్రాణ త్యాగాలు చేశారని సీపీఎం మునగాల మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి మునగాల మండలం జగన్నాథపురం గ్రామంలో సభ నిర్వహించారు. షేక్ సైదా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అమరవీరుల స్థూపం వద్ద నాయకులు, కార్యకర్తలు నివాళులర్పించి అమరులకు విప్లవ జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా బుర్రి శ్రీరాములు మాట్లాడుతూ మునగాల పరగణాలో జమీందారీ వ్యతిరేక పోరాటంలో తొలి అమరుడిగా కామ్రేడ్ సీమ గురవయ్య నిలిచారని గుర్తుచేశారు. జగన్నాథపురం అప్పట్లో ఒక ముఖ్యమైన రాజకీయ కేంద్రంగా ఉండేదని, మునగాల పరగణాలో అనేక మంది పోరాట యోధులు అమరులయ్యారని తెలిపారు. కామ్రేడ్ కేశబోయిన ముత్తయ్య, ఎంగిలి సాయిలు తదితరులు నిజాం రజాకార్ల తుపాకీ తూటాలకు బలయ్యారని పేర్కొన్నారు. అనేకమంది పోరాట యోధులు జైలు జీవితాన్ని అనుభవించారని, కామ్రేడ్ ఉప్పల రామయ్య కూడా జైలు జీవితం గడిపి మరణించారని తెలిపారు. 'నీ బాంచన్ దొర..నీ కాల్మొక్త' అంటూ దొరలు, భూస్వాములకు ఊడిగం చేసిన తెలంగాణ పేద ప్రజలను ఆత్మగౌరవంతో నిలబెట్టిన ఘనత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానిదని శ్రీరాములు అన్నారు. భూస్వాములు, జాగీర్దార్, పటేల్–పట్వారీ వ్యవస్థ, వారి తాబేదారుల ఆధిపత్యానికి వ్యతిరేకంగా ప్రజలు తిరగబడి ఎదురు నిలిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, జూలకంటి విజయలక్ష్మి, షేక్ సైదా, మండల కార్యదర్శివర్గ సభ్యులు దేశిరెడ్డి స్టాలిన్ రెడ్డి, వీరబోయిన వెంకన్న, మండల కమిటీ సభ్యులు ఎస్. నరసయ్య, ఎం. వెంకటాద్రి, వి. బ్రహ్మం, టి. సతీష్, గ్రామ సర్పంచ్ బొల్లం యమున, ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు షేక్ ఖాజాబీ, శాఖ కార్యదర్శి వెంకన్న, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట అభివృద్ధికి బుల్లెట్ ట్రైన్ ఎంతో అవసరం

**కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు యమ ప్రభాకర్**

**సూర్యాపేట సెప్టెంబర్ 18 వుదయం ప్రతినిధి**




సూర్యాపేట అభివృద్ధికి బుల్లెట్ ట్రైన్ ఎంతో అవసరమని కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు యమ ప్రభాకర్ అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో బుల్లెట్ ట్రైన్ కోసం అఖిలపక్షాల ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ కార్యక్రమానికి మెడికల్ షాపుల నిర్వాహకులు పూర్తి మద్దతు ప్రకటించి బంద్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట మీదుగా బుల్లెట్ ట్రైన్ ఏర్పాటు చేయడం వల్ల జిల్లాకు రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు వ్యాపార, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. బుల్లెట్ ట్రైన్ కోసం చేపడుతున్న ప్రజా ఉద్యమానికి తమ సంఘం తరపున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిటికల్ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ముషం హరిప్రసాద్, కార్యదర్శి ఊట్కూరు సైదులు, కోశాధికారి చామకూరి లింగయ్య, సభ్యులు ఎం.డి రఫీ, పణి, జి వెంకన్న, కృష్ణ, సోమ ప్రవీణ్, రాము, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# రామన్నపాలెంలో అక్షరాభ్యాసం కార్యక్రమం

**సత్తుపల్లి సెప్టెంబర్ 18 ( వుదయం ప్రతినిధి)**

వేంసూరు మండల పరిధిలోని రామన్నపాలెం కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ గంగాజలం ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ జుంజునూరి కృష్ణకుమారి వరప్రసాద్ వైయస్ సర్పంచ్ పుచ్చకాయల శంకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఫుడ్ డెమోనిస్ట్రేషన్ చేసి తల్లులకు వివరించారు. అదేవిధంగా సర్పంచ్ జుంజునూరి కృష్ణకుమారి వరప్రసాద్, ఉప సర్పంచ్ పుచ్చకాయల శంకర్ రెడ్డి సమక్షంలో పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ గంగాజలం ఏఎన్ఎం శ్రీలక్ష్మి అంగన్వాడీ టీచర్లు మంగమ్మ లలిత మరియు తల్లులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ కల్పించాలి ప్రజా ప్రతినిధులు చట్టసభల్లో గొంతు ఎత్తాలి

**రియల్ ఎస్టేట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వీరస్వామి గౌడ్ డిమాండ్**

**సూర్యాపేట, సెప్టెంబర్ 18: వుదయం ప్రతినిధి**



హైదరాబాద్ నుండి సూర్యాపేట మీదుగా అమరావతికి బుల్లెట్ ట్రైన్ మార్గం కల్పించాలని తెలంగాణ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో బుల్లెట్ ట్రైన్ కు మార్గం కల్పించాలని కోరుతూ సూర్యాపేట బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. గత నెల రోజులుగా సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ సౌకర్యం కల్పించాలని కోరుతూ అఖిలపక్షం ఆధ్వర్యంలో నిరసనలు తెలియజేస్తున్నప్పటికీ కేంద్రం పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. కేంద్ర ప్రభుత్వం తమ మొండి వైఖరిని వీడి సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సూర్యాపేట మీదుగా ట్రైన్ సౌకర్యం కల్పిస్తే హైదరాబాద్ – విజయవాడ – అమరావతి నగరాలకు మధ్యలో ఉన్న సూర్యాపేట ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని చెప్పుకొచ్చారు. సూర్యాపేట ప్రాంతానికి బుల్లెట్ ట్రైన్ సౌకర్యం కల్పిస్తే పట్టణాభివృద్ధితో పాటు నిరుద్యోగులకు ఉద్యోగాలు, రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఉన్న ప్రజా ప్రతినిధులు అందరూ పార్లమెంటులో, అసెంబ్లీలో ఈ ప్రాంత ప్రజల పక్షాన ట్రైన్ సౌకర్యం కల్పించాలని గొంతు ఎత్తాలని, అవసరమైతే రాజీనామాలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అంతకుముందు జిల్లా కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఖమ్మంపాటి అంజయ్య, రాష్ట్ర కార్యదర్శి అమరవాది శ్రవణ్, జిల్లా ఉపాధ్యక్షులు అయితగాని మల్లయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సేంద్రీయ, ప్రకృతి వ్యవసాయంపై శాస్త్రవేత్తల శిక్షణ

**సెప్టెంబర్ 21న మునగాలలో రైతు వేదికలో కార్యక్రమం**

**మునగాల, సెప్టెంబర్ 18 (వుదయం):-**

మునగాల మండల రైతులకు సేంద్రీయ, ప్రకృతి వ్యవసాయంపై శాస్త్రవేత్తలచే శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి బుంగరాజు తెలిపారు. సోమవారం సెప్టెంబర్ 21న ఉదయం 10 గంటలకు మునగాల–గణపవరం రోడ్డులోని రైతు వేదికలో ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సేంద్రీయ, ప్రకృతి వ్యవసాయ విధానాలు, వాటి ప్రయోజనాలు, సాగులో పాటించాల్సిన పద్ధతులపై శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. మునగాల మండలంలోని ఆసక్తి గల రైతులందరూ ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొని వ్యవసాయంలో ఆధునిక, ప్రకృతి అనుకూల పద్ధతులపై అవగాహన పొందాలని మండల వ్యవసాయ అధికారి బుంగరాజు కోరారు.

# భీమవరంలో పోషణ మాసం కార్యక్రమం

**సత్తుపల్లి సెప్టెంబర్ 18 ( వుదయం ప్రతినిధి)**



వేంసూరు మండల పరిధిలోని భీమవరం గ్రామపంచాయతీలో భీమవరం వన్ అంగన్వాడి కేంద్రంలో సత్తుపల్లి సిడిపిఓ బి సత్యవతి, సర్పంచ్ వంట్ల రమేష్ ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తక్కువ ఖర్చుతో పోషక విలువలు కలిగినటువంటి ఆహార పదార్థాలను తయారుచేసి ప్రదర్శించారు. సిడిపిఓ సత్యవతి మాట్లాడుతూ .. మనిషి జీవించటానికి తీసుకోవలసినటువంటి ఆహారం పోషక విలువలు కోల్పోకుండా ఉండే విధానం గురించి మరియు గర్భిణీ స్త్రీలు బాలింతలు పిల్లలు తీసుకోవలసిన ఆహారం గురించి వివరించారు. అనంతరం ఇద్దరు గర్భిణీ స్త్రీలకు సీమంతం కార్యక్రమం నిర్వహించి వారికి తగు జాగ్రత్తలు సూచనలు చేశారు. ఆరుగురు పిల్లలకు అక్షరాభ్యాసం చేయించి పోషణ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ కమల, స్కూల్ హెచ్ఎం నాగమణి, ఏఎన్ఎం నసీమా మరియు అంగన్వాడీ టీచర్లు శాంత కుమారి, రాధాకుమారి, రజిని . గ్రామ పెద్దలు తల్లులు పాల్గొన్నారు.

# మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సమావేశం

**చింతకాని.సెప్టెంబర్18(వుదయం)**



మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సమావేశం. మార్కెట్ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు అధ్యక్షతన శుక్రవారం ఉదయం రామకృష్ణాపురం , మార్కెట్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో మార్కెట్ నిర్మాణానికి సంబంధించిన అంశాలతో పాటు మార్కెట్ కమిటీకి సంబంధించిన ఆర్థిక లావాదేవీలపై పాలకవర్గ సభ్యులు చర్చించారు. అలాగే మార్కెట్‌లో ప్రస్తుతం ఉన్న పైకముకు సంబంధించిన ఆర్థిక లావాదేవీలు, ఇతర నిర్వహణ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సెక్రటరీ నామాల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు పర్సగాని తిరుపతిరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బందెల నాగార్జున్, ఎస్కే కాసిం, మేకపోతుల రేవతి, సింగు లక్ష్మి, భూక్య బాలాజీ, కే. సత్యనారాయణ గౌడ్, నర్సింశెట్టి శ్రీనివాసరావు, వడ్డెపల్లి వీర రాఘవులు, వెంకటప్పయ్య, మట్ట బాబురెడ్డి తదితరులతో పాటు మార్కెట్ కార్యాలయ సిబ్బంది నాగరాజు, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ మధిర మండల అధ్యక్షుడిగా వేల్పుల పవన్ కళ్యాణ్

**మధుర, సెప్టెంబర్ 18, వుదయం, ప్రతినిధి:**



మధిర మండల ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ ఖమ్మం జిల్లా ఇన్‌చార్జ్ కందికట్ల విజయ్ మాదిగ, మధిర నియోజకవర్గ ఇన్‌చార్జ్ కూరపాటి సునీల్ మాదిగ, ఎంఎస్పి మాజీ జిల్లా అధ్యక్షులు తూటికంటి అంజయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ మధిర ఇన్‌చార్జ్ పార్సపు ఏసుక మాదిగ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడిగా వేల్పుల పవన్ కళ్యాణ్ మాదిగ, అధికార ప్రతినిధిగా దోర్నాల ఆంజనేయులు మాదిగ, ప్రధాన కార్యదర్శిగా దర్శి నాగభూషణం మాదిగ, కార్యదర్శులుగా పుట్టా రవికుమార్ మాదిగ, గుంట పుల్లారావు మాదిగ, చౌటుపల్లి రవీందర్ కుమార్ మాదిగ, ఉపాధ్యక్షులుగా కొరివి శేఖర్ మాదిగ, కామంచి శ్రీనివాసరావు మాదిగ, కోశాధికారిగా రాయవరపు రామకృష్ణ మాదిగలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కనకపుడి శ్రీను మాదిగ, రాయవరపు దాసు మాదిగ, పల్లెపోగు స్వామి మాదిగ, ఎంఎస్పీ సీనియర్ నాయకులు ఎస్.కె. రంజాన్, ఎండి జమీర్, ఎస్కే దస్తగిరి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల డేటా కోసమే ఆర్భాటంగా జాబ్‌మేళా

**మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్**

**కోదాడ, సెప్టెంబర్ 18(వుదయం)**



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఇచ్చిన హామీని పక్కన పెట్టి, జాబ్‌మేళా పేరుతో ప్రజాధనాన్ని వృథా చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆరోపించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గతంలో 25 వేల నుంచి 3,500 ఉద్యోగాల వరకు ప్రకటనలు మారాయని, ప్రస్తుతం 3 వేల ఉద్యోగాలు అంటున్నారని, అసలు ఎన్ని ఉద్యోగాలు కల్పిస్తారో, ఏ కంపెనీలు వస్తున్నాయో స్పష్టత లేదని అన్నారు. గత ఏడాది నిర్వహించిన జాబ్‌మేళాలోనూ నిరుద్యోగులను మోసం చేశారని ఆరోపించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం డేటా సేకరించేందుకే ఈ జాబ్‌మేళా నిర్వహిస్తున్నారని విమర్శించారు. అధికార వ్యవస్థను ఉపయోగించుకుంటూ నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని మభ్యపెడుతున్నారని అన్నారు. దీనికి జిల్లా కలెక్టర్ సహకరించడం బాధాకరమన్నారు. కోదాడ నియోజకవర్గంలో సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయని, ముందుగా రైతులకు నీరు అందించి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కోరారు. రెండు నియోజకవర్గాల్లో దళిత, బహుజన విద్యార్థులకు సొంత నిధులతో ఫీజులు చెల్లించిన దాఖలాలు లేవని, ఒక్క బోరు కూడా వేయలేదని విమర్శించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో నాలుగు రోజులుగా అధికారులు ప్రజలకు అందుబాటులో లేకపోవడంపై కూడా ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.కర్ల లలితమ్మ కుటుంబాన్ని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ పరామర్శించి, వారికి న్యాయం చేయాలని మల్లయ్య యాదవ్ కోరారు.



# లచ్చన్న గూడెంలో పోషణ మాసం కార్యక్రమం

**సత్తుపల్లి సెప్టెంబర్ 18 ( వుదయం ప్రతినిధి)**

సత్తుపల్లి ప్రాజెక్ట్ పరిధిలోని వెంకటాపురం సెక్టార్ లోని లచ్చాన్న గూడెం –2 అంగన్వాడీ సెంటర్ లో పోషణ మాసం సందర్భంగా తల్లులకు మీటింగ్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో ఐసిడిఎస్ సూపర్వైజర్ వసంత రాణి మాట్లాడుతు పప్పు ధన్యములలో మంషాపూక్ర్కృతులు ఉంటాయి ఇవి శరీర నిర్మాణం కు ఉపయోగపడతాయని ఆకు కూరలు కూరగాయలు లలో విటమిన్స్ ఉంటాయని విటమినిస్ శరీర రక్షాకాలు ఇవి వ్యాధులు రాకుండా కాపాడతాయని ఏ విటమిన్ కంటి జబ్బులు రాకుండా కాపాడపడతాయని, విటమిన్స్ 2రకాలు 1.నీటిలో కరిగే విటమిన్స్ బి , సి

2.క్రొవులో కరిగే విటమినిస్ ఏ డి ఈ కే ఉంటాయని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు మొలకతినా గింజలు తినాలని గుగ్గిళ్ల వండుకొని తినాలని పిల్లలకు పెట్టాలని, సెల్ ఫోన్స్ పిల్లలకు ఇవ్వరాదని తెలిపారు . గ్రామ సర్పంచ్ చక్రధర్ ఐసిడిఎస్ సేవలు అందరూ ఉపయోగిచుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం మాముకు గ్రామ సర్పంచ్ చక్రధర్ , హెచ్ఎం కృష్ణయ్య ఏఎన్ఎం సరోజినీ , ఆశ వర్కర్ సుజాత, అంగన్వాడీ టీచర్స్ మంగతాయి, సత్యవాణి మదర్స్, పిల్లలు పాల్గొన్నారు.

# పంచాయతీ సిబ్బంది సేవలకు సత్కారం

**సిబ్బందికి సైకిళ్ల బహూకరణ**

**చర్ల , సెప్టెంబర్ 18:(వుదయం ప్రతినిధి)**



అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్న కేశవపురం గ్రామ పంచాయతీ మరో ముందడుగు వేసింది. గ్రామపంచాయతీలో విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవలందిస్తున్న సిబ్బంది కృషిని గుర్తించి వారికి సైకిళ్లను బహూకరించడంతో పాటు శాలువాలతో ఘనంగా సత్కరించారు. గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ, వీధి దీపాల ఏర్పాటు, డ్రైనేజీ సమస్యల పరిష్కారం, రహదారుల పరిశుభ్రత వంటి కార్యక్రమాలకు పంచాయతీ సిబ్బంది నిరంతరం సేవలందిస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దేందుకు సర్పంచ్ కాపుల శారద, ఉపసర్పంచ్ కూనారపు సతీష్, పంచాయతీ కార్యదర్శి శ్యామ్ కుమార్‌తో పాటు సిబ్బంది సమన్వయంతో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. సిబ్బంది సేవలను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా వారిలో మరింత ఉత్సాహం పెరుగుతుందని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పంచాయతీ పాలకవర్గం తీసుకుంటున్న చర్యలను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కేశవపురం సర్పంచ్ కాపుల శారద, ఉపసర్పంచ్ కూనారపు సతీష్, పంచాయతీ కార్యదర్శి శ్యామ్ కుమార్, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు కాపుల నాగరాజు పాల్గొన్నారు.

# నవశకం ఆధ్వర్యంలో వైద్యశిబిరాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్ సుజాత

**మధిర, సెప్టెంబర్ 18, వుదయం, ప్రతినిధి:**




మధిర పట్టణంలో నవశకం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ సుజాత ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. శిబిరంలో వైద్యులు ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఆరోగ్య సూచనలు మరియు మందులు అందించారు. ప్రజలు ఈ వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. కార్యక్రమంలో నవశకం నిర్వాహకులు, వైద్య సిబ్బంది, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# రూ.14 వేల లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన హాస్టల్ వార్డెన్

**రూ.20 వేలు డిమాండ్.. రూ.14 వేలకు ఒప్పందం**

**పక్కా ప్రణాళికతో పట్టుకున్న ఏసీబీ అధికారులు**

**చర్ల, సెప్టెంబర్ 18:(వుదయం ప్రతినిధి)**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం సత్యనారాయణపురం ఎస్టీ బాలుర హాస్టల్‌లో లంచం తీసుకుంటూ వార్డెన్ భూక్యా వాల్‌సింహ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. చర్ల సెల్ఫ్ మేనేజ్‌మెంట్ హాస్టల్ వార్డెన్‌గా విధులు నిర్వహిస్తున్న భూక్యా వాల్‌సింహ.. సత్యనారాయణపురం ఎస్టీ బాలుర హాస్టల్‌కు ఇన్‌చార్జిగా కూడా బాధ్యతలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

సత్యనారాయణపురం హాస్టల్‌లో పనిచేస్తున్న వంట మనిషి ఆరు రోజుల సెలవు జీతం చేయడానికి వార్డెన్ రూ.20 వేల లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. లంచం ఇవ్వడం ఇష్టం లేక బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో అధికారులు స్పందించి దర్యాప్తు చేపట్టారు. అనంతరం వార్డెన్ రూ.14 వేలు తీసుకునేందుకు అంగీకరించినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. ఏసీబీ అధికారుల సూచనల మేరకు బాధితుడు లంచం మొత్తాన్ని వార్డెన్‌కు అందజేస్తుండగా, ముందస్తు ప్రణాళిక ప్రకారం అధికారులు దాడి చేసి భూక్యా వాల్‌సింహను పట్టుకున్నారు. రసాయన పరీక్షలో వార్డెన్ రెండు చేతులు, ఆయన ధరించిన చొక్కాపై లంచం నగదుకు సంబంధించిన రసాయన ఆనవాళ్లు కనిపించి గులాబీ రంగులోకి మారినట్లు ఏసీబీ డీఎస్పీ వై. రమేష్ తెలిపారు. అనంతరం ఆయన ధరించిన చొక్కాను అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.

**మారుమూల ప్రాంతాలపై ఏసీబీ నిఘా**

మారుమూల ప్రాంతాల నుంచి కూడా ఏసీబీకి ఫిర్యాదులు అందుతున్నాయని డీఎస్పీ వై. రమేష్ తెలిపారు. ఇటీవల చర్లతో పాటు గుండాల, ఆళ్లపల్లి, కాచినపల్లి తదితర ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు సోదాలు, తనిఖీలు నిర్వహించినట్లు చెప్పారు. లంచం డిమాండ్ లేదా అవినీతికి సంబంధించిన సమస్యలు ఎదురైతే ప్రజలు భయపడకుండా ఏసీబీని ఆశ్రయించాలని ఆయన సూచించారు. ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచుతామని, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అవినీతి, లంచాలపై ఫిర్యాదు చేసేందుకు ఏసీబీ టోల్‌ఫ్రీ నంబర్ 1064ను సంప్రదించవచ్చని, 9154388981 నంబర్ కూడా అందుబాటులో ఉంటుందని డీఎస్పీ వై. రమేష్ తెలిపారు.

# నారాయణగూడెంలో సెప్టెంబర్ 20న ఉచిత మెగా హెల్త్ క్యాంప్

**సర్పంచ్ కాంపాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహణ**

**మునగాల, సెప్టెంబర్ 18 (వుదయం):-**



మునగాల మండలం నారాయణగూడెం గ్రామంలో ఈనెల 20వ తేదీ ఆదివారం ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించనున్నట్లు గ్రామ సర్పంచ్ కాంపాటి వెంకటేశ్వర్లు తెలిపారు. తన ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించే ఈ వైద్య శిబిరంలో ప్రముఖ వైద్యుడు డాక్టర్ రామయ్య పాల్గొని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వైద్య శిబిరం కొనసాగుతుందని తెలిపారు. శిబిరంలో ప్రజలకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్య సమస్యలపై వైద్యుల సూచనలు, సలహాలు అందించనున్నట్లు పేర్కొన్నారు. నారాయణగూడెం గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కాంపాటి వెంకటేశ్వర్లు కోరారు. ఆరోగ్య సమస్యలు ఉన్నవారు, అవసరమైన వైద్య పరీక్షలు చేయించుకోవాలనుకునే వారు తప్పనిసరిగా శిబిరానికి హాజరై వైద్య సేవలు పొందాలని సూచించారు.

# యన్నం యూత్ ఆధ్వర్యంలో అన్నదానం ప్రారంభించిన చైర్పర్సన్ సామేని సుజాత



**మధిర, సెప్టెంబర్,18, వుదయం , ప్రతినిధి:**

వినాయక చవితి వేడుకల సందర్భంగా మధిర మున్సిపాలిటీ పరిధిలోని జిలుగుమాడు గ్రామంలో యన్నం యూత్ ఆధ్వర్యంలో,వార్డు కౌన్సిలర్ యన్నం కోటేశ్వరరావు రజినీ, నేతృత్వంలో శుక్రవారం మహా అన్నదాన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత రామనాథం,టౌన్ సీఐ రమేష్ మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ముఖ్య అతిథులుగా విచ్చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ముఖ్య అతిథులకు ప్రత్యేక పూజలు నిర్వహించి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారంతా తీర్థ ప్రసాదాలు స్వీకరించి గణపతి కృపకు పాత్రులయ్యారు.ఈ కార్యక్రమంలో డెవలప్మెంట్ కమిటీ సభ్యులు వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సూరంశెట్టి కిషోర్, వైస్ చైర్మన్ కోన ధని కుమార్, మండల ప్రెసిడెంట్ పారుపల్లి విజయ్, టౌన్ ప్రెసిడెంట్ తలుపుల వెంకటేశ్వర్లు,ఒకటో వార్డ్ కౌన్సిలర్ దోర్నాల శిరీష వెంకట రవి, సూర్యదేవర కోటేశ్వరరావు, కర్నాటి రామారావు తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మెగా ఉద్యోగ మేళాకు పటిష్ట పోలీసు బందోబస్తు

- బందోబస్తు విధులకు 600 మంది పోలీస్
- ఉద్యోగ మేళా కు హాజరైయ్యే యువతకు పూర్తి రక్షణ కల్పిస్తాం
- వాహనాలు నిలుపుకోవడానికి 8 పార్కింగ్ ప్రదేశాలు
- 5 రిజిస్ట్రేషన్ కేంద్రాలు
- మేళా ప్రాంగణంలో పోలీస్ హెల్ప్ డెస్క్ లు
- కోదాడ పట్టణంలో సాధారణ ట్రాఫిక్ ఆంక్షలు
- ఖమ్మం క్రాస్ రోడ్ నుండి వాహనాలకు అనుమతి లేదు
- ఉద్యోగ మేళా కు వచ్చే వాహనాలు జాతీయ రహదారిపై దుర్గాపుర్ క్రాస్ రోడ్డు నుండి ప్రాంగణానికి రావొచ్చు : ఎస్పీ నరసింహా ఐపీఎస్



**కోదాడ సెప్టెంబర్ 18(వుదయం)**

ఈ నెల 19వ తేదీన కోదాడ పట్టణంలోని సెయింట్ జోసెఫ్ సిసిఆర్ కాన్వెంట్ విద్యాలయంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా ఉద్యోగ మేళాకు పోలీస్ శాఖ తరఫున పటిష్టమైన భద్రతా బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహా ఐపీఎస్ గారు తెలిపారు. ఈ సందర్భంగా ఈరోజు భద్రతా ఏర్పాట్లను ఎస్పి గారు పరిశీలించారు. వాహనాల మార్గాలను, పార్కింగ్ స్థలాలను, ఉద్యోగ మేళా ప్రాంగణాన్ని పరిశీలించారు. పటిష్ట భద్రత ఏర్పాట్లు పూర్తి చేశాము, 600 మంది పోలీసులు బందోబస్తు విధులు నిర్వహిస్తారు అన్నారు. ఉద్యోగ మేళాకు పెద్ద సంఖ్యలో నిరుద్యోగ యువతీ యువకులు హాజరయ్యే అవకాశం ఉన్నందున, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూర్తి రక్షణ కల్పించేలా ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. బందోబస్తు విధుల్లో సూర్యాపేట, నల్గొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలకు చెందిన సుమారు 600 మంది పోలీస్ సిబ్బంది పాల్గొంటారని చెప్పారు. బందోబస్తులో ఒక ఎస్పీ, ఒక అదనపు ఎస్పీ, ఆరుగురు డీఎస్పీలు, 15 మంది సీఐలు, 45 మంది ఎస్ఐలు సహా 600 మంది పోలీస్ సిబ్బంది కలిసి విధులు నిర్వహిస్తారని తెలిపారు. పోలీస్ ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు బందోబస్తు, ట్రాఫిక్, పార్కింగ్ ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తారని పేర్కొన్నారు. ఉద్యోగ మేళా కున్ హాజరయ్యే వారి వాహనాల కోసం 8 ప్రత్యేక పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేయడం జరిగింది అభ్యర్థులు వేచి ఉండడానికి 5 రిజిస్ట్రేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ప్రాంగణంలో పోలీస్ హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేశాము అన్నారు. సాధారణ ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు.. ఉద్యోగ మేళా కారణంగా కోదాడ పట్టణంలోని సాధారణ పౌరుల దినచర్యకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టినట్లు ఎస్పీ తెలిపారు. పట్టణ ప్రజలు తమ సాధారణ కార్యక్రమాలను యథావిధిగా నిర్వహించుకోవచ్చని చెప్పారు. ఉద్యోగ మేళాకు వచ్చే యువతీ యువకులు పోలీస్ సిబ్బంది సూచనలను పాటించి, ట్రాఫిక్ నియంత్రణకు సహకరించాలని ఎస్పీ కోరారు. ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకునేందుకు యువత ఎలాంటి ఆందోళనకు గురికాకుండా మేళాకు హాజరు కావాలని, వారి భద్రతకు పోలీస్ శాఖ పూర్తి రక్షణ కల్పిస్తుందని ఎస్పీ నరసింహా ఐపీఎస్ గారు స్పష్టం చేశారు.

**వాహనాల పార్కింగ్ ప్రదేశాలు :** బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ వద్ద, లక్ష్మి టీవీఎస్ స్పేర్ పార్ట్స్ షాప్ ప్రక్కన, శ్రీ చైతన్య టెక్నో స్కూల్ నందు, ఆర్డీవో ఆఫీస్ వెనకాల జయ స్కూల్ నందు, న్యూ విజన్ స్కూల్, శ్రీ చైతన్య స్కూల్, డేగ బాబు ఫంక్షన్ హాల్, రంగారావు ఫంక్షన్ హాల్.

సీసీ కెమెరాలతో నిరం... మేళా ప్రాంగణంలో భద్రత... కెమెరాలు ఎర్పాటు చేసి క... సెంటర్ కు అనుసందానం... క్షణ చేయడం జరుగుతుంది. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ మెగా ఉద్యోగ మేళాను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలి. తమ అర్హతలకు అనుగుణంగా అందుబాటులో ఉన్న ఉద్యోగ అవకాశాలను వినియోగించుకుని తమ భవిష్యత్తుకు మంచి పునాది వేసుకోవాలి. మీ భద్రత కోసం పోలీస్ శాఖ అన్ని విధాలా సిద్ధంగా ఉంది. మీరు ఉద్యోగ మేళాకు ధైర్యంగా రండి... పోలీస్ శాఖ మీకు అండగా ఉంటుంది. విధులు నిర్వహణ పై సిబ్బంది బ్రీఫింగ్.... ఉద్యోగ మేళా లో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, కేటాయించిన విధులు విజయవంతంగా పూర్తి చేయాలని అన్నారు. వచ్చే అభ్యరులకు మార నిరేష

# బుల్లెట్ ట్రైన్ సాధనకు పెరిక కుల సంఘాల అండ

- సూర్యాపేట బంద్ ను విజయవంతం చేసిన పెరిక కుల సంఘ నాయకులు
- బైక్ ర్యాలీకి నాయకత్వం వహించిన జిల్లా అధ్యక్షులు బందు శ్రీధర్ బాబు

**సూర్యాపేట, సెప్టెంబర్ 18 వుదయం ప్రతినిధి**



సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ సాధన ఉద్యమంలో పెరిక కుల సంఘం కీలక పాత్ర పోషించింది. అఖిలపక్షం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన సూర్యాపేట బంద్ ను విజయవంతం చేయడంలో సూర్యాపేట జిల్లా పెరిక కుల సంఘం అధ్యక్షులు బందు శ్రీధర్ బాబు ముందుండి నడిపించారు. సూర్యాపేట మీదుగా ప్రతిపాదించిన బుల్లెట్ ట్రైన్ పాత అలైన్‌మెంట్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ మార్చవద్దని, యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ జరిగిన బంద్ కు జిల్లా, పట్టణ పెరిక సంఘాలు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. ప్రముఖ వైద్యులు కౌన్సిలర్దా . రామ్మూర్తి యాదవ్, ఆనంతుల మధు జిల్లా అధ్యక్షులు బందు శ్రీధర్ బాబు, పట్టణ అధ్యక్షులు పత్తిపాక వేణుధర్ ఆధ్వర్యంలో పెరిక సంఘం నాయకులు భారీగా పాల్గొన్నారు. ఆటోనగర్, ట్రాక్టర్స్ మెకానిక్ అసోసియేషన్ అధ్యక్షులు, జిల్లా నాయకులు రామ్దేని ఆదినారాయణ, పట్టణ అసోసియేట్ అధ్యక్షులు యర్రంశెట్టి రామలింగయ్య తో కలిసి జిల్లా అధ్యక్షులు బందు శ్రీధర్ బాబు జిల్లా కేంద్రంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి, వ్యాపార వర్గాలను బంద్ కు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బందు శ్రీధర్ బాబు మాట్లాడుతూ... "సూర్యాపేట మీదుగా బుల్లెట్ ట్రైన్ కు ప్రతిపాదించిన పాత అలైన్‌మెంట్‌ను మార్చడం సరికాదు. అదే మార్గాన్ని కొనసాగించాలి. సూర్యాపేట మీదుగా బుల్లెట్ ట్రైన్ వస్తే హైదరాబాద్ – విజయవాడ – అమరావతి మధ్య సూర్యాపేట కేంద్రంగా అభివృద్ధి చెందుతుంది. రవాణా సౌకర్యంతో పాటు అన్ని వర్గాలకు మేలు జరుగుతుంది. సూర్యాపేట ప్రయోజనాల కోసం భవిష్యత్ లో జరిగే ప్రతి ఉద్యమంలో పెరిక కుల సంఘం ముందుంటుంది" అని బందు శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పెరిక కుల సంఘం నాయకులు, కార్యవర్గ సభ్యులు, అఖిలపక్ష నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రూ.18 వేల కనీస వేతనం కోసం ఆశాల చలో అసెంబ్లీ

**అనుమతి కోరినా పట్టించుకోలేదు.. మహిళలపై పోలీసుల దౌర్జన్యం ఆశాలపై మగ పోలీసులు విచక్షణారహితంగా దాడి చేశారంటూ BRTU ఆగ్రహం**

**ముషీరాబాద్, సెప్టెంబర్ 11 (వుదయం):**

కనీస వేతనం రూ.18 వేలకు పెంచాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆశా వర్కర్లు చేపట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమం ఉద్రిక్తంగా మారింది. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వేలాదిగా తరలివచ్చిన ఆశా వర్కర్లు సుందరయ్య విజ్ఞాన కేంద్రం నుంచి ఇందిరాపార్క్ వరకు ప్రజాస్వామ్య పద్ధతిలో ర్యాలీ నిర్వహించేందుకు ముందుగానే పోలీసులకు అనుమతి కోరుతూ వినతిపత్రం ఇచ్చినప్పటికీ పట్టించుకోలేదని BRTU నాయకులు ఆరోపించారు.

అయితే ఇదే సమయంలో CITU, కొన్ని BC సంఘాలకు ధర్నాలకు అనుమతి ఇచ్చి, BRS-BRTU అనుబంధ సంఘాల కార్యక్రమాల పట్ల ప్రభుత్వం వివక్ష చూపుతోందని BRTU రాష్ట్ర అధ్యక్షుడు G. రాంబాబు యాదవ్ మండిపడ్డారు. "హామీలు అమలు చేయాలి.. లేదంటే రేవంత్‌రెడ్డి గద్దె దిగాలి" అంటూ ఆశా వర్కర్లు పెద్దఎత్తున నినాదాలు చేస్తూ అసెంబ్లీ ముట్టడికి కదిలారు.

ఈ క్రమంలో పోలీసులు ఆశా వర్కర్లను అడ్డుకుని అరెస్టులు చేయడంపై తీవ్ర నిరసన వ్యక్తమైంది. మహిళా కార్యకర్తలని కూడా చూడకుండా కొందరు పురుష పోలీసులు దురుసుగా వ్యవహరించారని, ఇష్టారీతిన దుర్భాషలాడుతూ ఎక్కడపడితే అక్కడ పట్టుకుని అరెస్టు చేశారని BRTU నేతలు ఆరోపించారు. పోలీసుల తోపులాటలో పలువురు మహిళలకు గాయాలయ్యాయని, కొందరి దుస్తులు చిరిగిపోయాయని తెలిపారు.పోలీసుల చర్యలతో ఆశాల రాష్ట్ర అధ్యక్షురాలు R. సంతోష, సిద్ధిపేట జిల్లా అధ్యక్షురాలు లక్ష్మి సొమ్మసిల్లి పడిపోయారని నాయకులు పేర్కొన్నారు. మహిళలపై ఇలాంటి వ్యవహారం గతంలో ఎన్నడూ చూడలేదని రాంబాబు యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వేలాదిగా అరెస్టు చేసిన ఆశా వర్కర్లను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా రాంబాబు యాదవ్ మాట్లాడుతూ..

ఆశా వర్కర్లు ఏళ్లుగా తమ న్యాయమైన డిమాండ్ల కోసం పోరాడుతున్నారని, కనీస వేతనం రూ.18 వేలు చెల్లించడంతో పాటు ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళా కార్మికులపై పోలీసుల దౌర్జన్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.కార్యక్రమంలో మాజీ ఎంపీ వినోద్ కుమార్, BRTU రాష్ట్ర అధ్యక్షుడు G. రాంబాబు యాదవ్, ఆశాల రాష్ట్ర అధ్యక్షురాలు R. సంతోష్, P. నారాయణ, V. మారయ్య, వాణి, యాదమ్మ, మంజుల, శైలజ, సమత, స్వరూప, రేణుక, మహేష్ దేశ్‌పాక్, నర్సింగం, రమేష్, సాయి, నగేష్, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ...పేటలో మారుతి సుజుకి న్యూ ఏజ్ లెనో ఘనంగా ప్రారంభం




...ం ప్రతినిధి): ... వన్ నెక్సా మారుతి ... సుజుకి న్యూ ఏజ్ ... రు. ఏఐసీసీ సభ్యులు ... జం డెవలప్‌మెంట్ ... ముఖ్య అతిథులుగా ... విష్కరించారు. ఈ ... రుతి నుండి వచ్చిన ... సిస్టంతో పాటు 6 ... మెరుగ్గా ఉన్నాయి. ... ద్వారా 20 కిలోమీటర్ల మైలేజ్ ఇస్తుంది. మధ్యతరగతి ప్రజలకు అందుబాటు ధరలో ఆధునిక సౌకర్యాలతో ఉన్న ఈ కారు ప్రజల మన్ననలు పొందుతుంది.

పవన్ మోటార్స్ వారు ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, జిల్లా కాంగ్రెస్ నాయకులు మోరిశెట్టి లక్ష్మీది, కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, పిల్లల రమేష్ నాయుడు, అరవింద్ రెడ్డి, వద్దాసు దేవేందర్, ధర్మా నాయక్, రవీందర్ వైస్ ప్రెసిడెంట్, జానీ పాషా షోరూం మేనేజర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇచ్చే బాధ్యతను మంత్రి కోమటిరెడ్డి తీసుకోవాలి



- ఎమ్మెల్సీ, సిపిఐ జిల్లా కార్యదర్శి నెలికంటి సత్యం
- ఇంటి స్థలాలు వచ్చేవరకు జర్నలిస్టులకు మద్దతు
- బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి

**నల్లగొండ, జిల్లా వుదయం వార్త ప్రతినిధి సెప్టెంబర్ 18:**

నల్లగొండ పట్టణ కేంద్రంలో కలెక్టరేట్ వద్ద నేడు చేపట్టిన రెండు రోజుల నిరాహార దీక్షలో భాగంగా మొదటి రోజులో చాలా మద్దతు తెలియజేసిన రాజకీయ నాయకులకు మాట్లాడుతూ.. 30 ఏళ్లుగా ఇంటి స్థలం పొందక ఇబ్బందులు ఎదుర్కొంటున్న జర్నలిస్టులకు తక్షణమే ఇంటి స్థలమిచ్చే బాధ్యతను జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం డిమాండ్ చేశారు. నల్లగొండలో జర్నలిస్టులకు ఇంటి స్థలాల కోసం టి యూడబ్ల్యూజే (ఐజేయు ) నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రెండు రోజుల రిలే నిరాహార దీక్షలను శుక్రవారం నాడు కలెక్టరేట్ ఎదుట ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటూనే తమ కుటుంబంలో బాధలు ఉన్నప్పటికిని, కుటుంబ సభ్యులకి అనారోగ్యం ఉన్నప్పటికిని బయటికి చెప్పుకోకుండా ఈరోజు ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతుంటారని అన్నారు. అలాంటి జర్నలిస్టులకు నల్లగొండలో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వంతోపాటు, కాంగ్రెస్ ప్రభుత్వం ఇంటి స్థలాలు ఇవ్వడానికి ఏమి ఇబ్బంది ఉందని ప్రశ్నించారు. హైదరాబాద్ వంటి నగరంలో కోట్ల రూపాయల విలువైన భూములతో పాటు, నల్లగొండలో విలువైన స్థలాలు ఇండ్లు క్రమబద్ధీకరణ పేరుతో అడ్డికి పావుశేరు అన్న విధంగా కట్టబెడుతున్న ప్రభుత్వం జర్నలిస్టులకు 200 గజాల నుంచి 300 గజాల ఇంటి స్థలాలు ఇస్తే నష్టం ఏమీ ఉంటుందని అన్నారు. 30 సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా మంత్రిగా నల్లగొండ నియోజకవర్గం నుంచి ఉన్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్లగొండలో జర్నలిస్టులకు నల్లగొండలో ఇంటి స్థలం ఇవ్వడంలో నిర్లక్ష్యం చేయడం బాధాకరమన్నారు. నల్లగొండలో జర్నలిస్టు చేసిన పోరాటానికి భారత కమ్యూనిస్టు పార్టీ అండగా ఉంటుందని, పోరాటం సఫలీకృతం కావాలని ఆకాంక్షించారు. నల్లగొండలో జర్నలిస్టులకుఇంటి స్థలం లేని విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి, తీసుకెళ్తానన్నారు. గతంలో శాసనమండలిలో జర్నలిస్టుల సమస్యలపై ప్రస్తావించాలని, రాబోయే శాసన మండలి సమావేశాల్లో కూడా ఓసారి ప్రత్యేకంగా నల్లగొండ జర్నలిస్టుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తారని హామీ ఇచ్చారు.

జర్నలిస్టుల కోసం మంత్రి కార్యాలయం ముట్టడిస్తా : నాగం

నల్లగొండలో జర్నలిస్టులకు ఇంటి స్థలం ఇవ్వకుండా సంవత్సరాల తరబడినిర్లక్ష్యం చేస్తున్నందుకు నిరసన గా జర్నలిస్టుల పక్షాన పోరాటం నిర్వహిస్తామని బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగము వర్షిత్ రెడ్డి తెలిపారు. జర్నలిస్టుల తొలిరోజు దీక్షలకు మద్దతు పలికిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులో తరపున మంత్రికోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. గత ప్రభుత్వంతోపాటు ప్రస్తుత ప్రభుత్వం జర్నలిస్టులకు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టడం సమంజసం కాదన్నారు. యూనియన్ రాష్ట్ర నాయకులు పి. ప్రభాకర్ రెడ్డి, యూసుఫ్ బాబు పాల్గొని మాట్లాడారు.ఈ దీక్షలకు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగిశ్రవణ్ కుమార్, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి.సలీం, న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్. నల్లగొండ పార్లమెంటు టిడిపి కన్వీనర్ కసిరెడ్డి శేఖర్ రెడ్డి, 36 డివిజన్ గంట్ల అంత రెడ్డి,నాయకులు తేలు అన్న రవి, బిజెపి నాయకులు పాలకూరి రవి సంఘీభావం తెలియజేశారు. ఈ దీక్షలో పాల్గొన్న జర్నలిస్టులు జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి ప్రధాన కార్యదర్శి పులిమామిడి మహేందర్ రెడ్డి నాయకులు జక్కల పరమేష్ ఎస్ కే సలీం దోటి శ్రీనివాస్ జిల్లా యాదయ్య అశ్వక్ మదనాచారి కత్తుల యాదగిరి,వంగల శ్రీనివాస్ రెడ్డి చింత యాదగిరి,సయ్యద్, తెలగమల్ల దశరథ, బుంగ సతీష్, దేవరకొండ యాదగిరి, రామకృష్ణ విజయ్ శీను బిక్షమయ్య రమేష్ తదితరులు దీక్షలో పాల్గొన్నారు.

భవాని శంకర్ యూత్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ చేపట్టారు. కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదం స్వీకరించారు. కౌన్సిలర్ తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్, కోడి సుష్మ వెంకన్న తదితరులు పాల్గొన్నారు. మహిళలు, చిన్నారులు, యువతతో పాటు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.



# సబ్ స్టేషన్ ముట్టడి విద్యుత్ కోతలను నిరసిస్తూ రైతుల ఆందోళన

**చిలుకూరు సెప్టెంబర్ 18: ( వుదయం )**

మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ ను శుక్రవారం రైతులు ముట్టడించారు, పలు గ్రామాల్లోని రైతుల పంటలకు విద్యుత్తు కోతలతో వరి పంటలు పూర్తిగా ఎండిపోతున్నాయని విద్యుత్ కోతలపై రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం వ్యవసాయానికి 24 గంటలు కరెంటు ఇచ్చిందని ఇప్పుడు ఎందుకు ఇవ్వడం లేదంటూ కాంగ్రెస్ సర్కార్ తీరుపై రైతులు మండిపడ్డారు, అదేవిధంగా హుజూర్నగర్,కోదాడ నిర్బంధం చేశారు. 24 గంటల కరెంటు ఇస్తానని కనీసం 12 గంటలు కూడా కరెంటు రావట్లేదని రైతులు మండిపడ్డారు. హుజూర్నగర్ కోదాడ హైవేపై వెహికల్ బార్లు తీరాయి. పోలీసులు అక్కడికి వచ్చి రైతులతో, కరెంటు అధికారులతో మాట్లాడి రాస్తారోకో విరమింపచేశారు. గత రెండు మూడు రోజుల సంధి 12 గంటల కరెంటు ఇస్తున్నానని చెప్పి కనీసం 8 గంటలు కూడా రావట్లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై వివరణ కోరగా అధికారులు రెండు మూడు రోజుల్లో కొండాపురం సబ్ స్టేషన్ ఓపెనింగ్ చేస్తామన్నారు. కొండాపురం లీడర్ కు, కొండాపురం సబ్ స్టేషన్ నుండి ఇస్తామని చెప్పినారు. తదుపరి ఆర్ సి నగర్, పాలన్నారం ఈ రెండు ఫీడర్లు చిలుకూరు సబ్స్టేషన్ నుండి నడుస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు రైతులు, కొండాపురం రైతులు, ఆర్ సి నగర్ ఫీడర్ రైతులు పాల్గొనడం జరిగింది.

# మచ్చుపేటలో ఘనంగా అక్షరాభ్యాసం

**ముత్తారం సెప్టెంబర్ 18(వుదయం ప్రతినిధి):**



పోషణ మాసం సందర్భంగా ముత్తారం మండలం మచ్చుపేట గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.చిన్నారుల్లో విద్యపై ఆసక్తి పెంపొందించడంతో పాటు ఆరోగ్యం,పోషణ,సమగ్ర అభివృద్ధిపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామ సర్పంచ్ చిలువేరి జ్యోతి–లక్ష్మణ్, ఉపసర్పంచ్ దొంతుల రాకేష్ ముఖ్య అతిథులుగా హాజరై చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు.విద్య చిన్నారుల భవిష్యత్తుకు బలమైన పునాదిగా నిలుస్తుందని, అంగన్వాడీ కేంద్రాలు పిల్లల ప్రాథమిక విద్యాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని వారు పేర్కొన్నారు.పోషణ మాసంలో భాగంగా గర్భిణీలు,బాలింతలు,చిన్నారులకు పోషకాహారం,ఆరోగ్య సంరక్షణ,పరిశుభ్రత అంశాలపై అవగాహన కల్పించారు.పిల్లలకు నాణ్యమైన పోషకాహారంతో పాటు విద్యను అందించడం ద్వారా వారి శారీరక,మానసిక వికాసానికి తోడ్పడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ కళావతి,ఏఎన్ఎం పుష్పలత,ఏఎల్ఎస్ఎంసీ కమిటీ సభ్యురాలు బాణాల కవిత,అంగన్వాడీ ఆయా మల్లమ్మ,గర్భిణీలు,బాలింతలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన పంచాయితీ వేదాంతపురంలో కేసీఆర్ చిత్రపటానికి ఘనంగా పాలాభిషేక వేడుకలు



**అశ్వారావుపేట, సెప్టెంబర్ 18, (వుదయం ప్రతినిధి)**

అశ్వారావుపేట మండలంలోని వేదాంతపురం గ్రామంలో గిరిజనులకు రిజర్వేషన్ ఆరు శాతం నుంచి పది శాతం పెంచి నాలుగు సంవత్సరాలు అయిన సందర్భంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, గిరిజన బాంధవుడు కేసీఆర్ చిత్రపటానికి బీఆర్ఎస్ నాయకులు కాసాని చంద్రమోహన్ పద్మ , భూక్యా ప్రసాద్, ఉదయ జ్యోతి , జుజ్జూరపు శ్రీరామమూర్తి ల ఆధ్వర్యంలో కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేక వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాసాని పద్మ ,14 వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ ఉదయ్ జ్యోతి, వగ్గిల పూజ ,మాజీ సర్పంచ్ సోమిని శివ శంకర్ ప్రసాద్ మాట్లాడుతూ గిరిజనులకు రిజర్వేషన్ ను 6 శాతం నుండి 10 శాతానికి పెంచడం గిరిజన బిడ్డల భవిష్యత్తు కోసం కెసిఆర్ తీసుకున్న నిర్ణయం చరిత్రలో నిలిచిపోతుందని, గిరిజనులకు విద్య, ఉద్యోగాల్లో ఎంతో మేలు జరిగిందని ,కెసిఆర్ గిరిజనులకు ఇచ్చిన రిజర్వేషన్ వల్ల గిరిజన ఆడబిడ్డలు ఎంతో లాభపడ్డారని, కెసిఆర్ ను గిరిజనులు ఎప్పటికీ మర్చిపోరని ,గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా కెసిఆర్ గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ ఇచ్చి ఆదివాసీల గుండెల్లో దేవుడిగా నిలిచారని, రిజర్వేషన్ పెంపుతో మా గిరిజన యువతకు ఉద్యోగ అవకాశాలు పెరిగాయని, అలాగే పోడు భూములకు పట్టాలు కల్పించి గిరి వికాస్ పథకం ద్వారా పొలాలకు బోర్లు, పల్లెలకు ఉచిత కరెంటు ఇచ్చారని హర్షం వ్యక్తం చేశారు.మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తేనే గిరిజనులకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట బీఆర్ఎస్ మండల నాయకులు కాసాని పద్మ–చంద్రమోహన్, కౌన్సిలర్ డాక్టర్ ఉదయజ్యోతి–డాక్టర్ ప్రసాద్, ఓగ్గిలా పూజా, సోమిన శివ శంకర్ ప్రసాద్, సత్యవరపు సంపూర్ణ, జూజ్జురపు శ్రీరామ్ మూర్తి, గుడవర్తి వెంకటేశ్వర రావు, జక్కుల రాంబాబు,మోటూరి మోహన్, జుజ్జారపు రాంబాబు, కునసోతు నవీన్,ఆరెపల్లి గోవిందం, శెట్టిపల్లి రఘురాం, తగరం జగన్నాథం, నార్లపాటి చిన్నబ్బాయి, జీవన్,మిద్దిన కొండయ్య, గిరిజన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డ్ మెంబర్లు, మహిళలు పాల్గొన్నారు.

# కథలాపూర్ మండలంలో జిల్లా కలెక్టర్ విస్తృత పర్యటన

- పలు నిర్మాణ భవనాలు జిల్లా పరిషత్ పాఠశాల ఆకస్మిక తనిఖీ
- విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేసిన జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్

**కోరుట్ల సెప్టెంబర్ 18 (వుదయం ప్రతినిధి)**



కథలాపూర్ మండలం ఇప్పపెల్లి సిరికొండ గ్రామాల్లోని నిర్మాణంలో ఉన్న వివో భవనాలను అంగన్వాడీ భవనాన్ని ప్రాథమిక పాఠశాల కిచెన్ షెడ్ జిల్లా పరిషత్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ ఇప్పపెల్లి గ్రామంలోని వీవో భవనాన్ని ప్రాథమిక పాఠశాల లోని కిచెన్ షెడ్ నిర్మాణ పనులను పరిశీలించి నాణ్యతతో నెల రోజుల్లో పనులు పూర్తి చేసి వాడుకలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా అంగన్వాడీ ప్రాథమిక పాఠశాలను పరిశీలించి అంగన్వాడీ పిల్లలతో ఏ బి సి డి లు 1 2 3 లు చదివించారు పిల్లలు చురుకుగా ఉత్సాహంగా అడిగిన వెంటనే తడబడకుండా ఏ బి సి డి లు, 1 2 3 లు చెప్తుంటే పిల్లలను ఉపాధ్యాయురాలును అభినందించారు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు పాఠశాల ఆవరణంలో పిచ్చి మొక్కలు తొలగించి శానిటేషన్ చేయించాలని సూచించారు ముఖ్యంగా పాఠశాల ఉపాధ్యాయులు సమయపాలన తప్పకుండా పాటించాలని ఆదేశించారు అనంతరం సిరికొండ గ్రామంలోని నిర్మాణంలో ఉన్న వివో భవనం అంగన్వాడీ కేంద్రం భవనాన్ని పరిశీలించారు. పనులను వేగవంతంగా నాణ్యతతో పూర్తి చేయాలని పనులలో జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలన్నారు అనంతరం జిల్లా పరిషత్

పాఠశాలను సందర్శించి విద్యార్థుల స్థితిగతులను వారికి కల్పిస్తున్న వసతులను అడిగి తెలుసుకున్నారు అదే విధంగా విద్యా ప్రమాణాలు మౌలిక సదుపాయాల తీరును పరిశీలించారు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు ప్రతి క్లాస్ రూమ్ లో ఎంతమంది విద్యార్థులు ఉన్నారని ఆరా తీశారు పాఠశాలలోని ప్రతీ విద్యార్థి పై ప్రత్యేక దృష్టి సారించాలని సర్కారు బడుల్లో క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు పని చేస్తున్నారని భావి తరాలకు అవసరమైన విద్యా బోధన చేయడం జరుగుతున్నదని తెలిపారు విద్యార్థులతో ముఖాముఖి సంభాషణ జరిపి వారి బోధన స్థితిగతులను ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు తరగతుల నిర్వహణ పారిశుద్ధ్య సౌకర్యాలు వంటి అంశాలను పరిశీలించారు అదేవిధంగా పాఠశాల ఆవరణలో పెంచుతున్న కూరగాయల చెట్లను పరిశీలించి ఉపాధ్యాయులను అభినందించారు అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేసి విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా / లేదా అనే విషయాన్ని పిల్లలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు

విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని భోజన తయారీ విషయంలో నాణ్యతా ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు అదేవిధంగా ఒప్పంద నిర్వాహకుడితో మాట్లాడి నాణ్యతతో కూడిన సరుకులు అందించాలని తెలిపారు పాఠశాల తరగతి గదులలో పరిసరాల పరిశుభ్రతను పాటించాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు పాఠశాల ఆవరణంలో పిచ్చి మొక్కలు తొలగించి శానిటేషన్ చేయించాలని సూచించారు ముఖ్యంగా పాఠశాల ఉపాధ్యాయులు సమయపాలన తప్పకుండా పాటించాలని ఆదేశించారు మధ్యాహ్నం భోజనం పట్ల అసహనం వ్యక్తం చేస్తూ రుచికరంగా వండేలా చర్యలు తీసుకోవాలని డిఈవో ను హెచ్చరించారు ఈ పరిశీలనలో కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి డిఈఓ కె రాము తహసీల్దార్ ఎంపిడివో ఏఈ స్థానిక ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు చదువుపై ఏకాగ్రత సాధించేందుకు అల్పాహార కార్యక్రమం దోహదం

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
- హరే రామ హరే కృష్ణ ట్రస్ట్ సమన్వయంతో విద్యార్థులకు అల్పాహారం
- విద్యార్థులతో కలిసి అల్పాహారం తీసుకున్న జిల్లా కలెక్టర్
- కమాన్‌పూర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి,(కమాన్‌పూర్) సెప్టెంబర్ 18 (వుదయం ప్రతినిధి)**

విద్యార్థులు ఆరోగ్యంగా ఉండటంతో పాటు చదువుపై మరింత ఏకాగ్రత సాధించేందుకు పాఠశాలల్లో నిర్వహిస్తున్న అల్పాహార కార్యక్రమం దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శుక్రవారం కమాన్‌పూర్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న అల్పాహార కార్యక్రమాన్ని పరిశీలించి, విద్యార్థులతో కలిసి అల్పాహారం తీసుకున్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి అల్పాహారం నాణ్యత, రుచి, పరిమాణంపై వారి అభిప్రాయాలను నేరుగా తెలుసుకున్నారు. విద్యార్థుల ఏకాగ్రతకు అల్పాహారం దోహదం ఉదయం పాఠశాలకు వచ్చే విద్యార్థులు అల్పాహారం తీసుకోవడం వల్ల ఆకలి సమస్య లేకుండా చదువుపై ఎక్కువగా దృష్టి కేంద్రీకరించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.పోషకాహారం అందించడం ద్వారా విద్యార్థుల ఆరోగ్యం, అభ్యసన సామర్థ్యాన్ని మెరుగుపరిచేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రతిరోజూ విద్యార్థులకు అల్పాహారంతో పాటు పాలు, రాగిజావ అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు అందించే అల్పాహారం నాణ్యత విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని, కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రతిరోజూ అందిస్తున్న అల్పాహారం ఎలా ఉంది, రుచిగా ఉంటుందా, పాలు లేదా రాగిజావ అందుతున్నాయా తదితర అంశాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

విద్యార్థుల నుంచి వచ్చిన అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని కార్యక్రమం మరింత సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, పోషణతో పాటు వారి విద్యాభ్యాసానికి అవసరమైన అనుకూల వాతావరణం కల్పించేందుకు అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్‌రావు, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వుదయం www.voodayam.com

## సారంగాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ

**అదనపు కలెక్టర్ బి రాజాగౌడ్**

**జగిత్యాల సెప్టెంబర్ 18 (వుదయం ప్రతినిధి)**





జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి రాజ గౌడ్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు వంటశాలను పరిశీలించి విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనం పరిశుభ్రత వంటశాల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు అనంతరం పాఠశాలలో విద్యా బోధన విద్యార్థుల హాజరు మౌలిక సదుపాయాలు పాఠశాల నిర్వహణ మధ్యాహ్న భోజన పథకం అమలు తదితర అంశాలకు సంబంధించిన వివరాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు సురక్షితమైన పరిశుభ్రమైన విద్యా వాతావరణాన్ని కల్పించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పని చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపివో సలీమ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 30లోగా డిజిటల్ పంటల సర్వే పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
- ప్రతి రైతు సాగు వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి
- డిజిటల్ పంటల సర్వేపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి, సెప్టెంబర్ 18 (వుదయం ప్రతినిధి)**

ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో డిజిటల్ పంటల సర్వేను వేగవంతం చేసి, సెప్టెంబర్ 30లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో పెద్దపల్లి నియోజకవర్గం లోని పెద్దపల్లి, సుల్తానాబాద్ , ఓదెల,కాల్వ శ్రీరాంపూర్, ఎలిగేడు, జూలపల్లి, మండలాల డిజిటల్ పంటల సర్వేపై సంబంధిత అధికారులతో మండల వ్యవసాయ విస్తరణ అధికారులు, మండల వ్యవసాయ అధికారులతో సమీక్ష జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో చేపడుతున్న డిజిటల్ పంటల సర్వే పురోగతి, రైతుల సాగు వివరాల ఆన్‌లైన్ నమోదు తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా డిజిటల్ పంటల సర్వేను నిర్వహించాలని సూచించారు. ప్రతి రైతు సాగు చేస్తున్న పంట వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. సర్వే ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా సెప్టెంబర్ 30లోగా పూర్తిచేసేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు.సన్న రకం ధాన్యం సాగు చేస్తున్న రైతులకు ప్రభుత్వం అందించే బోనస్ పొందేందుకు డిజిటల్ పంటల సర్వే వివరాలు కీలకమని తెలిపారు. డిజిటల్ పంటల సర్వే పూర్తికాకపోవడం వల్ల సన్నరకం ధాన్యం సాగు చేస్తున్న ఏ ఒక్క రైతు కూడా బోనస్ కోల్పోకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి రైతుకు సంబంధించిన పంట వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా పర్యవేక్షించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఏఈఓలు, వ్యవసాయ అధికారులు రైతులతో సమన్వయం చేసుకుంటూ డిజిటల్ పంటల సర్వేను నిర్వహించాలని ఆదేశించారు. రైతుల నుంచి అవసరమైన వివరాలను సేకరించి, సర్వేను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మండలాల వారీగా సర్వే పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని, ఎక్కడైనా జాప్యం ఉంటే వెంటనే



గుర్తించి సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో ఎంపిక చేయబడిన వాలంటీర్లను పర్యవేక్షిస్తూ,ప్రభుత్వ నిర్దేశిత గడువులోగా డిజిటల్ పంటల సర్వేను పూర్తిచేసి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారులు,వ్యవసాయ విస్తరణ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకర గుంత పూడ్చివేతకు కదిలిన యంత్రాంగం

**కౌన్సిలర్ల చొరవతో స్పందించిన ఆర్అండ్‌బీ అధికారులు**

**వేములవాడ. సెప్టెంబర్ 18 (వుదయం ప్రతినిధి) :**



వేములవాడ–సిరిసిల్ల ప్రధాన రహదారి తిప్పాపూర్ ఇండియన్ పెట్రోల్ బంక్ ఎదురుగా ఏర్పడిన ప్రమాదకర గుంతకు ఎట్టకేలకు తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు, రహదారిపై గుంత కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, పలుమార్లు ప్రమాదాలు కూడా చోటుచేసుకున్నాయి.ఈ సమస్యను స్థానికులు స్థానిక కౌన్సిలర్లు ఎల శ్రీనివాస్, మైలారం శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లారు,స్థానికులు సమస్యను తెలియజేసిన వెంటనే స్పందించిన కౌన్సిలర్లు ఆలస్యం చేయకుండా సంబంధిత ఆర్అండ్‌బీ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు, ప్రమాదకర పరిస్థితిని అధికారులు దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన ఆర్అండ్‌బీ సిబ్బంది గుంతను పూడ్చి తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు.ప్రధాన రహదారిపై ప్రమాదాలకు కారణమవుతున్న గుంతను అధికారులు వెంటనే పూడ్చడంతో వాహనదారులు ఊపిరిపీల్చుకున్నారు. సమస్యను తమ దృష్టికి తీసుకురాగానే స్పందించి అధికారుల వరకు తీసుకెళ్లి మరమ్మతులు జరిగేలా చొరవ చూపిన కౌన్సిలర్లను స్థానికులు అభినందిస్తున్నారు, ప్రజల సమస్యలపై తక్షణమే స్పందిస్తూ సంబంధిత అధికారులతో సమన్వయం చేయడంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం చేపట్టినవి తాత్కాలిక మరమ్మతులేనని, త్వరలోనే డీబీఎం ప్యాచ్‌లు వేసి శాశ్వతంగా రహదారిని బాగుచేస్తామని ఆర్అండ్‌బీ అధికారులు తెలిపినట్లు కౌన్సిలర్లు పేర్కొన్నారు. ప్రధాన రహదారిపై మరోసారి గుంతలు ఏర్పడకుండా నాణ్యతతో పనులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి

- నో మ్యాపింగ్ అనామాలిస్ ఓటర్లకు వ్యక్తిగతంగా నోటీసులు అందజేయాలి
- అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం...

**కోరుట్ల సెప్టెంబర్ 18 (వుదయం ప్రతినిధి)**



కోరుట్ల పట్టణంలో పలు వార్డులలో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ శుక్రవారం పరిశీలించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నోటీసులు అనేది కేంద్ర ఎన్నికల సంఘం ఓటరు జాబితాలో తప్పుడు లేకుండా అత్యంత కచ్చితంగా రూపొందించడానికి చేపట్టిన ఒక ప్రత్యేక ప్రక్రియ అని ఓటరు వివరాలలో ఏవైనా తేడాలు వ్యత్యాసాలు ఉన్నప్పుడు ఈ నోటీసులు జారీ చేస్తారన్నారు.

**ఎస్ ఐ ఆర్ నోటీసులు ఎందుకు ఇస్తారు**

ఓటర్ల డేటాను పరిశీలించినప్పుడు పలు కారణాలవల్ల బూతు లెవల్ అధికారులు బిఎల్ఓ ద్వారా నోటీసులు అందుతాయి తార్కిక వ్యత్యాసాలు ఓటర్ పేరు వయస్సు తండ్రి /భర్త పేరు లేదా కుటుంబ సభ్యుల వయస్సు వ్యత్యాసాలలో తప్పు ఉండటం 2002 ఓటరు జాబితా లింకు కాకపోవడం ప్రస్తుత ఓటర్ వివరాలు 2002 నాటి ఎస్ఐఆర్ ఓటరు డేటాబేస్ తో మ్యాపింగ్ కాకపోవడం ఇతర కారణాలు ఓటరు నివాసంలో లేకపోవడం వేరే ప్రాంతానికి మారిపోవడం మరణించడం లేదా ఒకే ఓటర్కు రెండు చోట్ల ఓటు ఉండడం వంటి కారణాలు ఓటర్లకు ఎన్నికల సంఘం ఇచ్చిన ఊరట ఈ నోటీసుల విచారణ ప్రక్రియపై ఓటర్లలో ఉన్న గందరగోళాన్ని తొలగించడానికి తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి కీలక సడలింపులు ఇచ్చారు కుటుంబ సభ్యులు హాజరు కావచ్చు నోటీసులు అందుకున్న ఓటరు స్వయంగా రాకపోతే వారి తరపున కుటుంబంలోని ఏ ఒక వయోజన సభ్యుడైన ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారి ఎదుట హాజరై వివరాలు సమర్పించవచ్చు తమకు నోటీసు వచ్చిందో లేదో ఓటర్లు అధికారిక వెబ్సైట్లో లేదా ఎన్నికల సంఘం వెబ్సైట్ ద్వారా ఆన్లైన్ లో చెక్ చేసుకునే సదుపాయం కల్పించారు నోటీసులు వస్తే సరి చేసుకోవడానికి నోటీసులు అందిన ఏడు రోజుల్లోగా స్పందించాల్సి ఉంటుంది నోటీసులలో పేర్కొన్న సమయం వేదిక ప్రకారం సంబంధిత కార్యాలయానికి వెళ్లి తగిన ఆధారాలు చూపించాలి ఒకవేళ ఓటు తొలగించబడి ఉంటే కొత్తగా ఓటు హక్కు కోసం ఫారం 6 నిర్దేశిత డిక్లరేషన్ ఫారం సమర్పించవచ్చని తెలిపారు విచారణకు 11 రకాల డాక్యుమెంట్లు ఎన్నికల సంఘం సూచించిందని అందులో ఏదైనా ఒకదానిని సమర్పించవచ్చన్నారు బర్త్ సర్టిఫికెట్ పాస్పోర్టు పదవ తరగతి లేదా విద్యార్హత సర్టిఫికెట్ ప్రభుత్వ ఉద్యోగి పెన్షన్ ఐడి కార్డ్ ఒకటి జూలై 1987 కంటే ముందు ప్రభుత్వ బ్యాంకులు పోస్ట్ ఆఫీస్ లు లేదా ఎల్ఐసి జారీ చేసిన పాత పత్రాలు శాశ్వత నివాస ధ్రువీకరణ పత్రం కుల ధ్రువీకరణ పత్రం ల్యాండ్ లేదా హౌస్ అలాట్మెంట్ సర్టిఫికెట్ ఓటరు జాబితా సారాంశం అటవీ హక్కుల పత్రం కుటుంబ రిజిస్ట్రేషన్ పత్రాలు సమర్పించవచ్చని తెలిపారు ఈ కార్యక్రమంలో బిఎల్ఓ హిమగిరి వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సత్కారం



**ముత్తారం సెప్టెంబర్ 18(వుదయం ప్రతినిధి):**

విద్యారంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి ప్రోత్సహించే ఉద్దేశంతో ముత్తారం మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల ప్రదానోత్సవాన్ని శుక్రవారం దర్యాపూర్ తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి (ఎంఈవో) హరి ప్రసాద్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 15 మంది ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసి సన్మానించారు.అవార్డు గ్రహీతల్లో జెడ్పీహెచ్ఎస్ పోతారం ప్రధానోపాధ్యాయుడు డి. లక్ష్మీరాజం,టీజీఎంఎస్ దర్యాపూర్ ప్రిన్సిపాల్ కె. సంతోష్ కుమార్,కేజీబీవీ ముత్తారం స్పెషల్ ఆఫీసర్ జి. స్వప్న,ఎంపీపీఎస్ ఖమ్మంపల్లి ఎల్ఎఫ్ఎల్‌హెచ్ఎం డి. మల్లయ్య, ఎంపీపీఎస్ పోతారం ఎల్ఎఫ్ఎల్‌హెచ్ఎం పి. సత్తయ్య, జెడ్పీహెచ్ఎస్ ముత్తారం పీఈటీ పి.సూర్యప్రకాశ్,టి.మల్లయ్య, ఎస్. తిరుపతి,టి.రజిత,పి. స్వర్ణలత,ఇ.లక్ష్మణ్,సృజన, వెంకటేష్, మమత,రాధిక,తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా ఎంఈవో హరి ప్రసాద్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే శిల్పులని అన్నారు. వారి సేవలను గుర్తించి సత్కరించడం ద్వారా మరింత ఉత్తేజం కలుగుతుందని పేర్కొన్నారు.ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారందరికీ అభినందనలు తెలియజేస్తూ విద్యార్థుల అభ్యున్నతికి మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో దర్యాపూర్ సర్పంచ్ రాపెల్లి రాజయ్య, ముత్తారం కాంప్లెక్స్ హెచ్ఎం పద్మ, జెడ్పీహెచ్ఎస్ ఖమ్మంపల్లి ఇన్‌చార్జి హెచ్ఎం సునీల్ పాల్గొన్నారు.విద్యార్థులు, ఉపాధ్యాయులు,విద్యాశాఖ సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పోషకాహార ప్రాధాన్యతపై గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు విస్తృత అవగాహన కల్పించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
- పోషణ మాసం–2026లో భాగంగా పోషణ్ మహా పోస్టర్ ఆవిష్కరణ
- సెప్టెంబర్ 9 నుంచి అక్టోబర్ 8 వరకు జిల్లాలో వివిధ అవగాహన కార్యక్రమాలు



**పెద్దపల్లి, సెప్టెంబర్ 18 (వుదయం ప్రతినిధి)**

పోషకాహారం ప్రాధాన్యత, పోషక విలువలు, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. పోషణ మాసం–2026లో భాగంగా శుక్రవారం జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పోషణ్ మహా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లాలో పోషణ మాసం కార్యక్రమాల నిర్వహణపై సంబంధిత అధికారులతో వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో పోషకాహారం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు, సమతుల్య ఆహారం ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారం, దాని ప్రాధాన్యత, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. పోషణ మాసం–2026లో భాగంగా సెప్టెంబర్ 9వ తేదీ నుంచి అక్టోబర్ 8వ తేదీ వరకు జిల్లాలో వివిధ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. అన్ని అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో ప్రజల భాగస్వామ్యంతో పోషకాహారంపై అవగాహన కార్యక్రమాలను చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.

గర్భిణులు, బాలింతలు, చిన్నారుల పోషక స్థితిని మెరుగుపరిచే విధంగా కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని, పోషకాహార ప్రాధాన్యతపై కుటుంబాలకు అవగాహన కల్పించాలని సూచించారు. పోషణ మాసం కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని, అంగన్‌వాడీ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ పోషకాహారంపై అవసరమైన సూచనలు, అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పెద్దపల్లి సీడీపీఓ అనిత, రామగుండం సీడీపీఓ అలేఖ్య పటేల్, మంథని ఇన్‌చార్జి సీడీపీఓ పుష్పలత, జిల్లా సంక్షేమ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ శ్రీ సత్యనారాయణ, బ్లాక్ కోఆర్డినేటర్లు కుమార్, హసీబ్, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

**కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ నేతలు...**

**కోరుట్ల సెప్టెంబర్ 18 (వుదయం ప్రతినిధి)**





పదవులతో సంబంధం లేకుండా ప్రజా నాయకుడిగా నిత్యం ప్రజలతో మమేకమై ప్రజల సాధక బాధకాల్లో పాలుపంచుకుంటూ అలుపెరుగని నాయకుడు అనే మాటకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన నాయకులు ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ జన్మదినాన్ని పురస్కరించుకొని కథలాపూర్ మండల కేంద్రంలో కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితి నాగరాజు అధ్యక్షతన ఆది శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో లాంగ్ లీవ్... లాంగ్ లీవ్... ఆది శ్రీనన్న లాంగ్ లీవ్... అనే నినాదాలతో కథలాపూర్ కేంద్రం మారుమ్రోగింది అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితి నాగరాజు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి అజీమ్ రాష్ట్ర కార్యవర్గ పిసిసి సభ్యుడు తొట్ల అంజయ్య మార్కెట్ కమిటీ చైర్మన్ పుండ్ర నారాయణరెడ్డి వైస్ చైర్మన్ పులి శిరీష హరిప్రసాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెలిచాల సత్యనారాయణ సర్పంచుల ఫోరం అధ్యక్షులు న్యావనంది శేఖర్ మున్నూరు కాపు జగిత్యాల జిల్లా అధ్యక్షులు చెదలు సత్యనారాయణ ల చేతుల మీదుగా కేక్ కటింగ్ జన్మదిన వేడుకలను నిర్వహించారు అనంతరం ఒకరికొకరు కేకును తినిపించుకుంటూ అక్కడున్న ప్రతి ఒక్కరూ తమ యొక్క పుట్టినరోజు వేడుకలు చేసుకున్నంత ఆనందోత్సాహంలో మునిగిపోయారు ఈ కార్యక్రమంలో బిసి జిల్లా అధ్యక్షులు యాగండ్ల రమేష్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కాశవత్రి వంశీ ఎండీ రెహాన్ రాష్ట్ర ఫిషర్మెన్ సభ్యులు కల్లెడ గంగాధర్ ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ కన్వీనర్ ఆకుల సంతోష్ జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ధనుంజయ్ రెడ్డి కథలాపూర్ మండల కాంగ్రెస్ కార్యదర్శి జవాజీ రవి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి రాధాకృష్ణ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వాటి రాజారెడ్డి జగదీష్ రావు కారపు గంగాధర్ ఆకుల శంకర్ రమేష్ నాయక్ ఎండి ఆఫీస్ జవాజి చౌదరి సర్పంచులు కుంటాల లక్ష్మీ నరేష్ తిరుపతి నాయక్ గడ్డం స్వామి రెడ్డి తలారి మోహన్ లింగారావు ముంజ జలంధర్ అంగ మహేష్ పబ్బ శ్రీనివాస్ వేముల కృష్ణ చారి ఆకుల వినోద్ ఎండి మొబైల్ ఎండి మోహినోద్దీన్ రెడ్డి నర్సారెడ్డి తీపిరెడ్డి అనంతరెడ్డి ప్రభాకర్ లవ కుమార్ లతో పాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రెడ్‌క్రాస్ ఎన్నికలకు నగారా!

- అక్టోబరు 4న మేనేజింగ్ కమిటీ ఎన్నికలు.. 24న నామినేషన్లు
- జిల్లా ప్రెసిడెంట్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబరు 18 (వుదయం ప్రతినిధి) :**



ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ (ఐఆర్‌సీఎస్) రాజన్న సిరిసిల్ల జిల్లా మేనేజింగ్ కమిటీ ఎన్నికలు అక్టోబరు 4న నిర్వహించనున్నట్లు జిల్లా ప్రెసిడెంట్, కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని జిల్లా సమాఖ్య భవనంలో ఎన్నికలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. మేనేజింగ్ కమిటీలో మొత్తం 15 మంది సభ్యులను ఎన్నుకోనున్నట్లు వెల్లడించారు. ఐఆర్‌సీఎస్‌లో సభ్యత్వం ఉన్నవారు ఎన్నికల్లో పోటీ చేసేందుకు అర్హులని తెలిపారు. ఈ నెల 24న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నామినేషన్లను స్వీకరించనున్నారు. 25న నామినేషన్ల పరిశీలన చేపట్టనున్నారు. 26న నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం కల్పిస్తారు. అదే రోజు పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితాను ప్రకటించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.అక్టోబరు 4న ఉదయం 8 గంటల నుంచి ఎన్నికల ప్రక్రియ ప్రారంభమవుతుంది. సాయంత్రం 4 గంటలకు ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించనున్నట్లు వెల్లడించారు. ఎన్నికల అధికారిగా జిల్లా ఆడిట్ అధికారి శ్రీనివాస్ వ్యవహరించనున్నట్లు కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.

## గత పాలనలో జరిగిన అక్రమాలపై నిజాలు ప్రజల ముందుకు తెస్తాం: ఎంపీ గడ్డం వంశీకృష్ణ



**పెద్దపల్లి, సెప్టెంబర్ 18 (వుదయం ప్రతినిధి)**

తెలంగాణలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న భూ వ్యవహారాలు, ప్రజా ధనం దుర్వినియోగం, అధికార దుర్వినియోగానికి సంబంధించిన అంశాలపై వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకురావడమే తమ లక్ష్యమని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. మల్లు రవి ఆదేశాల మేరకు ఎంపీలు, ఎమ్మెల్సీలతో కలిసి ఈ కార్యక్రమానికి బయలుదేరామని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రజలు, ముఖ్యంగా యువత నీళ్లు, నిధులు, నియామకాల కోసం ఎన్నో త్యాగాలు చేశారని, వారి ఆశయాలకు అనుగుణంగా పాలన సాగాల్సిన అవసరం ఉందన్నారు. గత పదేళ్ల పాలనలో భూ వ్యవహారాలు, ప్రభుత్వ వనరుల వినియోగం, ఉద్యోగాల కల్పన వంటి అంశాలపై ప్రజల్లో అనేక ప్రశ్నలు ఉన్నాయని వంశీకృష్ణ పేర్కొన్నారు. ముఖ్యంగా యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాల విషయంలో గత ప్రభుత్వ పనితీరుపై సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. “ప్రజల సొమ్ము, భూములు, ప్రభుత్వ వనరులకు సంబంధించిన ఆరోపణలపై నిజానిజాలు వెలుగులోకి రావాలి. తెలంగాణ ప్రజలకు పూర్తి వాస్తవాలను తెలియజేస్తాం. ప్రజల ప్రయోజనాల కోసం మా పోరాటం కొనసాగుతుంది” అని ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు.

## ఆదికి మంత్రి పదవి ఇవ్వాలి

- రాజన్న ఆశీస్సులతో ఉన్నత పదవి దక్కాలి
- మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు
- విప్ ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకల్లో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

**వేములవాడ, సెప్టెంబరు 18 (వుదయం ప్రతినిధి) :**



ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించాలని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు కోరారు. శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆశీస్సులతో విప్ ఆది శ్రీనివాస్ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.విప్ ఆది శ్రీనివాస్ జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం వేములవాడ పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా పుల్కం రాజు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి రాజన్న ఆలయానికి వెళ్లారు. భీమేశ్వరస్వామి సన్నిధిలో కోడె మొక్కు చెల్లించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. విప్ ఆది శ్రీనివాస్ పేరిట అర్చనలు చేయించారు అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులు, నిరుపేదలు, బాటసారులకు పండ్లు పంపిణీ చేశారు.

**రూ. 1,000 కోట్లతో అభివృద్ధి..**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం గడిచిన వెయ్యి రోజుల ప్రజాపాలనలో వేములవాడ నియోజకవర్గ అభివృద్ధికి సుమారు రూ.1,000 కోట్ల నిధులు తీసుకువచ్చినట్లు పుల్కం రాజు తెలిపారు. విద్య, వైద్య రంగాలతో పాటు వివిధ అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఆది శ్రీనివాస్ నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.

**మంత్రి పదవి కోసం విజ్ఞప్తి..**

విప్ ఆది శ్రీనివాస్‌కు మంత్రి పదవి దక్కితే వేములవాడ నియోజకవర్గంతో పాటు రాష్ట్రానికి మరింత ప్రయోజనం చేకూరుతుందని పుల్కం రాజు అన్నారు. ఆయన సేవలను గుర్తించి కాంగ్రెస్ అధిష్ఠానం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్ర మంత్రివర్గంలో అవకాశం కల్పించాలని కోరారు, విప్ ఆది శ్రీనివాస్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

**తెలంగాణ చౌక్‌లో కేక్ కటింగ్...**

ఆలయంలో పూజలు, పండ్ల పంపిణీ అనంతరం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తెలంగాణ చౌక్‌కు చేరుకున్నారు. విప్ ఆది శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా భారీ కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఒకరికొకరు కేక్ తినిపించుకుని, మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు, కన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జువ్వాడి కృష్ణారావు

**కోరుట్ల సెప్టెంబర్ 18 (వుదయం ప్రతినిధి)**



ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా శుక్రవారం హైదరాబాద్ శాసన సభ లాబీ లోని ప్రభుత్వ విప్ కార్యాలయంలో ఆది శ్రీనివాస్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈ సందర్భంగా కేక్ కట్ చేయించి శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి రాజోజి సదానంద చారి తదితరులు పాల్గొన్నారు.

## గణనాథులను దర్శించుకున్న చైర్మన్ నూగిల్ల మల్లయ్య

**పెద్దపల్లి, సెప్టెంబర్ 18 (వుదయం ప్రతినిధి)**



ఈరోజు పెద్దపల్లి పట్టణంలోని రంగంపల్లి 11వ వార్డ్ లో విష్ణుపురి కాలనీ గణేష్ మండలి మరియు గణేష్ నగర్ 4 వీధి లోని గణనాథులను దర్శించుకుని అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ శ్రీ నూగిల్ల మల్లయ్య గారు స్థానిక కౌన్సిలర్ పూదరి అనూష మహేందర్ నాయకులు వునుకొండ రాకేష్,అమెరిశెట్టి సతీష్, శ్రీశైలం,వైద వెంకన్న,గోలి సురేష్, గట్టు శ్రీను, చెట్ల గణేష్, ఆకుల సదయ్య మరియు మహిళలు పాల్గొన్నారు.

## 25 వ వార్డు అంగన్వాడీ కేంద్రంలో పోషక మాస సంబరాలు



**మున్సిపల్ కౌన్సిలర్ కలాల రాధ సాయిచంద్**

**కోరుట్ల సెప్టెంబర్ 18 (వుదయం ప్రతినిధి)**

కోరుట్ల పట్టణ 25 వ వార్డు మార్కండేయ వీధి నెంబరు 1 2 అంగన్వాడీ కేంద్రంలో పోషక మాస సంబరాలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐసిడిఎస్ సూపర్వైజర్ అనిత 25వ వార్డు కౌన్సిలర్ కళాల రాధ సాయిచంద్ లు విచ్చేయగా గర్భిణీలు బాలింతలు పిల్లలు తల్లిదండ్రులు విచ్చేయగా ఐసిడిఎస్ సూపర్వైజర్ అనిత కౌన్సిలర్ కలాల రాధ సాయిచంద్ లు గర్భిణీలకు బాలింతలకు పోషక మాసంలో భాగంగా 1000 రోజుల గురించి అవగాహన కల్పించారు బాలామృతం పోనీ వంట చేసి పిల్లలకు వారు తినే విధంగా అవగాహన కల్పించారు ఆకుకూరలు కూరగాయలు పాలు గుడ్లు, పోషకాలతో కలిగిన ఆహార పదార్థాలు వినిపించాలని సూచించారు మంచి ఆహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యవంతమైన పిల్లలు పుడతారని మంచిగా ఎదుగుతారని గర్భిణీ దశ నుండి బాలింత దశ తర్వాత పిల్లల దశ వరకు పిల్లలకు రెండు సంవత్సరాల పిల్లల వరకు మొదటి 1000 రోజులు కీలకమైన దశగా పరిగణిస్తారని సంపూర్ణమైన ఆరోగ్యవంతంగా ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో గర్భిణీలు బాలింతలు పిల్లలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరణ



**జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**

**జగిత్యాల సెప్టెంబర్ 18 (వుదయం ప్రతినిధి)**

స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా రూపొందించిన ప్రత్యేక పోస్టర్ ను జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆవిష్కరించారు స్వచ్ఛత పరిశుభ్రత పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో స్వచ్ఛత కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతోందన్నారు అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాన్ని ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంగా నిర్వహించాలని గ్రామాలు పరిశుభ్రంగా ఉండేలా ప్రజలు స్థానిక సంస్థలు సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు స్వచ్ఛతను ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి పరిశుభ్రమైన గ్రామాల నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తెలిపారు ఇట్టి పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో డిఎం అండ్ ఎస్ఓ డిఆర్డిఓ డిపిఓ డిఓ లు డిడబ్ల్యూఓ ఎస్ బి ఎం (జి) కన్సల్టెంట్లు పాల్గొన్నారు జిల్లాలో చేపట్టాల్సిన అవగాహన కార్యక్రమాలు, ప్రజల భాగస్వామ్యం మరియు వివిధ స్వచ్ఛత కార్యక్రమాలపై అధికారులు చర్చించారు జిల్లాలోని గ్రామ పంచాయతీల్లో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించి ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పించేందుకు అవసరమైన చర్యలు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు.

## రామడుగు సర్పంచ్ మోయిజ్ ను అభినందించిన సిపి

**రామడుగు, 18 సెప్టెంబర్ ( వు దయం )**



రామడుగు మండల కేంద్రంలోని వినాయక మండపం విఠలేశ్వర ఆలయం ను కరీంనగర్ పోలీస్ కమిషనర్ సి పి గౌస్ అలం సదర్శించారు . సిపి గౌస్ ఆలం మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల మనోభావాలను గౌరవిస్తూ గ్రామంలో అన్ని పండగలుఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు సహకరిస్తున్న సర్పంచ్ మోయిస్ ను సిపి గౌస్ ఆలం అభినందించారు. గ్రామంలో ప్రజల మధ్య ఐక్యత సోదర భావం పెంపొందించే కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపి విజయ్ కుమార్ సిఐ ప్రదీప్ కుమార్ ఎస్సై కే రాజు గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామ ప్రజలు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చివరి సమావేశం

**పెద్దపల్లి, సెప్టెంబర్ 18 (వుదయం ప్రతినిధి)**



పెద్దపల్లి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ముగుస్తున్నందున ఈరోజు చివరి పాలకవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమనికి గౌరవ మున్సిపల్ చైర్మన్ శ్రీ నూగిల్ల మల్లయ్య గారు ముఖ్యఅతిథిగా విచ్చేసి గౌరవ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూర మల్లారెడ్డి గారిని,మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్లను శాలువలతో సన్మానించడం జరిగింది ఈకార్యక్రమంలో DMO ప్రవీణ్ రెడ్డి, ADA శ్రీనాథ్ రెడ్డి మరియు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అమెరికాతో భారత్ చేసుకున్న వాణిజ్య ఒప్పందాలను పునఃసమీక్షించాలి

**రైతుల ప్రయోజనాలను కాపాడే విధంగా వాణిజ్య విధానాలు ఉండాలి**

**పెద్దపల్లి, సెప్టెంబర్ 18 (వుదయం ప్రతినిధి)**




అమెరికాతో భారత్ ఇటీవల కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందాలు, వ్యవసాయ రంగంపై వాటి ప్రభావాన్ని సమగ్రంగా పునఃసమీక్షించాలని, భారత రైతుల ప్రయోజనాలను పరిరక్షించే విధంగా దేశ వాణిజ్య విధానాలను రూపొందించాలని రైతు సమస్యల సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు సదస్సులో వక్తలు డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఎం.బి. గార్డెన్స్‌లో రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న ఆధ్వర్యంలో రైతు సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏలేశ్వరం వెంకటేష్, దుర్గం నగేష్ అధ్యక్షత వహించారు. ముఖ్య వక్తలుగా విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చంద్ర కుమార్, పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పేద ప్రజలకు "దున్నే వానికే భూమి" అనే డిమాండ్‌తో నక్సల్బరి వంటి రైతాంగ ఉద్యమాలు పుట్టుకొచ్చాయని పేర్కొన్నారు. మరోవైపు సెజ్‌లు, పారిశ్రామీకరణ, ఫ్యాక్టరీల ఏర్పాటు పేరుతో కార్పొరేట్ సంస్థలకు లక్షలాది ఎకరాల భూములను కేటాయిస్తున్నారని విమర్శించారు. వ్యవసాయం చేసుకునే భూమిలేని పేదలకు ప్రభుత్వం భూములను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. విదేశాల్లో రైతులకు ప్రభుత్వాలు నీటిపారుదల, విత్తనాలు, ఎరువులు తదితర వ్యవసాయ అవసరాలకు వివిధ రకాల మద్దతు, సబ్సిడీలు అందిస్తున్నాయని తెలిపారు. అదే విధంగా భారతదేశంలో వ్యవసాయంపై ఆధారపడుతున్న కోట్లాది కుటుంబాల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని రైతులకు నాణ్యమైన విత్తనాలు, చౌకగా ఎరువులు, సాగునీటి సౌకర్యం, పండించిన పంటలకు గిట్టుబాటు ధర, మార్కెటింగ్ సౌకర్యాలు, శీతల గిడ్డంగులు తదితర మౌలిక వసతులు కల్పించాలని కోరారు. భారత్–అమెరికా వాణిజ్య చర్చల్లో వ్యవసాయ ఉత్పత్తులకు సంబంధించిన మార్కెట్ యాక్సెస్, సుంకాలు, ఇతర వాణిజ్య పరిమితులపై పలు అంశాలు చర్చకు వచ్చినట్లు అధికారిక పత్రాలు పేర్కొంటున్నాయి. భారత ప్రభుత్వం సున్నితమైన వ్యవసాయ ఉత్పత్తులకు రక్షణ కల్పించేందుకు కొన్ని ఉత్పత్తులను మినహాయింపు జాబితాలో ఉంచినట్లు చెబుతోంది. అయితే ఈ ఒప్పందాల వల్ల భారత రైతులపై పడే ప్రభావాన్ని సమగ్రంగా అధ్యయనం చేసి, అవసరమైతే ఒప్పందాలను పునఃసమీక్షించాలని సదస్సు డిమాండ్ చేసింది. భారత రైతులకు నష్టం కలిగించే విధంగా దిగుమతులు పెరగకుండా, దేశీయ వ్యవసాయ ఉత్పత్తులకు రక్షణ కల్పించాలని కోరారు.

ఈ సదస్సు లో ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు కే విశ్వనాథ్ కాల్వ శ్రీరాంపూర్ మాజీ జెడ్పిటిసి గోపగాని సారయ్య గౌడ్, న్యూ డెమోక్రసీ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి కోడిపుంజుల రాజన్న, సిపిఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, సామాజిక నాయకులు పోరెడ్డి వెంకట్ రెడ్డి, ఉమామహేశ్వర్ లు ప్రసంగించారు. ఈ రైతు సదస్సులో తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి గాండ్ల మల్లేశం, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుమ్మడి కొమురయ్య, ప్రధాన కార్యదర్శి పులిపాక రవీందర్ జిల్లా కమిటీ సభ్యులు రాజు అంజన్న పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు బొంకూరు లక్ష్మణ్, నారా వినోద్, రెడ్డి రాజుల సంపత్, శంకర్, సది, రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్షులు ఎల్ భీమన్న, ప్రజాపంథా మాస్ లైన్ పెద్దపెల్లి డివిజన్ కార్యదర్శి తిగుట్ల రాములు, గూళ్ల రాజు, బియ్యాల స్వామి, యాదన్న, సీనియర్ జర్నలిస్టు నరేంద్ర చారి సీపల్లి రాజేశం తదితరులు పాల్గొన్నారు. పిట్టల రమేష్,తూండ్ల రాజన్న, గోస్కుల రమేష్, కాసర్ల మల్లేశం, బుర్రగడ్డ రవి, తొలిపొద్దు అంజన్న, గోమేల సమ్మన్న ఆధ్వర్యంలో సంస్కృతిక కార్యక్రమాలు సభికులను అలరించాయి.

## కోరుట్ల నియోజకవర్గ సమస్యలను పరిష్కరించండి

**ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ను కలిసిన జువ్వాడి కృష్ణారావు**

**కోరుట్ల సెప్టెంబర్ 18 (వుదయం ప్రతినిధి)**



కోరుట్ల నియోజకవర్గంలోని పలు సమస్యలను పరిష్కరించాలని అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ శుక్రవారం అసెంబ్లీ సమావేశాల సందర్భంగా హైదరాబాద్ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను ఆయన పెషిలో కలిసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈసందర్భంగా కోరుట్ల నియోజకవర్గంలోని సమస్యలను అయన దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తానని సానుకూలంగా స్పందించినట్లు జువ్వాడి కృష్ణారావు తెలిపారు ఈ కార్యక్రమం లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి రాజోజి సదానంద చారి తదితరులు పాల్గొన్నారు.

## నూతన పెన్షన్ వెరిఫికేషన్

**మున్సిపల్ చైర్పర్సన్ తిరుమల వసంత గంగాధర్**

**కోరుట్ల సెప్టెంబర్ 18 (వుదయం ప్రతినిధి).**



కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన నూతన పెన్షన్ కు దరఖాస్తు చేసుకున్న వారి ఇంటికి వెళ్లి వెరిఫికేషన్ ప్రక్రియను బిఎల్ఓ హిమగిరి చేపట్టగా ఇట్టి వెరిఫికేషన్ ప్రక్రియను మున్సిపల్ చైర్పర్సన్ తిరుమల వసంత గంగాధర్ పరిశీలించారు అనంతరం ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని అందులో భాగంగానే నూతన పెన్షన్ కు దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా పెన్షన్ అందే విధంగా కృషి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## లండన్‌లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

**రాజన్న సిరిసిల్ల జిల్లా సెప్టెంబర్ 18 (వుదయం ప్రతినిధి) :**



రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలు లండన్‌లో ఘనంగా జరిగాయి. ఆయన అభిమానులు, శ్రేయోభిలాషులు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని, ప్రజల కోసం మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. ఆది శ్రీనివాస్ సంపూర్ణ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు కొనసాగాలని కోరుకున్నారు. లండన్‌లో నిర్వహించిన ఈ వేడుకల్లో అభిమానులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## జోనల్ స్థాయి వాలీబాల్ క్రీడా లో గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులకు మొదటి బహుమతి

**పెద్దపల్లి, సెప్టెంబర్ 18 (వుదయం ప్రతినిధి)**



శుక్రవారం రోజున అప్పన్నపేటలో జోనల్ స్థాయి వాలీబాల్ క్రీడలో గాయత్రీ విద్యానికేతన్ విద్యార్థులు ఉత్తమ ప్రదర్శన చూపారు . విద్యార్థులు కే గౌతం, 8వ తరగతి అండర్ 14 వాలీబాల్ మొదటి స్థానం, అండర్ 17 జి ప్రభాస్ 9వ తరగతి మొదటి స్థానం గెలుపొంది పెద్దపెల్లి జిల్లా స్థాయికి ఎంపిక అయ్యారు. విద్యార్థుల ఎంపిక పట్ల గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ గారు విద్యార్థులను అభినందించి మెమొంటోస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ దేవి గారు, ప్రిన్సిపాల్ విజయ్, వ్యాయామ ఉపాధ్యాయులు అజయ్ కుమార్, మహేందర్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సప్తమి సందర్భంగా ప్రత్యేక కుంకుమ పూజలు...

**జగిత్యాల సెప్టెంబర్ 18 (వుదయం ప్రతినిధి)**



జగిత్యాల పట్టణ చింతకుంట లో గల శ్రీ సూర్య ధన్వంతరి ధనలక్ష్మి సహిత దేవాలయంలో శుక్రవారం ధనలక్ష్మి సేవా సమితి ఆధ్వర్యంలో భాద్రపద మాసం సప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని మహిళలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చనలు లలిత సహస్రనామ స్తోత్రం పారాయణం చేపట్టారు పారాయణ అనంతరం మహిళలు అమ్మవారికి ఓడిబియ్యాన్ని సమర్పించారు అనంతరం అమ్మవారికి ముడుపులు కట్టారు ఈ కార్యక్రమంలో దేవాలయ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ వడ్డగట్ల రాజన్న వర్కింగ్ ప్రెసిడెంట్ వోడ్నాల శ్రీనివాస్ మహిళా సభ్యులు వడ్నాలత వడ్డగట్ల స్వాతి అన్నపూర్ణ హర్షిని రాధ సునీత లక్ష్మి గంగమ్మ అర్చకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన సేవలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలి

- **జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**
- **డిజిటల్ క్రాప్ సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలి**
- **రామగిరి మండల సర్వసభ్య సమావేశంలో వివిధ శాఖల పనితీరును సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి (రామగిరి) సెప్టెంబర్ 18 (వుదయం ప్రతినిధి)**




ప్రజలకు మెరుగైన సేవలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. రామగిరి మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొని వివిధ శాఖల పనితీరును సమీక్షించారు. ఈ సందర్భంగా వ్యవసాయం, విద్య, ఉద్యానవనం, తాగునీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ తదితర అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ మండలంలో జూన్ నుంచి సెప్టెంబర్ వరకు 809.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైన నేపథ్యంలో సాగు పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. వానాకాలం 2026లో మండలంలో 12,467 ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేసినందున రైతులకు అవసరమైన వ్యవసాయ సేవలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మండలంలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న 119.2 మెట్రిక్ టన్నుల యూరియా, 45.5 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ ఎరువులు, 24 మెట్రిక్ టన్నుల ఎంఓపీ నిల్వలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన విధానంలో ఎరువుల విక్రయాలు పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. మండలంలో డిజిటల్ క్రాప్ సర్వే 52.63 శాతం పూర్తయినందున మిగిలిన సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. రైతు వాలంటీర్ల సహకారంతో ప్రతి రైతు సంబంధించిన పంట వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని, సర్వేలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని సూచించారు. బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో కొత్తగా 250 మంది విద్యార్థులు చేరిన నేపథ్యంలో మరింత మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. మండలంలో కొత్తగా ప్రారంభించిన 9 ప్రీ–ప్రైమరీ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందిస్తున్న రెండు జతల యూనిఫారాలు, షూలు, పాఠ్యపుస్తకాలు సకాలంలో అందేలా చూడాలని సూచించారు. ఎఫ్ఆర్ఎస్ ద్వారా ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు నమోదును పకడ్బందీగా పర్యవేక్షించాలని ఆదేశించారు. గత ఎస్ఎస్‌సీ పరీక్షల్లో కేజీబీవీలో 165 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరై 161 మంది ఉత్తీర్ణులైన నేపథ్యంలో విద్యార్థులకు మరింత మెరుగైన విద్య అందించి మంచి ఫలితాలు సాధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మండలంలోని 7 పాఠశాలల్లో ఏఐ ఆధారిత విద్యా కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని, విద్యార్థులకు టిఫిన్, పాలు సక్రమంగా అందేలా పర్యవేక్షించాలని ఆదేశించారు. 2026–27 సంవత్సరానికి జిల్లాకు కేటాయించిన 1,150 ఎకరాల ఆయిల్‌పామ్ సాగు లక్ష్యాన్ని సాధించేలా మండలంలో ఆసక్తి ఉన్న రైతులను గుర్తించాలని ఆదేశించారు. ఆయిల్‌పామ్ సాగుకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.

ఎకరానికి 57 మొక్కలను 9×9 మీటర్ల దూరంలో నాటేలా రైతులకు అవగాహన కల్పించాలని, అర్హులైన రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించి రాయితీలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మండలంలో ఇప్పటికే 60 మంది రైతులు 171 ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు చేపట్టినందున మరింత మంది రైతులను ప్రోత్సహించాలని సూచించారు. బిందు, తుంపర సేద్య పథకం ద్వారా తక్కువ నీటితో అధిక ఉత్పత్తి సాధించేలా రైతులను ప్రోత్సహించాలని సూచించారు. రైతుల కేటగిరీ ఆధారంగా ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను అర్హులైన రైతులు సద్వినియోగం చేసుకునేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. మండలంలోని గ్రామాల్లో తాగునీటి సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. సర్పంచులు గత సమావేశాల్లో ప్రస్తావించిన సమస్యలపై రూపొందించిన అంచనాలు, పంపిన ప్రతిపాదనల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఆదివారంపేట బేగంపేట, బుదావారంపేట, చందనాపూర్, జల్లారం, లద్నాపూర్, లోంకకేశారం, ముస్త్యాల, నాగేపల్లి గ్రామాల్లో తాగునీటి సరఫరా మెరుగుపరిచేందుకు ప్రతిపాదించిన పైప్‌లైన్ విస్తరణ, కొత్త కాలనీలకు నీటి సరఫరా, బైపాస్ లైన్ తదితర పనులను త్వరగా చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**పోషకాహారం అందేలా..**

మండలంలోని 48 అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలు, గర్భిణులు, బాలింతలకు ప్రభుత్వం నిర్దేశించిన మేరకు పోషకాహారం అందేలా పర్యవేక్షించాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల్లో సిబ్బంది హాజరు, పిల్లల హాజరు, పోషకాహార పంపిణీని అధికారులు క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని సూచించారు. ఆరోగ్యలక్ష్మి పథకం ద్వారా గర్భిణులు, బాలింతలు, 3–6 సంవత్సరాల పిల్లలకు వేడి భోజనం, 7 నెలల నుంచి 3 సంవత్సరాల పిల్లలకు బాలామృతం, గుడ్లు, పాలు తదితర పోషకాహారం సక్రమంగా అందించాలని ఆదేశించారు. పోషణ్ అభియాన్ ద్వారా పోషకాహార లోపం ఉన్న పిల్లలను గుర్తించి, వారి తల్లిదండ్రులకు అవగాహన, కౌన్సెలింగ్ అందించాలని సూచించారు. ఎస్.ఏ.ఎం (SAM), ఎం.ఏ.ఎం. (MAM) పిల్లల పోషకాహార స్థితిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలో సీమంతాలు, సుపోషణ్ దివస్, అక్షరాభ్యాసం, పరిసరాల పరిశుభ్రత వంటి కమ్యూనిటీ ఆధారిత కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారి శ్రీనాథ్, డిప్యూటీ సీఈవో సంజీవ రావు, డీఎల్పిఓ కొమురయ్య , ఎంపీడీవో శైలజా రాణి, తహసీల్దార్ సుమన్, గ్రామాల సర్పంచ్ లు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జనరల్ ఆసుపత్రిలో వైద్య సేవలను మెరుగుపరచాలి

- **జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**
- **ఆసుపత్రి పునరుద్ధరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి**
- **ఓపీ, ఐపీ సేవలతో పాటు సర్జరీలు, ప్రసవాల సంఖ్య పెంచాలి**
- **85 పడకల నూతన ఆసుపత్రి భవనం వద్ద అంతర్గత రహదారులు, లైటింగ్ ఏర్పాటు చేయాలి**
- **రామగుండం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ**



**పెద్దపల్లి, (రామగుండం) సెప్టెంబర్ 18 (వుదయం ప్రతినిధి)**

రామగుండం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష రామగుండం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో కొనసాగుతున్న పునరుద్ధరణ పనులు, ఓపీ, ఐపీ సేవలు, సర్జరీలు, ప్రసవాల నిర్వహణ, పారిశుధ్య పరిస్థితులను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు అందుతున్న వైద్య సేవలపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ఆసుపత్రిలో ప్రతిరోజూ సుమారు 1,500 నుంచి 1,600 మంది వరకు అవుట్ పేషెంట్లు వస్తున్నందున, ఓపీ సేవలను మరింత మెరుగుపరచాలని సూచించారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ఇన్‌పేషెంట్ సేవలను కూడా మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. ఆసుపత్రిలో చేపట్టిన పునరుద్ధరణ పనులను త్వరితగతిన పూర్తి చేసి రోగులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గోదావరిఖని జనరల్ ఆసుపత్రి పరిధిలో సర్జరీల సంఖ్యను పెంచాలని, ప్రభుత్వ ఆసుపత్రిలోనే అత్యధిక సంఖ్యలో ప్రసవాలు జరిగేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వైద్య కళాశాల అందుబాటులో ఉండటంతో అన్ని విభాగాలకు చెందిన స్పెషలిస్ట్ వైద్యులు ఉన్నారని, వారి సేవలను సమర్థవంతంగా వినియోగించుకొని క్రమం తప్పకుండా సర్జరీలు నిర్వహించేలా చూడాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వైద్య నిపుణుల సేవలను ప్రజలకు పూర్తిస్థాయిలో అందేలా చర్యలు చేపట్టాలని, ఆసుపత్రి సమీపంలోని డ్రైనేజీ బ్లాకేజీలను వెంటనే తొలగించాలని ఆదేశించారు. ఆసుపత్రి పరిసరాల్లో ఎక్కడా అపరిశుభ్రత లేకుండా పారిశుధ్య నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. నిరంతరం పారిశుధ్య పరిస్థితులను పర్యవేక్షిస్తూ రోగులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని తెలిపారు. 85 పడకల నూతన ఆసుపత్రి భవనం వద్ద అవసరమైన అంతర్గత రహదారులు, లైటింగ్ సౌకర్యాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఎస్‌టీపీ సమీపంలో అవసరమైన లెవలింగ్ పనులను చేపట్టి, ఆసుపత్రికి వచ్చే రోగులు, వైద్య సిబ్బందికి రాకపోకల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ తనిఖీలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. హిమబిందు, ఆర్ఎంఓ డా. కృప బాయి, టీజీఎంఐడీసీ ఏఈ విక్రమ్, ఇతర అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

- **నో మ్యాపింగ్ అనామలీస్ ఓటర్లకు నోటీసులు వ్యక్తిగతంగా అందజేయాలి**
- **అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం**
- **జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**



**కోరుట్ల సెప్టెంబర్ 18 (వుదయం ప్రతినిధి)**

కోరుట్ల మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను శుక్రవారం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పరిశీలించారు ఈ సందర్భంగా ఎస్ఐఆర్‌లో భాగంగా జారీ చేస్తున్న నోటీసులు వాటిపై నిర్వహిస్తున్న విచారణ ప్రక్రియ ఓటర్ల నుంచి సేకరిస్తున్న ఆధారాలు ఆ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్న విధానంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు ఎస్ఐఆర్ నోటీసులపై విచారణను పూర్తి స్థాయిలో నిబంధనలకు అనుగుణంగా పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు ఓటర్ల నుంచి సేకరించిన ఆధారాలు సంబంధిత వివరాలను ఆన్‌లైన్‌లో సక్రమంగా నమోదు చేయాలని సూచించారు వివరాల నమోదులో ఎలాంటి పొరపాట్లు తేడాలు చోటుచేసుకోకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు నో మ్యాపింగ్ ఓటర్లు అనామలీస్ ఓటర్లకు సంబంధించిన అన్ని నోటీసులను సంబంధిత ఓటర్లకు వ్యక్తిగతంగా అందజేయాలని ఆదేశించారు నోటీసుల జారీ అందజేత విచారణ ఓటర్ల నుంచి ఆధారాల సేకరణ ఆన్‌లైన్‌లో వివరాల నమోదు తదితర ప్రతి దశను ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు కూడా ఓటు హక్కును కోల్పోకుండా అధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు

అదే సమయంలో అనర్హమైన లేదా తప్పుగా నమోదైన వివరాలను నిబంధనల ప్రకారం పరిశీలించి సరిదిద్దేలా చర్యలు చేపట్టాలని సూచించారు "అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే మన లక్ష్యం అని ఎస్ఐఆర్ ప్రక్రియలో పారదర్శకత నిష్పక్షపాతంగా వ్యవహరించడం నిబంధనలను కచ్చితంగా పాటించడం అత్యంత ముఖ్యమని" జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పేర్కొన్నారు ఈ పరిశీలనలో కోరుట్ల ఆర్డిఓ జీవాకర్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ తహసీల్దార్ బిఎల్ఓ లు తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

**కోరుట్ల సెప్టెంబర్ 18 (వుదయం ప్రతినిధి)**

కథలాపూర్ మండల కేంద్రంలో రాష్ట్ర జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలను మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పులి శిరీష హరిప్రసాద్ లు శాలువాలతో సన్మానించారు రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు సాధించిన గుండు విజయ్ కుమార్ (తాండ్రియాల)తో పాటు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్న టి మధు కుమార్ (పీజీహెచ్ఎం బొమ్మెన) కే శ్రీనివాస్ (పీఎస్‌హెచ్ఎం పోతారం) టి శ్రీనివాస్ (ఎస్జీటీ దుంపేట) ఎమ్ సాయిరెడ్డి (ఎస్జీటీ బొమ్మెన) పి రవి (ఎస్జీటీ పోసానిపేట) లను శాలువాలు కప్పి పుష్పగుచ్చాలు అందజేసి సన్మానించారు అనంతరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పులి శిరీష హరిప్రసాద్ మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైనదని కొనియాడారు మన మండల పరిధిలోని వివిధ పాఠశాలల్లో విధి నిర్వహణ చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ రాష్ట్ర జిల్లా స్థాయిల్లో ఉత్తమ అవార్డులను కైవసం చేసుకోవడం కథలాపూర్ మండలానికే గర్వకారణమని ఆమె పేర్కొన్నారు అవార్డులు సాధించిన ఉపాధ్యాయులు మిగతా వారికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని రాబోయే రోజుల్లో మరింత మంది ఉపాధ్యాయులు ఇలాంటి ఉన్నత పురస్కారాలు అందుకోవాలని ఆమె ఆకాంక్షించారు ఈకార్యక్రమంలో దులూర్ సర్పంచ్ ఎండి రజియా బేగం అజీమ్ వేములవాడ యువజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కాసోజీ వంశీ లింగరావు ఎండి రెహన్ వార్డు మెంబర్ లైశెట్టి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



## కేజీబీవీని ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**జగిత్యాల సెప్టెంబర్ 18 (వుదయం ప్రతినిధి)**

గొల్లపెల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) ను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థినులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు భోజనం నాణ్యత రుచితో పాటు విద్యార్థినులకు అందుతున్న ఆహారంపై వివరాలను సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.విద్యార్థినులకు నాణ్యమైన పరిశుభ్రమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు అనంతరం పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులతో మాట్లాడి వారి విద్యాభ్యాసం పరీక్షల సన్నద్ధతపై మార్గ నిర్దేశం చేశారు పదో తరగతి పరీక్షలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థినులు క్రమశిక్షణతో చదువుత సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఉపాధ్యాయులు విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ పరీక్షల కోసం అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని సూచించారు . విద్యార్థినులకు అందుతున్న విద్య వసతి భోజనం తదితర సౌకర్యాలను నిరంతరం పర్యవేక్షిస్తూ ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు ఈ పరిశీలనలో తహసీల్దార్ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ పిల్లలతో సరదాగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్

**బుజ్జి బుజ్జి మాటలకు మురిసిన కలెక్టర్.. చిన్నారులకు అభినందించినలు...**

**కోరుట్ల సెప్టెంబర్ 18 (వుదయం ప్రతినిధి)**



కథలాపూర్ మండలం ఇప్పపెల్లి గ్రామంలోని అంగన్వాడీ చిన్నారులతో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ సరదాగా ముచ్చటిస్తూ సందడి చేశారు అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ చిన్నారుల వద్దకు వెళ్లి ఆప్యాయంగా పలకరించారు వారి పేర్లు చదువు ఇష్టమైన ఆటలు పాటల గురించి అడిగి తెలుసుకున్నారు కలెక్టర్ అడిగిన ప్రశ్నలకు చిన్నారులు తమదైన శైలిలో బుజ్జి బుజ్జి సమాధానాలు ఇచ్చారు చిన్నారుల సమాధానాలు విన్న కలెక్టర్ సంతోషం వ్యక్తం చేస్తూ వారిని అభినందించారు కొంతమంది చిన్నారులు ధైర్యంగా ఎబిసిడి లు 1 2 3 లు చెప్పి తమ ప్రతిభను ప్రదర్శించారు పిల్లల చురుకుదనం సమయస్ఫూర్తిని చూసి కలెక్టర్ మురిసిపోయారు చిన్నారులతో కాసేపు సరదాగా గడుపుతూ వారిలో ఉత్సాహాన్ని నింపారు కలెక్టర్ తమతో ఆప్యాయంగా మాట్లాడటంతో చిన్నారులు మరింత ఉత్సాహంగా స్పందించారు వారి కేరింతలు నవ్వులతో అంగన్వాడీ కేంద్రం సందడిగా మారింది ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అందుతున్న సౌకర్యాలను కలెక్టర్ పరిశీలించారు పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం మెనూ అమలు పరిశుభ్రత తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు చిన్నారుల ఆరోగ్యం పోషణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిబ్బందికి సూచించారు అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని తెలిపారు ఆటపాటల ద్వారా చిన్నారుల్లో అభ్యసన ఆసక్తిని పెంపొందించాలని సూచించారు పిల్లల సమగ్ర అభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు

చిన్నారులకు విద్యతో పాటు మంచి అలవాట్లను అలవర్చాలని ఉపాధ్యాయులకు తెలిపారు వ్యక్తిగత పరిశుభ్రత ఆరోగ్యకరమైన ఆహారం చేతులు శుభ్రంగా కడుక్కోవడం వంటి అంశాలపై పిల్లలకు ఇప్పటి నుండే అవగాహన కల్పించాలని సూచించారు పిల్లల ప్రతిభను చిన్న వయస్సు నుంచే గుర్తించి ప్రోత్సహించాలన్నారు ప్రతి చిన్నారికి ప్రేమ ఆప్యాయతతో సేవలు అందించాలని అంగన్వాడీ సిబ్బందికి సూచించారు చిన్నారులతో మమేకమై వారి మాటలు వింటూ కలెక్టర్ సంతోషాన్ని వ్యక్తం చేశారు పిల్లలలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు కథలు పాటలు ఆటలు చిత్రలేఖనం వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు చిన్నారుల ఆరోగ్యం పోషణ ప్రాథమిక అభ్యసనంపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని తెలిపారు అంగన్వాడీ కేంద్రాల్లో పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు కలెక్టర్ తమతో సరదాగా ముచ్చటించడంతో చిన్నారుల్లో ఆనందం వెల్లివిరిసింది బుజ్జి మాటలతో సమాధానాలు చెబుతున్న చిన్నారులను చూసి కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు వారి ప్రతిభను మరింతగా ప్రోత్సహించాలని సిబ్బందికి సూచించారు చిన్నారుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో అంగన్వాడీ కేంద్రాల పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు పిల్లల సంక్షేమానికి ప్రభుత్వం అందిస్తున్న సేవలను సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు చిన్నారులతో కలెక్టర్ ఆప్యాయంగా ముచ్చటించిన దృశ్యం అక్కడ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది అధికారి హోదాను పక్కనపెట్టి పిల్లలతో కలిసి మెలిసి మాట్లాడిన తీరు స్థానిక ప్రజా ప్రతినిధులను ఉపాధ్యాయులను ఆకట్టుకుంది చిన్నారుల కేరింతలు నవ్వులతో అంగన్వాడీ కేంద్రం ఆహ్లాదకరంగా మారింది పిల్లల బుజ్జి సమాధానాలు కలెక్టర్‌ను సంతోషపరిచాయి చిన్నారుల చురుకుదనాన్ని అభినందిస్తూ వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని కలెక్టర్ ఆకాంక్షించారు పిల్లల ఆరోగ్యం విద్య పోషణకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన సూచించారు .

అంగన్వాడీ సిబ్బంది అంకితభావంతో పని చేయాలని తెలిపారు ప్రతి చిన్నారికి మెరుగైన బాల్యాన్ని అందించేందుకు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు చిన్నారుల ముఖాల్లో చిరునవ్వులు కనిపించేలా అంగన్వాడీ కేంద్రాల్లో సానుకూల వాతావరణం ఉండాలని తెలిపారు అదేవిధంగా గ్రామంలో నిర్మిస్తున్న వివో భవనాన్ని పరిశీలించి పూర్తి స్థాయిలో పనులు చేసి భవనం ప్రారంభత్సవం చేసి వినియోగంలోకి తీసుకురావాలన్నారు గ్రామంలోని జనాభా మహిళా సంఘాల వివరాలు గ్రామంలో ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి పనుల వివరాలను సర్పంచ్ సంబ నవీన్ ను కలెక్టర్ కు వివరించారు అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేసి గ్రామభివృద్ధిలో పాలు పంచుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో జీవాకర్ రెడ్డి డిఈవో కె రాము డిపివో మదన్ మోహన్ తహసీల్దార్ ఎంపిడివో ఇప్పపెల్లి గ్రామ సర్పంచ్ సంబ నవీన్ వార్డు సభ్యులు గ్రామస్థులు అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## పోక్సో కేసులో కఠిన తీర్పు.. నిందితుడికి 20 ఏళ్ల జైలు

**రాజన్న సిరిసిల్ల జిల్లా, సెప్టెంబర్ 18 (వుదయం ప్రతినిధి) :**



మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడిన కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష, రూ.1,000 జరిమానా విధిస్తూ సిరిసిల్ల పోక్సో కోర్టు న్యాయమూర్తి రాధికా జైస్వాల్ శుక్రవారం తీర్పు వెలువరించినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు. ఎల్లారెడ్డిపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఓ మైనర్ బాలికను మధ్యప్రదేశ్‌కు చెందిన చతుర్ సింగ్ మున్నా లైంగికంగా వేధించినట్లు ఫిర్యాదు అందింది. బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు అప్పటి ఎల్లారెడ్డిపేట సీఐ బన్సీలాల్ కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్‌కు తరలించారు. అప్పటి డీఎస్పీ చంద్రశేఖర్ దర్యాప్తు పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు.విచారణలో భాగంగా కోర్టు మానిటరింగ్ ఎస్ఐ శ్రవణ్‌యాదవ్ ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ శ్రీనివాస్, కోర్టు మానిటరింగ్ కానిస్టేబుల్ నవీన్, పోక్సో కోర్టు కానిస్టేబుల్ వెన్నెల 19 మంది సాక్షులను కోర్టులో ప్రవేశ పెట్టారు. ప్రాసిక్యూషన్ తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ జాన్సీ వాదనలు వినిపించారు. శాస్త్రీయ ఆధారాలు, సాక్షులను పరిశీలించిన న్యాయస్థానం నేరం రుజువైనట్లు నిర్ధారించి నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష, రూ.1,000 జరిమానా విధించింది.

**మహిళలు నిర్భయంగా పోలీసులను ఆశ్రయించాలి**

మహిళలు, విద్యార్థినుల భద్రతకు పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని ఎస్పీ తెలిపారు. వేధింపులు, అన్యాయం ఎదురైతే మహిళలు, విద్యార్థినులు నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని సూచించారు. నేరానికి పాల్పడిన వారు ఎవరైనా చట్టం నుంచి తప్పించుకోలేరని పేర్కొన్నారు. సమర్థవంతమైన దర్యాప్తు, ప్రాసిక్యూషన్ సమన్వయంతో నిందితులకు కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు,నిందితుడికి శిక్ష పడేలా పకడ్బందీగా దర్యాప్తు, ప్రాసిక్యూషన్ నిర్వహించిన అధికారులను ఎస్పీ అభినందించారు. అప్పటి, ప్రస్తుత సిరిసిల్ల డీఎస్పీలు చంద్రశేఖర్, నాగేంద్రచారి, అప్పటి, ప్రస్తుత సీఐలు బన్సీలాల్, వెంకటేష్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ జాన్సీ, కోర్టు మానిటరింగ్ ఎస్ఐ శ్రవణ్‌యాదవ్, ఎల్లారెడ్డిపేట ఎస్ఐ రమేష్, కోర్టు కానిస్టేబుల్ శ్రీనివాస్, సీఎంఎస్ కానిస్టేబుల్ నవీన్, పోక్సో కోర్టు కానిస్టేబుల్ వెన్నెల, భరోసా కేంద్రం లీగల్ సపోర్ట్ పర్సన్ లహరికను అభినందించారు.

# గణనాథుని ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

- పలు గణనాథులను దర్శించుకున్న వెలిచాల రాజేందర్‌రావు దంపతులు
- హనుమాన్ ఆలయ పునర్నిర్మాణానికి రూ.5 లక్షల విరాళం ప్రకటన



**కరీంనగర్ సెప్టెంబర్ 18 (వుదయం ప్రతినిధి):**

విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో కరీంనగర్ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు ఆకాంక్షించారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆయన తన సతీమణి రేఖతో కలిసి నగరంలోని పలు గణేష్ మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జ్యోతినగర్‌లోని హనుమాన్ సంతోష్ మాత ఆలయంలో గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ప్రకాశం గంజ్, కోతిరాంపూర్, వెంకటేశ్వర కాలనీ, హౌసింగ్ బోర్డు కాలనీ, భారత్ టాకీస్ సమీపంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను దర్శించుకున్నారు. ఆయా మండపాల వద్ద నిర్వాహకులు, కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజలు రాజేందర్‌రావు దంపతులకు ఘన స్వాగతం పలికి శాలువా లతో సత్కరించారు. ఈ సందర్భంగా రాజేందర్‌రావు మాట్లాడుతూ కరీంనగర్ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని గణనాథుడిని ప్రార్థించినట్లు తెలిపారు. నగరంలో వినాయక ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయని పేర్కొన్నారు.

**హనుమాన్ ఆలయ పునర్నిర్మాణానికి రూ.5 లక్షలు**

జ్యోతినగర్‌లోని హనుమాన్ సంతోష్ మాత ఆలయంలో పునర్నిర్మాణం చేపడుతున్న హనుమాన్ ఆలయానికి తమ వంతు సహాయంగా రూ.5 లక్షల విరాళం అందిస్తామని వెలిచాల రాజేందర్‌రావు–రేఖ దంపతులు ప్రకటించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వారు మాట్లాడుతూ హనుమాన్ సంతోష్ మాత ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఆలయ అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ముందుంటామని పేర్కొన్నారు. హనుమాన్ ఆలయ పునర్నిర్మాణానికి రూ.5 లక్షల విరాళం ప్రకటించడంపై స్థానిక కార్పొరేటర్ పడాల శ్రీజ అజయ్, ఆలయ కమిటీ ప్రతినిధులు రాజేందర్‌రావు దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న, కార్పొరేటర్లు పడాల శ్రీజ అజయ్, పడిశెట్టి వసంత లక్ష్మి భూమయ్య, ఆకుల నందిని ఉదయ్, కాంగ్రెస్ నాయకులు, సర్పంచ్ నిమ్మల అంజన్న, ఆకుల ప్రకాష్, వేల్పుల వెంకటేష్, మిడిదొడ్డి కపిల్ మాధవ్, సముద్రాల రమణారావు, అనంతుల రమేష్, తిప్పర్తి శ్రీనివాస్, బోనాల అశోక్, కాలిపాక కనకరాజు, కర్రె పావని, వెలిచాల యువసేన జిల్లా అధ్యక్షుడు కాసారపు కిరణ్ కుమార్, పొరండ్ల రమేష్, పెద్దపల్లి గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి సాగుపై పోలీసుల ఉక్కుపాదం

- రూ.38.50 లక్షల విలువైన 385 మొక్కలు స్వాధీనం
- ఇద్దరిపై కేసులు
- ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 18 (వుదయం ప్రతినిధి):**

జిల్లాలో అక్రమ గంజాయి సాగుపై ఆదిలాబాద్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. పొటంలొద్ది గ్రామ శివారులో గుట్టుచప్పుడు కాకుండా సాగు చేస్తున్న రూ.38.50 లక్షల విలువైన 385 గంజాయి మొక్కలను పోలీసులు మెరుపు దాడి చేసి స్వాధీనం చేసుకున్నారు. అక్రమ సాగుకు పాల్పడుతున్న ఇద్దరిపై ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసులు నమోదు చేశారు. గురువారం ఆదిలాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఈ వివరాలను వెల్లడించారు. జిల్లాలో అక్రమ గంజాయి సాగు, రవాణా నెట్‌వర్క్‌లను పూర్తిగా సమూలంగా పాతరేసేందుకు అత్యంత కఠినమైన చర్యలకు శ్రీకారం చుట్టామని ఆయన తెలిపారు. కేవలం అక్రమార్కులను పట్టుకోవడమే కాకుండా, వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు సైతం కట్ చేయించే దిశగా సరికొత్త వ్యూహంతో ముందుకు వెళ్తున్నట్లు ఎస్పీ వివరించారు. పొటంలొద్ది గ్రామానికి చెందిన మెస్రం గంగారాం పటేల్ తన పొలంలో 315 మొక్కలు, అలాగే మెస్రం నాగు తన పొలంలో 70 మొక్కలను సాగు చేస్తున్నట్లు దర్యాప్తులో తేలిందన్నారు. ప్రస్తుతం పరారీలో ఉన్న ఈ ఇద్దరు నిందితుల కోసం గాలింపు చర్యలు వేగవంతం చేశామని చెప్పారు.

జిల్లావ్యాప్తంగా సుమారు 250 ఎకరాల్లో గంజాయి సాగు జరుగుతున్నట్లు ప్రాథమికంగా గుర్తించామని, ఇలాంటి అక్రమ సాగుకు పాల్పడే రైతులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సిఫారసు చేస్తున్నట్లు ఎస్పీ స్పష్టం చేశారు. గంజాయి సమాచారం కోసం 8712659973 వాట్సాప్ నంబర్‌ను కేటాయించామని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి నగదు బహుమతి ఇస్తామన్నారు. అలాగే గంజాయికి బానిసలైన యువతకు డీ–అడిక్షన్ కేంద్రాల ద్వారా చికిత్స అందిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో డీఎస్పీ ఎల్.జీవన్‌రెడ్డి, రూరల్ సీఐ రహీం పాషా, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్, రూరల్ ఎస్ఐ వి.విష్ణువర్ధన్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

- 18 మంది సాక్షుల వాంగ్మూలాలు.. శాస్త్రీయ ఆధారాలతో నేర నిరూపణ
- రూ.10 వేల జరిమానా విధించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి
- పోలీసుల సమర్థ దర్యాప్తు, ప్రాసిక్యూషన్ సమన్వయంతో తీర్పు

**వేములవాడ, సెప్టెంబరు 18 (వుదయం ప్రతినిధి) :**



హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు పడింది. పకడ్బందీ దర్యాప్తు, శాస్త్రీయ, సాంకేతిక ఆధారాలు, సాక్షుల వాంగ్మూలాలతో నేరాన్ని నిరూపించడంతో జిల్లా ప్రధాన న్యాయస్థానం సంచలన తీర్పు వెలువరించింది, వేములవాడ పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఐదు సంవత్సరాల క్రితం జరిగిన హత్య కేసులో నిందితుడు రాజ్‌కుమార్‌కు జీవిత ఖైదుతో పాటు రూ.10 వేల జరిమానా విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీరజ శుక్రవారం తీర్పు వెల్లడించారు. వేములవాడ పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన రాజ్‌కుమార్, శ్రీనివాస్‌గౌడ్ మధ్య గతంలో వివాదాలు ఉండేవి ఈ క్రమంలో తరచూ గొడవలు జరిగేవి. ఐదు సంవత్సరాల క్రితం పనినిమిత్తం వెళ్తున్న శ్రీనివాస్‌గౌడ్‌పై రాజ్‌కుమార్ గొడ్డలితో దాడి చేయగా తీవ్ర గాయాల పాలైన శ్రీనివాస్‌గౌడ్ మృతి చెందాడు, మృతుడి భార్య పుదారి వసంత ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి వేములవాడ సీఐ వెంకటేశ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు, ఆధారాలను సేకరించి నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. అనంతరం కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు, కేసు విచారణలో భాగంగా 18 మంది సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టారు, శాస్త్రీయ, సాంకేతిక ఆధారాలతో పాటు సాక్షుల వాంగ్మూలాలను ప్రాసిక్యూషన్ సమర్పించింది. కేసు దర్యాప్తు, విచారణ ప్రక్రియను కోర్టు మానిటరింగ్ ఎస్ఐ శ్రవణ్‌యాదవ్ ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ మహేందర్, సీఎంఎస్ కానిస్టేబుల్ నవీన్ సమన్వయంతో కొనసాగించారు. ప్రాసిక్యూషన్ తరపున అప్పటి పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాస్, ప్రస్తుత పబ్లిక్ ప్రాసిక్యూటర్ రజనీకాంత్ వాదనలు వినిపించారు,సాక్షుల వాంగ్మూలాలు, శాస్త్రీయ, సాంకేతిక ఆధారాలను పరిశీలించిన అనంతరం నిందితుడు రాజ్‌కుమార్ నేరానికి పాల్పడినట్లు నిర్ధారించిన న్యాయస్థానం జీవిత ఖైదుతో పాటు రూ.10 వేల జరిమానా విధించింది.

**నేరస్తులు శిక్ష నుంచి తప్పించుకోలేరు..!**

నేరాలకు పాల్పడిన వారు చట్టం నుంచి తప్పించుకోలేరని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు. సమర్థవంతమైన దర్యాప్తు, పటిష్ఠమైన సాక్ష్యాధారాల సేకరణ, ప్రాసిక్యూషన్‌తో సమన్వయం ద్వారా నేరస్తులకు శిక్ష పడేలా పోలీసులు చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు. శిక్షల ద్వారా నేరాల నియంత్రణకు, సమాజంలో చట్టంపై విశ్వాసం పెంపొందించడానికి దోహదం అవుతుందని తెలిపారు,కేసును పకడ్బందీగా దర్యాప్తు చేసి నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన అప్పటి వేములవాడ సీఐ వెంకటేశ్, ప్రస్తుత సీఐ బి.వీరప్రసాద్, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు శ్రీనివాస్, రజనీకాంత్, కోర్టు మానిటరింగ్ ఎస్ఐ శ్రవణ్‌యాదవ్, కోర్టు కానిస్టేబుల్ మహేందర్, సీఎంఎస్ కానిస్టేబుల్ నవీన్‌లను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.



# రీ సర్వేతో రైతులకు మేలు

**అదనపు కలెక్టర్ ఎం డేవిడ్**

**ఆసిఫాబాద్ ( వుదయం ప్రతినిధి)**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలంలోని భూ సమస్యల పరిష్కారంలో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీ సర్వేతో రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్ అన్నారు. కౌటాల మండలం బాలేపల్లి గ్రామ శివారులో చేపట్టిన రీ సర్వే ప్రక్రియను జిల్లా భూ కొలతల అధికారి వినయ్ కుమార్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నక్షాలు లేని గ్రామాలలో రీ సర్వే నిర్వహించడం జరుగుతుందని, భవిష్యత్తులో రైతుల మధ్య గెట్ల తగాదాలు ఉండవని, రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు. రికార్డులలో ఉన్నట్టుగా మోకా మీద భూమి విస్తీర్ణం ఉంటుందని, ఎలాంటి భూతగాదాలకు ఆస్కారం లేకుండా అధికారులు సర్వే ప్రక్రియను సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ రెవెన్యూ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి వేడుకల్లో ఆర్యవైశ్య మహిళల కుంకుమ పూజలు

**ధర్మపురి సెప్టెంబర్18(వుదయం ప్రతినిధి):**



పట్టణంలో వినాయక చవితి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతోనిర్వహిస్తున్నారు. శుక్రవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యం లో వినాయకునికి ప్రత్యేక పూజలతో పాటు విశేషంగా కుంకుమ పూజలు నిర్వహించారు.ఈ ఆధ్యాత్మిక కార్య క్రమంలో మహిళలు పెద్ద ఎత్తున, ఉత్సాహంగా పాల్గొని విఘ్నేశుని కృపకు పాత్రులయ్యారు.ఈ వేడుకల్లో భాగంగా భక్తులు ప్రత్యేక పూజా కార్య క్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్య వైశ్య సంఘం మండల అధ్య క్షుడు సాయిని. శ్రీనివాస్,పట్టణ అధ్యక్షుడు అధ్యక్షులు పిన్నా శ్రీనివాస్ తదితరులు పాల్గొని పూజా కార్యక్రమాలను పర్య వేక్షించా రు.ఈ కార్యక్రమంలో కూరగాయల సంతోష్ కుమార్, చౌడారపు.సతీష్, పప్పుల.శ్రీని వాస్,గుణిశెట్టి.రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# సింహాచలం జగన్ కుటుంబాన్ని ఆదుకున్న బిఆర్ఎస్

- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రత్యేక చొరవతో
- రూ. 10 లక్షల ఆర్థిక సాయం అందజేత
- కుటుంబానికి అండగా ఉంటామని కేటీఆర్ భరోసా

**ధర్మపురి సెప్టెంబర్ 18(వు దయం ప్రతినిధి):**



ఆర్థిక ఇబ్బందులతో ఇటీవల ఆత్మ హత్య చేసుకున్న ఎండపెల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు సింహాచలం జగన్ కుటుంబాన్ని పార్టీ అదుకుంది. బాధిత కుటుం బానికి పార్టీ తరపున రూ.10 లక్షల ఆర్థిక సహాయాన్ని బిఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వ కుంట్ల తారక రామారావు అం జేశారు. ఇది వరకు ఎండపెల్లి మండల అధ్యక్షులుగా సేవలందించిన సింహాచలం జగన్ ఆర్థిక ఇబ్బందుల కారణంగా బలవన్మ రణానికి పాల్పడ్డారు.ఈ విష యాన్ని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కేటీఆర్ దృష్టికి తీసు కెళ్లారు.జగన్ ఆత్మహత్యకు దారితీసిన పరిస్థితులను వివరించి, ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. దీనిపై కేటీఆర్ వెంటనే స్పందించారు. పార్టీ కార్యకర్తలు ఎవరూ ఎలాంటి పరిస్థి తుల్లోనూ ఆత్మ హత్యలకు పాల్పడవద్దని విజ్ఞప్తి చేశారు.సింహాచలం జగన్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కష్ట కాలంలో పార్టీ ఆ కుటుంబానికి ఎల్ల ప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇస్తూ రూ.10 లక్షల ఆర్థిక సహా యాన్ని ప్రకటించి అందించారు.ఈ కార్యక్ర మంలో మండల నాయకులు ఏలేటి కృష్ణారెడ్డి, గాజుల మల్లేశం,మారం జలంద ర్ రెడ్డి,కల్వల గంగాధర్ రావు, ముత్యం బలరాంరెడ్డి, రాంచం దర్ గౌడ్,మాధవరావు, సందీప్, కల్వల తేజ, దూస గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# హిందూ పండుగలకు, హిందూ ఆచారాలకు ఆంక్షలు విధిస్తే సహించం శివాజీ సేన కరీంనగర్



**రామడుగు, 18 సెప్టెంబర్( వు దయం ప్రతినిధి)**

కరీంనగర్ జిల్లా కొత్తపెల్లి రామాలయంలో శివాజీ సేన కరీంనగర్ పిలుపుమేరకు రామడుగు మండలం వెలిచాల గ్రామానికి చెందిన హిందుత్వవాది పూదరి తిరుపతి రూపొందించిన గణేష్ మండపాలలో ఏర్పాటు చేసే ఫ్లెక్సీ లను వనవాసి పరశురాం సార్ తెలంగాణ శివాజీ సేన రాష్ట్ర అధ్యక్షులు తోట మధుకర్ నాయకులు వేముల చంద్రశేఖర్ శివాజీ సేనా జిల్లా అధ్యక్షులు వన్నారం అక్షయ్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గణేష్ మండపంలో లోకమాన్య బాలగంగాధర్ తిలక్ గారి, శివాజీ యొక్క పోస్టర్లను గాని ఫ్లెక్సీలను గాని ఏర్పాటు చేసుకోవాలని గణేష్ మండప నిర్వాహకులను కోరారు బ్రిటిష్ పాలనలో 1893లో బాలగంగాధర్ తిలక్ హిందువులలో ఐక్యత కోసం గణేష్ ఉత్సవాలను ఏర్పాటు చేశారు

అదేవిధంగా ప్రతి యువకుడు చత్రపతి శివాజీ లాగా హిందూవులకు జరుగుతున్నా అన్యాయాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూర మహిపాల్ రెడ్డి గారు, కొత్తపెల్లి మండల అధ్యక్షులు చిట్యాల శ్రీనివాస్ , దికొండ అన్వేష్ సిరిపురం సాగర్ పెద్దలు బండ కిషన్ రెడ్డి స్వర్గం మునిందర్ స్వర్గం సురేంద్రనాథ్ , ఉమ్మెంతలా లక్ష్మారెడ్డి ఉప్పు శ్రీనివాస్ కాడే నర్సింగం పెంటి రాజమౌళి పొన్నం శ్రీనివాస్ వీర్ల రామచంద్ర రావు,ఎన్నం సురేందర్ శివాజీ సేన జిల్లా ఉపాధ్యక్షులు గుండె వెంకటేష్ జిల్లా ప్రచార కార్యదర్శి కారుపాకల నరేష్ , జిల్లా కార్యవర్గ సభ్యులు బండారి వినోద్ రామడుగు మండల అధ్యక్షులు ఎడవల్లి లక్ష్మణ్ గంగాధర మండల అధ్యక్షులు చిందం అంజన్ కుమార్ , చొప్పదండి మండల అధ్యక్షులు రామడుగు రవి కరీంనగర్ రూరల్ మండల అధ్యక్షులు మెర్గవేణి శ్రీకాంత్ రాగంపేట గ్రామ అధ్యక్షులు రాచకొండ ఉమేష్ రామడుగు గ్రామ అధ్యక్షులు ఉత్తెమ్ సాయి దేశారాజపల్లి గ్రామ అధ్యక్షులు అవుదుర్తి శ్రీకాంత్ నిఖిల్ , జాడి వంశీ వన్నారం గ్రామ అధ్యక్షులు బోనాల రాజు హిమ్మత్ నగర్ గ్రామ అధ్యక్షులు కళ్యాణ్ సీనియర్ సిటిజన్స్ తదితరులు పాల్గొన్నారు.

# హరిపురంలో భక్తిశ్రద్ధల మధ్య కుంకుమ పూజ

**ముత్తారం సెప్టెంబర్ 18(వుదయం ప్రతినిధి):**



గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ముత్తారం మండలం హరిపురం గ్రామంలోని శ్రీ విఘ్నేశ్వర స్వామి కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం గణపతి మండపం వద్ద మహిళలతో కుంకుమ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.పండితుడు వేదమంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించగా,మహిళలు భక్తిశ్రద్ధలతో పాల్గొని గణనాథుడిని ఆరాధించారు.అనంతరం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించి భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు, కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు.



# చేయూత పింఛన్ దరఖాస్తుల పరిశీలన

**ఎంపీడీవో ప్రవీణ్ కుమార్**

**బెజ్జూర్ (వుదయం ప్రతినిధి)**

బెజ్జూరు మండలంలో చేయూత పింఛన్ కోసం 560 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఇట్టి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలన కోసం నలుగురు మండల స్థాయి అధికారులను ప్రభుత్వ ఆదేశాల మేరకు నియమించడం జరిగిందన్నారు. అందులో మండల అభివృద్ధి అధికారి ప్రవీణ్ కుమార్ తో పాటు మండల విద్యాధికారి సునీత, మండల వ్యవసాయ అధికారి నాగరాజు, డిప్యూటీ తహసిల్దార్ భీమ్లా నాయక్ లను నియమించడం జరిగిందన్నారు. ఇట్టి అధికారులు శుక్రవారం నాటికి 86 దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిందని ఎంపీడీవో తెలిపారు. శుక్రవారం లంబాడి గూడ రెబ్బెన గ్రామ పంచాయతీలలో క్షేత్రస్థాయిలో పింఛన్ దరఖాస్తులను పరిశీలించినట్లు ఆయన తెలిపారు.

# ఆదివాసీలకు ఇళ్ల పట్టాలు ఎప్పుడిస్తారు..?

**అసెంబ్లీలో ఆదిలాబాద్ ఎమ్మెల్యే నిలదీత**

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 18 (వుదయం ప్రతినిధి):**



ఏళ్ల తరబడి నివసిస్తున్న ఆదివాసీ కుటుంబాలకు ఇళ్ల పట్టాలు ఇవ్వకుండా ఇంకా ఎంతకాలం తాత్సారం చేస్తారంటూ ఆదిలాబాద్ ఎమ్మెల్యే శాసనసభ వేదికగా ప్రభుత్వాన్ని నిలదీశారు. కొమురం భీమ్ కాలనీలో నివసిస్తున్న ఆదివాసీలకు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఇళ్ల పట్టాలు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఆదివాసీలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుని.. వారి నివాసాలకు చట్టబద్ధమైన భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఏళ్లుగా అదే ప్రాంతంలో నివాసం ఉంటున్న కుటుంబాలకు పట్టాలు లేకపోవడంతో ఎదురవుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఆదివాసీల నివాస హక్కుకు భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. హామీలు ఇచ్చి వదిలేయకుండా పట్టాల మంజూరు ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని కోరారు. అదే సమయంలో నాయీ బ్రాహ్మణుల కులవృత్తిపై ఇతర వర్గాల పెత్తనాన్ని అరికట్టాలని, వారి వృత్తి, ఉపాధికి రక్షణ కల్పించాలని కోరారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని, ఆర్టీసీ కార్మికుల న్యాయమైన సమస్యలపై ప్రభుత్వం స్పందించాలని అసెంబ్లీలో ప్రస్తావించారు. ఆదివాసీల ఇళ్ల పట్టాల సమస్యకు తక్షణ పరిష్కారం చూపడంతో పాటు ఆయా వర్గాల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే కోరారు.

# ఎరువులు ముందస్తుగా బుక్ చేసుకోండి

**రైతులకు బుకింగ్ సౌకర్యాలపై మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ అవగాహన**

**పరకాల సెప్టెంబర్ 18 (వుదయం ప్రతినిధి):**

పరకాల మండలంలోని రైతులు ఎరువుల కోసం చివరి నిమిషంలో ఇబ్బందులు పడకుండా ముందస్తుగానే బుకింగ్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సోమరాతి శ్రీనివాస్ సూచించారు. రైతుల సౌకర్యార్థం ప్రభుత్వం పలు మార్గాల్లో ఎరువుల బుకింగ్‌కు అవకాశం కల్పించిందని ఆయన తెలిపారు. రైతులు తమకు సమీపంలోని వ్యవసాయ అధికారులను లేదా అధీకృత ఎరువుల డీలర్లను సంప్రదించి ఎలాంటి ఛార్జీలు లేకుండా ఉచితంగా ఎరువులను బుక్ చేసుకోవచ్చని శ్రీనివాస్ పేర్కొన్నారు. దీంతో పాటు సమీపంలోని గ్రామ సర్వీస్ సెంటర్ (సీఎస్‌సీ), మీ–సేవ కేంద్రాల ద్వారా కూడా బుకింగ్ చేసుకునే అవకాశం ఉందన్నారు. అయితే మీ–సేవ



కేంద్రం ద్వారా ఎరువులు బుక్ చేసుకున్నప్పుడు ప్రభుత్వం నిర్ణయించిన రూ.10 కనీస సేవా రుసుము చెల్లించాల్సి ఉంటుందని వివరించారు. రైతులు స్వయంగా ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకోవాలనుకుంటే Framework for Fertilizer Sale యాప్ ద్వారా కూడా ఎరువులను బుక్ చేసుకోవచ్చని తెలిపారు. రైతులు తమకు అవసరమైన ఎరువులను ముందుగానే బుక్ చేసుకోవడం ద్వారా సకాలంలో సరఫరా పొందేందుకు వీలుంటుందని శ్రీనివాస్ సూచించారు. పరకాల మండలంలోని రైతులందరూ అందుబాటులో ఉన్న ఈ బుకింగ్ సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని, ఎరువుల విషయంలో ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని ఆయన కోరారు.

# వరసిద్ధి వినాయకుడిని దర్శించుకున్న ఆర్‌డీఓ శ్రీనివాసరావు

**మంచిర్యాల/ సెప్టెంబర్ 18 (వుదయం ప్రతినిధి)**



చున్నంబట్టివాడ ఏరియాలో 100 ఫీట్ రోడ్డులో అంజనీపుత్ర ఎస్టేట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరసిద్ధి వినాయకుడిని మంచిర్యాల ఆర్‌డీఓ శ్రీనివాసరావు శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంజనిపుత్ర ఎస్టేట్స్ అధినేత గుర్రాల శ్రీధర్ ఆర్డిఓ శ్రీనివాసరావు ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉత్సవాల నిర్వహణను ఆయన అభినందించారు. తొమ్మిది రోజులపాటు అన్నదానం చేపట్టడం ప్రశంసనీయమని, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీ పెద్దలు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.



# ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడికి సన్మానం

**జన్నారం,సెప్టెంబర్ 18 (వుదయం విలేఖరి)**

ఎన్ఎస్‌యూఐ మంచిర్యాల జిల్లా అధ్యక్షునిగా సోహెల్ షాను నియమించిన సందర్భంగా ఆయనను కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. విద్యార్థి విభాగంలో చేసిన సేవలను గుర్తించి అధిష్టానం ఆయనకు ఈ పదవి కట్టబెట్టింది.ఈ సందర్భంగా ఆయనను శుక్రవారం రోజున జన్నారం మండల కేంద్రంలో వారు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.అనంతరం వారు మాట్లాడుతూ... నిర్మల్ జిల్లా అధ్యక్షులు, ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సహకారంతో భవిష్యత్తులో మరిన్ని పదవులు పొంది పార్టీకి మరిన్ని సేవలు అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ సయ్యద్ ఫసీ ఉల్లా ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు ఎండి రియాజుద్దీన్,వార్డు మెంబర్లు మోసిన్ షా ఖాన్, ఎంఎ రజాక్, నిర్మల్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎండి.అజ్మత్ ఖాన్,మాజీ వార్డు మెంబర్ గంగన్న యాదవ్, సీనియర్ నాయకులు నర్సింగరావు, విద్యార్థి విభాగం నాయకులు రాజేష్,ఎండి. శంషోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కపల్లిలో ఉచిత కంటి పరీక్షల కార్యక్రమం

**40 మందికి కళ్లద్దాల కోసం సిఫారసు, 8 మందికి ఉచిత కంటి శస్త్రచికిత్సలు**

**ఆసిఫాబాద్ ( వుదయం ప్రతినిధి )**



కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్‌పేట్ మండలం ఎల్కపల్లి గ్రామ సర్పంచ్ భక్తు రాంచందర్ ఆధ్వర్యంలో, జె.ఎస్. ఆప్టికల్, మంచిర్యాల వారి సహకారంతో, డాక్టర్ కే. జీవన్ కుమార్ సమక్షంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉచిత కంటి పరీక్షల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 80 మంది గ్రామస్తులు పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. పరీక్షల అనంతరం 40 మందికి కళ్లద్దాలు అవసరమని గుర్తించి, వాటి కోసం సిఫారసు చేశారు. మరో 8 మందిని కంటి శస్త్రచికిత్సలకు ఎంపిక చేసి, వారికి ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహించనున్నారు. గ్రామ ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించిన జె.ఎస్. ఆప్టికల్, మంచిర్యాల యాజమాన్యానికి, డాక్టర్ కే. జీవన్ కుమార్‌కు సర్పంచ్ భక్తు రాంచందర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామీణ ప్రజలకు కంటి ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతో పాటు, అవసరమైన వారికి వైద్య సహాయం అందించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు, సంక్షేమానికి ఎంతగానో దోహదపడిందని తెలిపారు.

# పౌష్టిక ఆహారమే శరీరానికి ఔషధం



**సర్పంచ్ అజ్మీర కళావతి**

**జన్నారం, సెప్టెంబర్ 18 (వుదయం విలేఖరి)**

సరైన పౌష్టికాహారం తీసుకుంటే అదే శరీరానికి ఔషధంగా పనిచేస్తుందని జన్నారం సర్పంచ్ అజ్మీర కళావతి నందు నాయక్ అన్నారు. శుక్రవారం రోజున మండలంలోని జన్నారం అంగన్వాడీ–2 కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు...ప్రతి ఒక్కరు సమతుల్యమైన ఆహారం తీసుకోవాలని,అలాగే మొదటి 1000 రోజులు మానవుని దశలో అత్యంత కీలకమని, గోల్డెన్ పీరియడ్ లాంటిదని ఆమె చెప్పారు. గర్భవతి కాలం నుండి పిల్లలకు 2 సంవత్సరాలు వచ్చే వరకు మంచి పౌష్టికాహారం ఇవ్వాలని, అదే బిడ్డ ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్ణయిస్తుందని, గర్భిణీ స్త్రీలు, పిల్లలు పౌష్టికాహారం తీసుకోవడంలో ఇంట్లో పురుషులు బాధ్యతగా సహకరించాలని ఆమె తెలిపారు.

అనంతరం గర్భిణులకు శ్రీమంతాలు, పిల్లలకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం, పోషణపై ప్రతిజ్ఞ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జన్నారం ఐసీడీఎస్ సూపర్వైజర్ పి.వాణి, గ్రామ ఉప సర్పంచ్ మహ్మద్ నయీం, వార్డు మెంబర్లు ఎండి అత్తర్, అంగన్వాడీ టీచర్లు సుజాత, పార్వతీ, సునీత, అంగన్వాడీ ఆయాలు, ఆశా కార్యకర్తలు,గర్భిణీలు పాల్గొన్నారు.

# సర్పంచుల చేతుల్లో.. గ్రామాల భవిష్యత్

- ప్రజలకు చేరువగా పాలన అందించాలి
- TPCC అధికార ప్రతినిధి ఏబీ శ్రీనివాస్

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 18 (వుదయం ప్రతినిధి):**



గ్రామాల అభివృద్ధిలో సర్పంచులు కీలక పాత్ర పోషించాలని, ప్రజలకు చేరువగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని TPCC అధికార ప్రతినిధి, ఆదిలాబాద్–ఆసిఫాబాద్ జిల్లాల కాంగ్రెస్ ఇన్‌చార్జి ఏబీ శ్రీనివాస్ అన్నారు. AICC ఇన్‌చార్జి కార్యదర్శి సచిన్ సావంత్ ఆదేశాల మేరకు శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని చిలుకూరి లక్ష్మి గార్డెన్‌లో రాజీవ్‌గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ (RGPRS) ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచులు, ఉప సర్పంచులకు 'సంఘటన్ సృజన్ అభియాన్'లో భాగంగా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా గ్రామ పంచాయతీల అభివృద్ధి, ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను చేరవేయడం, సర్పంచులు, ఉప సర్పంచుల బాధ్యతలు, హక్కులపై అవగాహన కల్పించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా ప్రజాప్రతినిధులు కృషి చేయాలని సూచించారు. గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచాలని, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని పిలుపునిచ్చారు.

**హామీల అమలుతో ముందుకు..**

అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏబీ శ్రీనివాస్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ముందుకు సాగుతోందన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.2 లక్షల వరకు రైతు రుణమాఫీ వంటి కార్యక్రమాలను అమలు చేశామని తెలిపారు. పేదల సంక్షేమం కోసం సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంపై అప్పుల భారం ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని తెలిపారు. 22ఏ భూముల అంశంపై ప్రభుత్వం సమగ్ర పరిశీలన చేపడుతోందని, కులగణనను రాష్ట్రంలో సమగ్రంగా నిర్వహించామని వివరించారు. ప్రతిపక్షాలు చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, RGPRS ప్రతినిధులు, సర్పంచులు, ఉప సర్పంచులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కంది అరికా గణిత ప్రతిభకు.. సింగపూర్ పిలుపు

**చిన్న వయసులోనే అరుదైన అవకాశం**

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 18 (వుదయం ప్రతినిధి):**



ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కంది శ్రీనివాస రెడ్డి, కంది మౌనా శ్రీనివాస రెడ్డి దంపతుల కుమార్తె కంది అరికా రెడ్డికి చిన్న వయసులోనే అంతర్జాతీయ స్థాయి గణిత పోటీలో పాల్గొనే అవకాశం దక్కింది. సింగపూర్ మ్యాథమెటికల్ సొసైటీ ఆధ్వర్యంలో 2027లో నిర్వహించనున్న సింగపూర్ మ్యాథమెటికల్ ఒలింపియాడ్ (SMO)కు అతి చిన్న వయసులోనే అర్హత సాధించారు. గణితంపై ఆసక్తి, ప్రతిభతో ఈ స్థాయి పోటీకి అర్హత సాధించడంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. 2027లో సింగపూర్‌లో జరిగే ఒలింపియాడ్‌లో అరికా రెడ్డి పాల్గొననున్నారు. ఆమె మరింత ప్రతిభ కనబరిచి మంచి ఫలితాలు సాధించాలని కుటుంబ సభ్యులు, సన్నిహితులు ఆకాంక్షించారు.

వుదయం

GENERAL | శనివారం,సెప్టెంబర్ 19, 2026 10

# కోనాపూర్‌లో 13 సీసీ కెమెరాలను ప్రారంభించిన జిల్లా ఎస్పీ

- నిరంతర నిఘాతో ప్రజలకు మరింత భద్రతా భరోసా
- కోనాపూర్‌ను స్ఫూర్తిగా తీసుకుని ఇతర గ్రామాలు కూడా ముందుకు రావాలి: జిల్లా ఎస్పీ

కామారెడ్డి, సెప్టెంబర్ 18 (వుదయం ప్రతినిధి):-

బాన్సువాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని కోనాపూర్ గ్రామంలో గ్రామ పాలకవర్గం, యువత, గ్రామ ప్రజల సమన్వయంతో ఏర్పాటు చేసిన 13 సీసీ కెమెరాలను జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర శుక్రవారం ప్రారంభించారు. కోనాపూర్ సర్పంచ్ ఎల్లగొని కిష్టవ్వ, బాన్సువాడ డీఎస్పీ పి. విఠల్ రెడ్డితో కలిసి జిల్లా ఎస్పీ సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ ఎస్‌హెచ్‌ఓ శ్రీధర్, గ్రామ పాలకవర్గ సభ్యులు, యువత, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజల భద్రత కోసం కోనాపూర్ గ్రామం తీసుకున్న చొరవ అభినందనీయమని అన్నారు. పోలీసులతో కలిసి ప్రజలు భద్రతా వ్యవస్థలో భాగస్వాములు కావడం ద్వారా గ్రామాల్లో నేర నియంత్రణ మరింత సమర్థవంతంగా సాధ్యమవుతుందని తెలిపారు. ముఖ్యంగా యువత సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించడం అభినందనీయమని, ఇది ఇతర గ్రామాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు. సీసీ కెమెరాలు నేరం జరిగిన అనంతరం నిందితులను గుర్తించేందుకు మాత్రమే కాకుండా, నేరాలు జరగకుండా ముందస్తు నిరోధక చర్యగా కూడా కీలకంగా పనిచేస్తాయని ఎస్పీ తెలిపారు. గ్రామంలోని ప్రధాన రహదారులు, ప్రవేశ–నిష్క్రమణ మార్గాలు, ముఖ్య కూడళ్లు, ప్రజల రాకపోకలు అధికంగా ఉండే ప్రాంతాల్లో నిరంతర నిఘా ఉండటం వల్ల అనుమానాస్పద కదలికలను గుర్తించి నేరాలకు అడ్డుకట్ట వేయడానికి వీలవుతుందని అన్నారు. నేరం జరిగిన సందర్భంలో సీసీ కెమెరాల దృశ్యాలు పోలీసులకు కీలక ఆధారాలుగా ఉపయోగపడతాయని తెలిపారు. నిందితుల కదలికలు, వారి ప్రయాణ మార్గాలు, నేరానికి సంబంధించిన ఇతర వివరాలను గుర్తించడంలో సీసీ కెమెరాలు దర్యాప్తుకు సాంకేతిక సహకారం అందిస్తాయని పేర్కొన్నారు. తద్వారా నేరాలను వేగంగా ఛేదించడంతో పాటు నిందితులను గుర్తించే పోలీసుల సామర్థ్యం మరింత బలోపేతమవుతుందని అన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా గ్రామంలో నిరంతర నిఘా వ్యవస్థ అందుబాటులోకి రావడంతో ప్రజలకు మరింత భద్రతా భరోసా కలుగుతుందని ఎస్పీ తెలిపారు. మహిళలు, పిల్లలు, వృద్ధులు సహా ప్రతి ఒక్కరికీ సురక్షిత వాతావరణం కల్పించడంలో సాంకేతిక నిఘా వ్యవస్థలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. "ప్రజల భద్రత కోసం పోలీసులు నిరంతరం పని చేస్తున్నారు. ప్రజలు కూడా పోలీసులతో భాగస్వాములై భద్రతా వ్యవస్థను బలోపేతం చేయాలి. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా నేరాల నివారణ, నిందితుల గుర్తింపు, దర్యాప్తులో సాంకేతిక ఆధారాల వినియోగం మరింత సమర్థవంతంగా సాధ్యమవుతుంది" అని జిల్లా ఎస్పీ అన్నారు. కోనాపూర్ గ్రామం చూపిన చొరవను అభినందించిన జిల్లా ఎస్పీ, ఇతర గ్రామాల పాలకవర్గాలు, యువత, ప్రజలు కూడా కోనాపూర్‌ను స్ఫూర్తిగా తీసుకుని తమ గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రజలు– పోలీసుల సమన్వయం, సాంకేతిక పరిజ్ఞానం, నిరంతర నిఘా కలిసినప్పుడే గ్రామాల భద్రత మరింత పటిష్ఠమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ డీఎస్పీ పి. విఠల్ రెడ్డి, బాన్సువాడ ఎస్‌హెచ్‌ఓ శ్రీధర్, కోనాపూర్ సర్పంచ్ ఎల్లగొని కిష్టవ్వ, గ్రామ పాలకవర్గ సభ్యులు, యువత, గ్రామస్తులు పాల్గొన్నారు.



## పేదల కళ్లలో ఆనంద వెలుగులు



డా. కొత్తపల్లి శ్రీనివాస్

ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి)

మానవత్వానికి నిలువుటద్దంలా శ్రీ కొత్తపల్లి వెంకటలక్ష్మి –చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటీ ఉచిత కంటి వైద్య సేవల ప్రయాణం నిరంతరాయంగా కొనసాగుతోంది. ప్రతి మంగళవారం కాగజ్‌నగర్ లోని కిమ్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరంలో భాగంగా ఈ వారం క్యాటరాక్ట్ (కంటి శుక్లాలు) సమస్యతో బాధపడుతున్న 14 మందికి సొసైటీ వ్యవస్థాపకులు డా. కొత్తపల్లి శ్రీనివాస్ తమ సొంత ఖర్చులతో సురక్షిత రవాణా సదుపాయం ఉచిత భోజన వసతి కల్పిస్తూ ఆపరేషన్ల నిమిత్తం బెల్లంపల్లి లయన్స్ కంటి ఆసుపత్రికి పంపించారు. ఈ సందర్భంగా డా. కొత్తపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ గత 9 సంవత్సరాలుగా మా తల్లి దండ్రుల జ్ఞాపకార్థం వేలాది మందికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించామని ఈ ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆపరేషన్ల ద్వారా తిరిగి చూపు పొందిన ప్రతి ఒక్కరూ కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న తమ చుట్టుపక్కల వారికి సమాచారం అందించి ఈ వైద్య శిబిరాలకు ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐ క్యాంప్ ఇంచార్జ్ గోపి మరియు కిమ్స్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆసిఫాబాద్ జిల్లా టీజేఏ నూతన కమిటీ ఎన్నిక

**జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి టీజేఏ జిల్లా కమిటీ స్పష్టం**



ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి)

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ నిరంతరం కృషి చేస్తుందని ఆ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడు పార్వతి సురేష్ అన్నారు. శుక్రవారం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఎన్నిక సమావేశం నిర్వహించారు.ముందుగా కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడు తుకారాం ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందడంతో ఆయనకు నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు ఉప్పల లక్ష్మణ్, రాష్ట్ర అధ్యక్షుడు రమణ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరీల ఆదేశాల మేరకు నూతన జిల్లా కమిటీని ప్రకటించారు.ఈ సందర్భంగా పార్వతి సురేష్ మాట్లాడుతూ జిల్లాలోని జర్నలిస్టులంతా ఐక్యంగా ఉంటూ తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ నిరంతరం పనిచేస్తోందన్నారు. నూతన కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేస్తూ సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను సంఘం దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తానన్నారు.నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుడు మీర్జా షఫీ ఉల్లా బేగ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిరే సోమన్న మాట్లాడుతూ తమపై నమ్మకంతో జిల్లా బాధ్యతలు అప్పగించినందుకు తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు ఉప్పల లక్ష్మణ్, రాష్ట్ర అధ్యక్షుడు రమణ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరీ, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు పార్వతి సురేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘం బలోపేతానికి కృషి చేస్తామని, జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.నూతన కమిటీలో జిల్లా ఉపాధ్యక్షులుగా షేక్ ఫజల్, దీకొండ సంజీవ్, ఎర్ర రాజశేఖర్, జిల్లా కార్యదర్శులుగా కుటికెల వెంకటస్వామి, సొల్ల సందీప్, కొత్తపల్లి రమేశ్, కే. శివ, జిల్లా ప్రచార కార్యదర్శిగా ఛాపలె మోరేశ్వర్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా వద్నాల సందీప్, సంయుక్త కార్యదర్శులుగా జాడి శ్రీనివాస్, లతకారి శంకర్, కోశాధికారిగా తంగాళ్లపల్లి తిరుపతి, కార్యవర్గ సభ్యులుగా కాచం గణేష్, అబ్దుల్ సఫీల్, సలాఉద్దీన్, అహ్మద్ అమీన్ ఎన్నికయ్యారు.

## ప్రకృతి వ్యవసాయంలో రైతులకు కూరగాయల సాగుపై అవగాహన

జన్నారం, సెప్టెంబర్ 18 (వుదయం విలేఖరి)



ప్రకృతిలో సహజ సిద్ధంగా దొరికే సేంద్రియ ఎరువుల ద్వారా కూరగాయలను సాగు చేసుకోవాలని ఏఈఓ అక్రమ్ సూచించారు.జాతీయ ప్రకృతి వ్యవసాయం మిషన్ లో భాగంగా జన్నారం క్లస్టర్ పరిధిలోని రైతులకు రసాయనాలను ఉపయోగించకుండా కూరగాయలు సాగు చేయడంపై ఆయన అవగాహన కల్పించారు.ఈ పద్ధతిలో ప్రకృతి సిద్ధంగా దొరికే సేంద్రియ ఎరువులతో కూరగాయల సాగు ద్వారా రైతులు క్రిమి సంహారక అవశేషాలు లేని నాణ్యమైన పంట ఉత్పత్తులను సాధించవచ్చని, తద్వారా అధిక ఆదాయం పొందవచ్చని, అలాగే కూరగాయలు సాగు చేసే రైతులకు ప్రభుత్వం ప్రోత్సాహకం కూడా అందజేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కృషి సఖిలు జక్కుల రజిత, అంజలి, రైతులు అయ్యోరు చంద్రమౌళి, నర్సయ్య, రాయమల్లు, మహిళా రైతులు, తదితరులు ఉన్నారు.

## చేతివృత్తుల అభివృద్ధికి.. చేయూతనందించేలా కృషి



**మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్‌రెడ్డి**

ఆదిలాబాద్, సెప్టెంబర్ 18 (వుదయం ప్రతినిధి):

తరతరాలుగా సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్న చేతివృత్తుల అభివృద్ధికి ప్రభుత్వ పరంగా చేయూతనందించేలా కృషి చేస్తానని ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని టీఎన్‌జీవోస్ గార్డెన్‌లో మరాఠీ విశ్వకర్మ వడ్రంగి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ భగవాన్ విశ్వకర్మ జయంతి వేడుకలకు శ్రీకాంత్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా విశ్వకర్మ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సంఘం సభ్యులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. విశ్వకర్మ భగవాన్ ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆరోగ్యం, ఐశ్వర్యం వెల్లివిరియాలని శ్రీకాంత్‌రెడ్డి ఆకాంక్షించారు. శ్రామికుల శ్రమకు గౌరవం, నైపుణ్యాలకు గుర్తింపు, సృజనాత్మకతకు ప్రోత్సాహం లభించేలా సమాజం ముందుకు సాగాలని అన్నారు. సంప్రదాయ వృత్తులను కాపాడుకుంటూనే ఆధునిక అవసరాలకు అనుగుణంగా వాటిని అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్, మాజీ మంత్రి జోగు రామన్న, మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ సుహాసినిరెడ్డి, బీసీ సంక్షేమ సంఘం నాయకుడు చిక్కాల దత్తు పాల్గొన్నారు.

## మున్నూరుకాపు సంఘం వెబ్‌సైట్ ఆవిష్కరణ



ఆసిఫాబాద్ ( వుదయం ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్రంలోని మున్నూరుకాపులను ఒకే తాటిపైకి తీసుకొచ్చి ఐక్యతను పెంపొందించేందుకు కుటుంబ సభ్యత్వం నమోదు ప్రత్యేక వెబ్‌సైట్ ఏర్పాటు చేసినట్లు తెలంగాణ మున్నూరుకాపు సంఘం పటేల్స్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొండా దేవయ్యపటేల్ తెలిపారు. శుక్రవారం కాగజ్‌నగర్ పట్టణంలోనీ పటేల్ గార్డెన్‌తో పాటు ఆసిఫాబాద్ పట్టణంలోని సంఘం కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు గజ్జల లక్ష్మణ్‌తో కలిసి వెబ్‌సైట్ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. అనంతరం నూతన పదవులు పొందిన ఆసిఫాబాద్ జిల్లా యూత్ అధ్యక్షుడు గాజుల ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి పూదారి సాయి (గోలేటి), కాగజ్‌నగర్ మండల అధ్యక్షుడు మేడిపల్లి రవి, వైస్ ప్రెసిడెంట్ పేరుక మహేష్, కాగజ్ నగర్ మండల యూత్ అధ్యక్షుడు పార్వతి సురేష్, ఉపాధ్యక్షుడు దెక్కపురి గోపాల్, పట్టణ అధ్యక్షుడు చిట్టంపల్లి అనిల్, ప్రధాన కార్యదర్శి పూదారి సాయి, కోశాధికారి పుల్లిశెట్టి వెంకటేష్‌లకు పదవులు అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బోరిగం రాజారాం, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోమ శేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి అనిశెట్టి సదాశివ్, సిర్పూర్ తాలూకా వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లి తిరుపతి, సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## గణేశ్ నిమజ్జనంలో అప్రమత్తంగా ఉండాలి



**మంచిర్యాల డిసిపి ఎగ్గడి భాస్కర్**

దండేపల్లి: సెప్టెంబర్ 18 (వుదయం విలేకరి)

గణేష్ నిమజ్జన ఉత్సవాల్లో అపశ్రుతులు చోటుచేసుకుండా నిర్వా హకులు,యువత పూర్తి అప్రమత్తంగా ఉండాలని మంచిర్యాల డిసిపి ఎగ్గడి భాస్కర్ సూచించారు శుక్రవారం దండేపల్లి మండలం గూడెం గోదావరి నిమజ్జన ప్రదేశాన్ని పరిశీలించారు.బుధవారం నిర్వహించిన నిమజ్జన కార్యక్రమంలో ఆరుగురు విద్యార్థులు చెరువులో మునిగి మృత్యువాత పడటం తీవ్ర విషాదం నింపింది.ఇలాంటి ఘటనలకు తావివ్వకుండా భక్తులు,ఉత్సవ కమిటీలు జాగ్రత్తలు పాటించాలని అన్నారు.ఎల్లంపల్లి ప్రాజెక్టులో పూర్తి స్థాయి నీటి మట్టం ఉండడం వల్ల గూడెం గోదావరి వద్ద స్టోరేజ్ ఎక్కువ ఉన్నది కాబట్టి ఎక్కువ విగ్రహాలు నిమజ్జనానికి వచ్చే అవకాశం ఉందని.భక్తులను ఉత్సవ కమిటీ సభ్యులను గోదావరిలోకి అనుమతించమని తెలిపారు నిమజ్జనం కోసం సరిపోయే బారీ క్రేన్లు,విద్యుత్తు బల్బులు,గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచనున్నట్లు వివరించారు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీగా పోలీసు బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు నిమజ్జనం కోసం వచ్చే భక్తులు అప్రమత్తంగా ఉండాలని.నిమజ్జన ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన బారికేడ్లను దాటి లోతైన ప్రాంతాల్లోకి వెళ్లకూడదని. ప్రమాదకర ప్రదేశాల్లో నిలబడి ఫొటోలు,సెల్ఫీలు తీసుకోవడం,నీటిలోకి దూకడం వంటి చర్యలకు దూరంగా ఉండాలి.

గణేశ్ విగ్రహాలను నిమజ్జన గూడెం గోదావరి కి తరలించే సమయంలో ట్రాక్టర్లు, లారీలు,ఇతర వాహనాల డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలి. వాహనాల్లో పరిమితికి మించి భక్తులను ఎక్కించుకోవద్దు. వాహనపత్రాలు,డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలి.నిమజ్జన వేడుకల్లో డ్రైవర్లు మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటాం.ప్రమాదకరంగా వేలాడుతున్న తీగలు,ఇతర సమస్యలు కనిపిస్తే వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించాలి.

**ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరి**

నిమజ్జనం సందర్భంగా ప్రధాన రహదారి,కూడళ్లలో ట్రాఫిక్ రద్దీ ఏర్పడే అవకాశం ఉన్నందున వాహనదారులు పోలీసుల సూచనలు పాటించాలి.ఊరేగింపునకు ఆటంకం కలిగించేలా రోడ్లపై వాహనాలను ఎక్కడపడితే అక్కడ నిలిపివేయొద్దు. అత్యవసర సేవలైన అంబులెన్స్లు,అగ్నిమాపక వాహనాలు,పోలీసు వాహనాలకు ఎలాంటి ఆటంకం కలగకుండా మార్గం కల్పించాలి. ఉత్సవ కమిటీలు తమ వలంటీర్లను ఏర్పాటు చేసుకుని భక్తులను క్రమబద్ధంగా నడిపించేందుకు సహకరించాలని సూచిస్తున్నారు. దీంతోపాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని,ప్లాస్టిక్ కవర్లు, పూజాసామగ్రి, పూలు,ఇతర వ్యర్థాలను నిర్దేశించిన ప్రదేశాల్లో వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఆర్ జె ప్రసాద్, లక్షెట్టిపేట సిఐ రమణమూర్తి, దండేపల్లి ఎస్ఐ రాజవర్ధన్, ఆర్ఐ బొద్దుల భూమన్న, సీనియర్ అసిస్టెంట్ అరుణ్, పంచాయతీ కార్యదర్శి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మందమర్రిలో ఉత్సాహంగా లాన్ టెన్నిస్ పోటీలు



మంచిర్యాల/మందమర్రి/రామకృష్ణాపూర్ /సెప్టెంబర్ 18(వుదయం ప్రతినిధి)

మందమర్రి ఏరియాలో సింగరేణి ఆధ్వర్యంలో 62వ వార్షిక క్రీడలు, సాంస్కృతిక పోటీల్లో భాగంగా ఎల్లందు క్లబ్‌లో లాన్ టెన్నిస్ పోటీలు ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథులుగా కెకె ఏజెంట్ ఎం.డి. ఖదీర్, ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్ హాజరై పోటీలను ప్రారంభించారు. ఉద్యోగుల ఆరోగ్యం, మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని వారు అన్నారు. కార్యక్రమంలో సీనియర్ పీఓ ఎం. కార్తీక్, స్పోర్ట్స్ కో–ఆర్డినేటర్ ఎస్. శివకృష్ణ, జనరల్ కెప్టెన్ షాక శ్రీను పాల్గొన్నారు.

## నాగిరెడ్డిపేట ఇన్‌చార్జి తహసీల్దార్‌గా వెంకట్‌రెడ్డి

**ఎల్లారెడ్డి డీటీ వెంకట్‌రెడ్డికి అదనపు బాధ్యతలు**



నాగిరెడ్డిపేట, సెప్టెంబర్ 18 (వుదయం):

నాగిరెడ్డిపేట మండల ఇన్‌చార్జి తహసీల్దార్‌గా ఎల్లారెడ్డి డిప్యూటీ తహసీల్దార్ (డీటీ) సి. వెంకట్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. నాగిరెడ్డిపేట తహసీల్దార్ బిక్షపతి వైద్య సెలవుపై వెళ్లడంతో ఆయన స్థానంలో వెంకట్‌రెడ్డికి ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు.

## సచిన్ సవంత్‌కు.. ఆడే గజేందర్ ఘన స్వాగతం



ఆదిలాబాద్, సెప్టెంబర్ 18 (వుదయం ప్రతినిధి):

ఆదిలాబాద్‌లో RGPRS ఆధ్వర్యంలో సర్పంచ్‌లకు నిర్వహించిన ఒక్కరోజు శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సవంత్‌కు బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, RGPRS జిల్లా అధ్యక్షుడు ఆడే గజేందర్ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సచిన్ సవంత్‌ను శాలువాతో సన్మానించి మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని సర్పంచ్‌లకు గ్రామ పాలన, స్థానిక సంస్థల నిర్వహణకు సంబంధించిన అంశాలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, RGPRS ప్రతినిధులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.



## వినాయక మండపాల వద్ద కుంకుమ పూజలు

దండేపల్లి: సెప్టెంబర్ 18 (వుదయం విలేకరి)

వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా దండేపల్లి మండల కేంద్రంలో ఆర్యవైశ్య మహిళలు, గూడెం సత్యనారాయణ స్వామి కాలనీలో మహిళలు భక్తి శ్రద్ధలతో గణనాథుడికి శుక్రవారం సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. వినాయక నవరాత్రుల సందర్భంగా మండపాలు మరియు స్థానిక ఆలయాల్లో గణపతికి ప్రత్యేక పూజలు, అష్టోత్తర శతనామాలతో కుంకుమార్చనలు జరిగాయి.ఈ పూజల్లో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని స్వామివారికి కుంకుమ పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.



## మృతుని కుటుంబానికి గల్ఫ్ కార్మికుల ఆర్థిక చేయూత

జన్నారం,సెప్టెంబర్ 18 (వుదయం విలేఖరి)

జన్నారం మండలంలోని కవ్వాల్ గ్రామానికి చెందిన తుడుం ఇందూరు గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మరణించాడు.దీంతో విషయం తెలుసుకున్న కవ్వాల్ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం రోజున ఇందూర్ కుటుంబ సభ్యులకు తక్షణ సహాయంగా పదివేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందించి కుటుంబానికి అండగా నిలిచారు.ఈ కార్యక్రమంలో గల్ఫ్ సభ్యులు పాల్గొన్నారు.



## మోడల్ స్కూల్ విద్యార్థులకు కొత్త యూనిఫాంలు

నాగిరెడ్డిపేట,వుదయం

గోపాల్‌పేట్ తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులకు ప్రభుత్వం సమకూర్చిన నూతన యూనిఫాంలను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. విద్యకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తూ విద్యార్థుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. పాఠశాల అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తామని సర్పంచ్ వంశీ కృష్ణగౌడ్ తెలిపారు. పాఠశాల ఆవరణలోని చెట్ల కొమ్మలను తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. బాలికల హాస్టల్ విద్యార్థులకు కాలేజ్ బ్యాగులు, ఒక జత బూట్లు, రెండు జతల సాక్సులు, స్టీల్ ప్లేట్, గ్లాస్, మగ్, గిన్నె, చెంచా తదితర వస్తువులను పంపిణీ చేశారు. మోడల్ స్కూల్స్ ప్రారంభమైన 14 ఏళ్లలో ఎన్నడూ లేనివిధంగా ఈ ఏడాది పాఠశాలలో 780 మంది విద్యార్థులు చేరారని ప్రిన్సిపాల్ రాంప్రసాద్ తెలిపారు. తల్లిదండ్రులు, దాతలు, అధికారులు అందిస్తున్న సహకారంతో పాఠశాల అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు.కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకట్‌రెడ్డి, ఏపీసీ చైర్‌పర్సన్ ఫౌజియా బేగం, ఉపాధ్యాయులు, హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియ సకాలంలో పూర్తి చేయాలి

**సబ్ కలెక్టర్ హర్ష చౌదరి**

ఆసిఫాబాద్ ( వుదయం ప్రతినిధి )



కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్నగర్ సబ్ కలెక్టర్ హర్ష చౌదరి శుక్రవారం పలు పోలింగ్ కేంద్రాల్లో సర్ ప్రక్రియను పరిశీలించారు. బెజ్జూర్ మండలం చిన్న సిద్దాపూర్ మర్దిడి గ్రామపంచాయతీలలో సర్ ప్రక్రియపై బిఎల్ ఓ లతో మాట్లాడారు. నోటీసులు వచ్చిన ఓటర్లను ఉదయం సాయంత్రం నేరుగా ఇంటికి వెళ్లి కలిసి సంబంధిత డాక్యుమెంట్లు సేకరించి సాధ్యమైనంత తొందరగా పూర్తి చేయాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు వచ్చేలా జాగ్రత్తగా ఓటరు నమోదు ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి తరగతి గదిలో విద్యార్థినీలతో మాట్లాడారు. పలు ప్రశ్నలు వేస్తూ సమాధానాలు రాబట్టారు. సరైన సమాధానాలు రాకపోవడంతో ఉపాధ్యాయులపై అసహనం వ్యక్తం చేశారు. తెలుగు ఉపాధ్యాయులు లేకపోవడంతో తెలుగు బోధన జరగడం లేదని విద్యార్థినిలు సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడు లేకపోవడమేమిటని ప్రధానోపాధ్యాయుని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆర్ఐ తిరుపతి ,వార్డెన్ శ్రీనివాస్, బి ఎల్ ఓ తిరుపతమ్మ, జిపిఓ మారుతి ,జావీద్ తదితరులు ఉన్నారు.

## కిషోర బాలబాలికలు ఆరోగ్యంపై శ్రద్ధపెట్టాలి

**జిల్లా డిప్యూటీ డీఎంహెచ్ఓ సుధాకర్ నాయక్**



లక్షెట్టిపేట, సెప్టెంబర్ 18 (వు దయం న్యూస్):

కిషోర బాలబాలికల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని మంచిర్యాల జిల్లా డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ సుధాకర్ నాయక్ అన్నారు.శుక్రవారం పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో కిషోర బాలబాలికల స్నేహపూర్వక వైద్య క్లినిక్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...10–19 ఏళ్ల వారికి కిషోర బాలబాలికల స్నేహపూర్వక క్లినిక్ ద్వారా వైద్య సేవలు, కౌన్సెలింగ్ అందిస్తున్నట్లు తెలిపారు.మండలంలోని అన్ని పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు, బాలబాలికల తల్లితండ్రులు ఈ ప్రత్యేక క్లినిక్ ను సద్వినియోగం చేసుకొని ఆరోగ్య వంతమైన యువభారతాన్ని సాకారం చేయాలని ఆయన పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆకుల శ్రీనివాస్, టీబీ సూపర్ వైజర్ సురేష్ , హెల్త్ అసిస్టెంట్ ఇసాక్ అహ్మద్,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## హమారా ప్రసాద్ దిష్టిబొమ్మ దహనం



బెజ్జూర్ (వుదయం ప్రతినిధి)

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండల కేంద్రంలో శుక్రవారం హమారా ప్రసాద్ దిష్టిబొమ్మను అంబేద్కర్ యువజన సంఘం నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో కుల మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన హమారా ప్రసాద్ పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. మహనీయులను కించపరిచే విధంగా మాట్లాడడం సరైన పద్ధతి కాదని, బావ ప్రకటన స్వచ్ఛ పేరుతో ఇష్ట రాజ్యాంగ మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న హమారా ప్రసాద్ పై ప్రభుత్వం వెంటనే కఠినమైన చర్యలు తీసుకోవాలని కేసు నమోదుచేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో మర్థిడి సర్పంచ్ మన్నెంపెల్లి మల్లేష్, కుమ్మరి పోశం ,దుర్గం దుర్గయ్య ,రామ్ టెంకి తిరుపతి ,డోంగ్రి చితురు, కోట పెంటయ్య ,దుర్గం శంకర్ ,జాడి అశోక్, రాంటెంకి దిలీప్ ,చునత్కార్ భాస్కర్, దుర్గం బేబీన్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్న టిప్పర్ లారీ సీజ్

**ఇద్దరి పై కేసు నమోదు**

హసన్‌పర్తి సెప్టెంబర్ 18 (వుదయం ప్రతినిధి):

మండల పరిధిలో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా గ్రావెల్ (మట్టి) రవాణా చేస్తున్న ఒక టిప్పర్ లారీని పోలీసులు స్వాధీనం చేసుకుని, డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. కేసు వివరాల్లోకి వెళితే.. ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు శుక్రవారం హసన్‌పర్తి పోలీసు స్టేషన్ ఏఎస్ఐ ఆర్. మల్లికార్జున్ తమ సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహించారు. సాయంత్రం 17:15 గంటల సమయంలో నల్లగుట్ట వై–జంక్షన్ వద్ద గ్రావెల్ లోడ్‌తో వెళ్తున్న ఒక టిప్పర్ లారీని అనుమానాస్పదంగా గుర్తించి తనిఖీ చేశారు. డ్రైవర్‌ను విచారించగా ఎటువంటి ప్రభుత్వ అనుమతి పత్రాలు లేకుండా లదేల్ల గ్రామం నుండి అక్రమంగా గ్రానైట్ ను తరలిస్తున్నట్లు అంగీకరించాడు. నిశితుల వివరాలు, జంగిలి శ్రీను, తండ్రీ పేరు స్వామి, వయస్సు39, వృత్తి: టిప్పర్ డ్రైవర్, చెన్నారావుపేట గ్రామానికి చెందిన నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. పెండ్యాల భిక్షపతి తండ్రీ పేరు ఐలయ్య, వయస్సు 48 ఏళ్లు, వృత్తి, వ్యాపారం, 'వరంగల్, టిప్పర్ యజమాని. స్వాధీనం చేసుకున్న గ్రావెల్ లోడ్‌తో ఉన్న టిప్పర్ లారీ రిజిస్ట్రేషన్ నెంబర్: AP–39 TN–8388 గల వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. డ్రైవర్‌ను స్వాధీనం చేసుకున్న వాహనాన్ని హసన్‌పర్తి పోలీస్ స్టేషన్‌కు తరలించి చట్టరీత్యా చర్యలు చేపట్టారు. సమాజంలో ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమ మైనింగ్ మరియు రవాణాకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హసన్పర్తి ఇన్స్పెక్టర్ ఎ. మహేందర్ హెచ్చరించారు.

## హలో జర్నలిస్ట్... చలో మల్లాపూర్...

మల్లాపూర్ సెప్టెంబర్ 18 (వుదయం విలేకరి)

కోరుట్ల నియోజకవర్గం మల్లాపూర్ మండలం సీనియర్ పాత్రికేయుడు రుద్ర రాంప్రసాద్ పై అధికార పార్టీకి చెందిన మాజీ ఎంపీపీ నల్ల రాజన్న అనే వ్యక్తి అసభ్య పదజాలంతో దుర్భాషలు మాట్లాడడం ఖండిస్తూ జర్నలిస్టుల మనోభావాలను దెబ్బతీసిన మాజీ ఎంపీపీ పై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ రేపు మల్లాపూర్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంతో పాటు ఇలా వ్యాప్తంగా ఉన్న తహసిల్దార్ ఆఫీసుల ఎదుట ఉదయం 11 గంటలకు జర్నలిస్టుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించే కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగింది ఇదే పిలుపుగా భావించి ప్రతి ఒక్క జర్నలిస్ట్ ఈ కార్యక్రమానికి హాజరై జర్నలిస్టుల హక్కులకు అండగా నిలవాలని కోరుతున్నాం.